ఈనాడు శ్రీకాకుళం

గురువారం 4 జనవరి 2018 | 16 పేజీలు

గుండెల్లో గుబులు



- గ్రానైట్ వర్గాల్లో దాడుల కలకలం
- జిల్లాలో పరిస్థితులపై విస్తృత చర్చ

టెక్కలి, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీలపై రాష్ట్రంలో వివిధ చోట్ల సోదాలు, దాడులు జరుగుతుండటంపై జిల్లాలో విస్తృతంగా చర్చ సాగుతోంది. ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళన గ్రానైట్ వర్గాల్లో నెలకొంది. 'శ్రీకాకుళం నీలిగ్రానైట్'గా ప్రపంచ వాణిజ్య చిత్రపటంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఇక్కడి గ్రానైట్ పరిశ్రమ నిర్వాహకులలో ఎక్కువ మంది ఇతర జిల్లాలవారే కావడంతో ఎటు నుంచి ఎటు దారితీస్తుందోనన్న గుబులు వెంటాడుతోంది. అక్కడ సాగించిన దాడుల్లో మూలాలను కదిపితే... ఇక్కడి తీగ (మిగతా 15వ పేజీలో)

పొలాలకు నీళ్లు కావాలి
కిడ్నీ బాధితులకు మందులు అవసరం
కొబ్బరి రైతులకు గిట్టుబాటు దక్కాలి!
తీర ప్రాంతానికి 'ఆర్థిక' భరోసా...
జిల్లాలోనే ఉన్నత విద్యావకాశాలు
...ఇలా ఎన్నో అంశాలు అపరిష్కృతంగానే ఉండిపోతున్నాయి. ముఖ్యమంత్రే వీటిపై దృష్టిసారించాల్సి ఉంది.




జన్మభూమి సభ నిర్వహించే మైదానం

లక్ష ఎకరాలు
ఎదురు చూస్తున్నాయ్!

- 'నికర జలాలు' అందితే సస్యశ్యామలమే
- ముఖ్యమంత్రి పర్యటనపై ఆశలెన్నో

ఈనాడు - శ్రీకాకుళం



ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో దాదాపు లక్ష ఎకరాలకు ఇప్పటికీ వర్షాధారమే. అక్కడి చెరువులు, చిన్ననీటి వనరులే కీలకం. హిరమండలం జలాశయం పూర్తయితే అక్కడి నుంచి వంశధార నదిపై వయోడక్టు నిర్మించి.. ఇచ్ఛాపురం వరకు భూమ్యాకర్షణ శక్తితో ఆ లక్ష ఎకరాలకు నికర జలాలు అందించాలని ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పనకు రూ.2 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ (మిగతా 15వ పేజీలో)

'జన్మభూమి మాఊరు' సభలో పాల్గొనేందుకు గురువారం ఇచ్ఛాపురం వస్తున్న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాల్సిన అంశాలతో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కిమిడి కళా వెంకటరావులు ఇప్పటికే సంసిద్ధులయ్యారు. ఇక చంద్రబాబు ఏం చెప్తారన్నదే ఆసక్తికరం.

కొత్తవి ప్రారంభించరు.. ఉన్నవి వినియోగించరు..!

- వృథాగా మారుతున్న ధాన్యం గిడ్డంగులు
- దాచుకొనే వీల్లేక అన్నదాతల ఇబ్బందులు
- గిట్టుబాటు లేక వచ్చిన ధరకే అమ్మకాలు
- ప్రజాప్రతినిధులు స్పందిస్తే తీరనున్న కష్టాలు

ఆరుగాలం కష్టపడి పంటలు పండించే అన్నదాత తన చేతికి వచ్చిన పంటను ఇంటికి చేర్చే క్రమంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఒక్కోసారి ప్రకృతి కోపానికి గురవుతుండగా, ఒక్కోసారి అగ్ని ప్రమాదాల వల్ల పంట మొత్తం నష్టపోవాల్సి వస్తుంది. ఇలా.. ఏం జరిగినా అన్నదాత నష్టపోయే పరిస్థితి. అందుకే ప్రభుత్వం రైతులు నష్టపోకూడదని చాలా మండలాల్లో ధాన్యం నిల్వచేసుకొనేందుకు వీలుగా గిడ్డంగులు ఏర్పాటుచేసింది. అయితే చాలాచోట్ల ఇవి వినియోగంలో లేకపోగా, కొన్నిచోట్ల అసలు గిడ్డంగులే లేవు. ఇంకొన్నిచోట్ల పనులు ప్రారంభమై ఏళ్లు గడుస్తున్నా, ఇప్పటికీ వినియోగంలోకి రాలేదు. ఈనేపథ్యంలో ఎక్కడెక్కడ గిడ్డంగులు లేవు, ఉన్నచోట్ల ఎందుకు వినియోగంలో లేవు వంటి అంశాలు, రైతుల ఇబ్బందులపై ప్రత్యేక కథనం. – న్యూస్‌టుడే, బృందం



కవిటి మండలంలోని గొర్లెపాడు వద్ద వృథాగా గిడ్డంగి

ఉన్నా... ఉపయోగంలో లేవు

న్యూస్‌టుడే– సోంపేట : కంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన మూడు గిడ్డంగుల్లో ధాన్యం నిల్వ చేసేందుకు అవకాశం ఉన్నా, అధికారుల ఉదాసీనత వల్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసుకోకపోవడంతో రైతులు మిల్లర్ల పైనే ఆధారపడాల్సిన దుస్థితి. సోంపేట, కంచిలి మండలాల పరిధిలోని రైతులు ఇక్కడ ధాన్యం నిల్వ చేసేందుకు ఉన్న అవకాశాలపై అవగాహన లేకపోవడంతో ప్రయోజనాన్ని సద్వినియోగపర్చుకోలేకపోతున్నారు. కంచిలి వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఆధ్వర్యంలో కంచిలిలో మూడు గిడ్డంగులు నిర్మించారు. వాటిని వినియోగించకుండానే శిథిలావస్థకు చేరే పరిస్థితి. 15ఏళ్ల క్రితమే వీటిని నిర్మించినా రైతులు వినియోగించుకోవడానికి అవకాశం ఇవ్వకపోవడంతో పౌరసరఫరాల బియ్యం నిల్వకు గిడ్డంగిని వినియోగిస్తున్నారు. మార్కెట్‌కమిటీ యార్డు పరిధిలో రూ. కోట్లతో నిర్మించిన నిర్మాణాలన్నీ నిరుపయోగంగానే ఉన్నాయి. అధికారుల ఉదాసీనత వల్ల ఈ గిడ్డంగులు రైతులకు వినియోగపడడం లేదు. మిల్లర్లతో, అధికారులు కుమ్మక్కై ఇక్కడ ధాన్యం నిల్వలకు అవకాశం లేకుండా చేస్తున్నారు.

రూ.లక్షలు ఖర్చైనా..

కవిటి, న్యూస్‌టుడే : నియోజకవర్గ కేంద్రం ఇచ్ఛాపురంలో రైతులు తాము పండించుకొనే ధాన్యం నిల్వ ఉంచుకొనేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవు. నియోజకవర్గం మొత్తం మీద కవిటి, కంచిలి ప్రాంతాల్లోనే ధాన్యం గిడ్డంగులను నెలకొల్పారు. అయితే రైతులు వాటిని వినియోగించుకోకపోతుండడంతో అవి వృథాగా పడి ఉన్నాయి. కవిటి మండలంలోని గొర్లెపాడులో ఉన్న ఈ గిడ్డంగిని అన్నదాతలు ఉపయోగించుకుంటున్న దాఖలాలు లేవు. ప్రధానంగా ధాన్యం కొనుగోలు, అమ్మకాలకు సంబంధించి నిర్ణీత సమయంలో స్పష్టమైన విధానాలు కరవైన నేపథ్యంలో అన్నదాతలు నేరుగా దళారులకు ధర తేల్చుకుండానే అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అదే సమయంలో ఖరీఫ్ చివర్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో అన్నదాతలు ఆందోళనకు గురయ్యారు. ధాన్యాన్ని గిడ్డంగులలో నిల్వ చేసే దిశగా రైతులు ఆలోచించడం లేదు. దీంతో రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన గిడ్డంగులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.



నిర్మాణంలో ఉన్న ధాన్యం నిల్వ కేంద్రం

రెండేళ్లయినా ఇంకా నిర్మాణదశలోనే..

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే : మండలంలోని బెండి పంచాయతీ పరిధిలోని కొండ సమీపంలో ఏర్పాటుచేస్తున్న ధాన్యం నిల్వ కేంద్రం పనులు నత్తనడకన నడుస్తున్నాయి. గత 2016 జనవరిలో ధాన్యం నిల్వ కేంద్రానికి అప్పటి పౌర సరఫరాల మంత్రిగా ఉన్న సునీత చేతులమీదగా భూమిపూజ పనులు చేశారు. ఇది జరిగి రెండేళ్లయినా ఇంకా పనులు పునాది దశలోనే ఉన్నాయి. ఈ ఏడాదికి కూడా కేంద్రం ప్రారంభించే దాఖలాలు కన్పించడం లేదు. అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందనడానికి ఈ నిర్మాణం నిదర్శనం. కోనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యం నిల్వ చేసుకోవడానికి గోదాం లేక ఇబ్బందిపడుతున్నారు. దీంతో రైతులు దళారులను నమ్మి మోసపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణం వేగవంతం చేస్తే మంచిధర వచ్చేవరకు రైతులు పంటను నిల్వ చేసుకొనే అవకాశం ఉంటుంది.

కాశీబుగ్గలో గోదాములు ఖాళీ

పలాస , న్యూస్‌టుడే : పలాస నియోజకవర్గంలో పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర దొరికేంతవరకు గోదాముల్లో ఉంచుకొనేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన వ్యవసాయ మార్కెట్ గోదాములు వృథాగా ఉండిపోయాయి. ప్రభుత్వం రైతులు పండించిన పంట నిల్వ చేసుకొని మద్దతు ధర లభించిన తర్వాత అమ్ముకొనే వెసులుబాటు ఉన్నా గోదాముల్లో మౌలిక సదుపాయాలు లేక వినియోగించుకోలేని దుస్థితి. కాశీబుగ్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో 500, 600 మెట్రిక్ టన్నుల కెపాసిటీ ఉన్న గోదాములు ఒక్కొక్కటి నిర్మించారు. నిర్మించి యేళ్లు గడిచినా రైతులు పంటలను నిల్వ చేసేందుకు అవకాశం లేకుండా పోతోంది. ముఖ్యంగా ఇక్కడ ధాన్యం నిల్వ చేసే సమయంలో ఎలుకల నుంచి రక్షణ కలిగించే సదుపాయం లేకపోవటం, పావురాలు, పిట్టల నుంచి రక్షణసౌకర్యం లేకపోవటంతో వీటిని వినియోగించకుండా వదిలేశారు. పలాస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో రైతులు పండించిన ధాన్యం తరలించేందుకు కాశీబుగ్గకు రావాలంటే రవాణా కష్టసాధ్యంగా మారింది. గోనెసంచుల కొరత, గోదాముల్లో ఉంచే సరకులు తరగువస్తే నష్టపోవాల్సిన పరిస్థితి ఉండటంతో రైతులు ఇక్కడికి తమ పంటను తెచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు. దీంతో ఇక్కడి గోదాములన్నీ వృథాగా ఖాళీగా ఉండిపోతున్నాయి.



కాశీబుగ్గలో వృథాగా ఉన్న వ్యవసాయ మార్కెట్‌కమిటీ గోదాం



మందసలో ప్రారంభించక వినియోగంలోకి రాని వ్యవసాయ మార్కెట్ గిడ్డంగి

నిల్వ ఉంచే చోటేదీ?

మందస, న్యూస్‌టుడే : మందస సమీపంలో వ్యవసాయ మార్కెట్ నిధులు రూ. 1.18 కోట్లతో గిడ్డంగి నిర్మాణం పూర్తయి దాదాపు ఆరు నెలలు కావస్తోంది. అయినా ఇంతవరకు ప్రారంభించలేదు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకోవడానికి ఈ గిడ్డంగిని నిర్మించారు. ఈఏడాది ధాన్యం నిల్వలకు అందుబాటులో ఉన్నా, దాన్ని ప్రారంభించకపోవడంతో రైతులు తమ పంటను నిల్వ చేసుకొనే అవకాశం లేకుండా పోయింది. దీంతో రైతులు ఎప్పటిలాగే పండించిన ధాన్యం దళారులకు విక్రయిస్తుండడంతో నిలువునా మోసపోతున్నారు. పూర్తయిన గిడ్డంగి ప్రారంభించడంలో నిర్లక్ష్యానికి కారణాలు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లా శ్రీనివాసరావును వివరణ కోరగా పూర్తి బిల్లులు కాలేదని గుత్తేదారు భవనాన్ని అప్పగించకుండా తాళాలు వేసి ఉన్నందున ప్రారంభించలేదన్నారు.

కింతలి వైద్యాధికారి, ఏఎన్ఎంలకు మెమోలు

గుజరాతీపేట (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖ కింతలి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ అరుణకుమారి, పెనుబర్తి ఉప కేంద్రం ఏఎన్ఎం ఉదయలక్ష్మిలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తిరుపతిరావు బుధవారం మెమో జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. అందుకే వీరికి మెమోలు జారీ చేశామని డీఎంహెచ్‌వో తిరుపతిరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

కదంతొక్కిన మత్స్యకార యువత, విద్యార్థులు

- తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని నిరసన
- తీరప్రాంత గ్రామాల్లో పాఠశాలలు మూత
- మత్స్యకార గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీలు
- ఇచ్చిన హామీలు నెరవేర్చాలని విన్నపం



బారువ కళాశాల వద్ద నిరసన తెలియజేస్తున్న మత్స్యకార యువత, విద్యార్థులు

న్యూస్‌టుడే– సోంపేట

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ జిల్లాకేంద్రంలో జరుగుతున్న రిలే దీక్షలకు మద్దతుగా బుధవారం ఇచ్ఛాపురం నియోజకవర్గ తీరప్రాంత గ్రామాల్లో వినూత్న నిరసన కార్యక్రమాలు జరిగాయి. నియోజకవర్గ పరిధిలో 24 గ్రామాల్లో మత్స్యకార యువత, విద్యార్థులు, గ్రామపెద్దలు, మత్స్యకార ఐక్యవేదిక ప్రతినిధుల ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలను బహిష్కరించి ర్యాలీలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మత్స్యకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చి 18 రాష్ట్రాల్లో కల్పించినట్లు రిజర్వేషన్ సదుపాయం అమలుకు సహకరించాలని కోరుతూ ఐక్యవేదిక ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. సోంపేట మండలంలోని సిరిమామిడి పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్, సర్పంచి పొట్టి రాజేశ్వరి పాల్గొన్నారు. ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను విద్యార్థులు బహిష్కరించి గ్రామంలో ర్యాలీ చేశారు. గొల్లగండి పంచాయతీలో విజేత యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామపెద్దలు పాల్గొని నిరసన వ్యక్తంచేశారు.

బారువలో భారీ ర్యాలీ

బారువ (సోంపేట), న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ బారువ మేజర్ పంచాయతీలో నాయకులు, విద్యార్థులు, యువత భారీ ర్యాలీ చేశారు. ప్రముఖులు డి.కుమార్, అమరలోకనాథం, రాజేష్‌ఖన్నా, సత్యరాజ్‌ల ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో భారీ ర్యాలీ చేశారు. వాడపాలెం, కొత్తూరు, బారువ పరిధిలోని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు మూయించి విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేశారు. ఉప్పలాం పంచాయతీ డొంకలూరు, ఎకువూరు, నడుమూరు, బట్టిగళ్లూరు ప్రాథమిక పాఠశాలలతో పాటు నడుమూరు ఉన్నత పాఠశాల మూతపడింది. విద్యార్థులు ఆ గ్రామాల్లో ర్యాలీ చేసి నిరసన తెలిపారు. మత్స్యకార ఐక్యవేదిక నాయకులు బడే తమ్మారావు, బట్టి మాధవరావు, వి.రామారావు పాల్గొన్నారు.



గొల్లగండి, బట్టిగళ్లూరులో విద్యార్థుల ర్యాలీ



బౌ'భౌ'యమ్!




● కుక్కల దాడులతో విలవిల ● రిమ్స్‌లో పెరుగుతున్న కేసులు

● పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో ఇంజెక్షన్లున్నా నిర్లక్ష్యం

న్యూస్‌టుడే - గుజరాతీపేట (శ్రీకాకుళం)

జిల్లావ్యాప్తంగా కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రజల వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలపై దాడి చేస్తూ అందిన చోటంతా గాయాలపాలు చేస్తున్నాయి. రిమ్స్‌లో ప్రతి నెలా వస్తున్న బాధితుల సంఖ్య తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. బాధితులకు వైద్యం అందించడంతో పాటు కుక్కల నియంత్రణకు అధికార యంత్రాంగం గట్టి చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది.



కుక్కకాటు నివారణ యాంటీ రాబీ వ్యాక్సిన్

కుని శస్త్రచికిత్సలు చేసినా..

శ్రీకాకుళం నగరంలో కుక్కల దాడులు బెంబేలెత్తిస్తుండడంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గతంలో వాటికి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేశారు. దీంతో కొంత కాలం పాటు వాటి బెడద తగ్గింది. ఇటీవల మళ్లీ పాదచారులు, వాహనదారులను వెంబడిస్తూ దాడులకు పాల్పడుతున్నాయి. శ్రీకాకుళం నగరంలోని పలు ప్రాంతాలతో పాటు పెద్దపాడు, తదితర ప్రాంతాల్లో వీటి సంఖ్య ఇటీవల మళ్లీ పెరగడం ఆందోళనకు గురిచేస్తోంది.

పీహెచ్‌సీల్లో మందులున్నా రిమ్స్‌కి రిఫర్: జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రికి రోజుకు కనీసం పది మందికి బాధితులు వస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. శ్రీకాకుళం నగరంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుక్క కాటు ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ బాధితులు వెళ్లే సమయానికి సంబంధిత వైద్యాధికారి లేకపోవడంతో రిమ్స్‌కి వెళ్లాలని పంపేస్తున్నారు. జిల్లా సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి ఒక్కొక్క పీహెచ్‌సీకి సుమారు 20 నుంచి 30 కుక్కకాటు ఇంజెక్షన్లు సరఫరా చేస్తున్నారు. నిల్వ ఉన్నా లేవని చెప్పి పలు ప్రాంతాల నుంచి రిమ్స్‌కి పంపేస్తుండటం గమనార్హం. ఇటీవల పాలకొండ నుంచి కుక్కకాటుకు గురైన నలుగురు బాధితులో ఆటో రిమ్స్‌కి వచ్చి చికిత్స చేయించుకోవడం క్షేత్రస్థాయిలో పరిస్థితికి అద్దం పడుతోంది.

ఆరు ఇంజెక్షన్లు : కుక్కకాటు బాధితులకు మొదటి రోజున యాంటీ రాబీస్ వాక్సీన్ (ఏఆర్‌వీ) వేసిన తరువాత మూడో రోజు, 7, 14, 28 90 రోజులకు ఒక్కోటి చొప్పున మొత్తం ఆరు ఇంజెక్షన్లు వేయాల్సి ఉంది. బాధితులు ఆయా రోజుల్లో క్రమం తప్పకుండా వెళ్లి ఇంజెక్షన్లు వేయించుకోవాలి. అయితే పీహెచ్‌సీలు, సామాజిక, ప్రాంతీయ ఆసుపత్రుల్లో సిబ్బంది ఈ ఇంజెక్షన్లు వేయక రిమ్స్ వెళ్లాలని చెబుతున్నారని తెలుస్తోంది.

ప్రైవేటుకు బాధితులు: కుక్కకాటుకు గురైనవారు ప్రభుత్వ ఆసుపత్రులకు తిరిగితే సమయం వృథా అవుతుందని భావించి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. అక్కడ ఒక్కో ఇంజెక్షన్‌కు రూ. 300 చొప్పున చెల్లించి వేయించుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇంజెక్షన్లు వేయాల్సి ఉన్నా.. రకరకాల సాకులు చెప్పి తిప్పి పంపేస్తున్నారని చెబుతున్నారు. కొంత మంది వైద్యులు, సిబ్బంది ఇమ్యూనో గ్లోబిన్ ఇంజెక్షన్ అవసరమని తిప్పి పంపేస్తున్నారని తెలుస్తోంది.

రిమ్స్‌లో గత ఆరు నెలల్లో చికిత్స పొందిన బాధితులు ఇలా..

నెల	బాధితులు
జులై	200
ఆగస్టు	250
సెప్టెంబరు	325
అక్టోబరు	300
నవంబరు	315
డిసెంబరు	350



నగరంలో కుక్కల సంచారం



సెంట్రల్ డ్రగ్ స్టోర్సులో ఏఆర్‌వీ నిల్వలు



రిమ్స్‌లో కుక్కకాటు బాధితునికి ఏఆర్‌వీ ఇంజెక్షన్ ఇస్తున్న దృశ్యం



ప్రజలు వినియోగించుకోవాలి: కుక్కకాటు బాధితులు రిమ్స్ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలి. ఇక్కడికి పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ప్రాంతీయ ఆసుపత్రుల నుంచి కూడా బాధితులు వస్తున్నారు. ఇది మంచిదే అయినప్పటికీ ఎక్కడి ఆసుపత్రులను అక్కడి ప్రజలు వినియోగించుకోవడం ద్వారా రిమ్స్ సిబ్బంది ఇతర రోగులకు సేవచేసే అవకాశం కలుగుతుంది. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ప్రాంతీయ ఆసుపత్రుల్లో కూడా ఇంజెక్షన్లు వేయడం వల్ల వైద్యాధికారులు, సిబ్బంది స్థానిక ప్రజల విశ్వాసం పొందగలుతారు. మరో వైపు బాధితులకు తక్షణ ఉపశమనం లభిస్తుంది.

–డాక్టర్ సునీల్‌నాయక్, మెడికల్ సూపరింటెండెంట్, రిమ్స్



నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: జిల్లాలోని సెంట్రల్ డ్రగ్ స్టోర్సు నుంచి అన్ని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ప్రాంతీయ ఆసుపత్రులకు యాంటీ రాబీస్ వ్యాక్సిన్ (ఏఆర్‌వీ) పంపించారు. ఒకవేళ ఉండి కూడా ఎక్కడైనా ఇంజెక్షన్లు వేయకుండా నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వైద్యులు, సిబ్బంది పైలు చర్య తీసుకుంటాం. కుక్క కాటు వల్ల గాయాలు లోతుగా ఉంటే 'ఇమ్యూనో గ్లోబిన్' ఇంజెక్షన్ వేయాల్సి ఉంటుంది. అటువంటి సందర్భాల్లో రిమ్స్ ఆసుపత్రికి తప్పనిసరిగా పంపిస్తారు. ఈ విషయంలో వైద్యాధికారులందర్నీ అప్రమత్తం చేస్తాం.

–డాక్టర్ ఎస్.తిరుపతిరావు, డీఎంహెచ్‌వో

మాజీ స్పీకర్ ఇంట విషాదం

మనవడు ఆకస్మిక మృతి



విఖ్యాత్ (పాత చిత్రం)

సంతకవిటి, రాజాం, న్యూస్‌టుడే : మాజీ స్పీకర్, రాజాం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి కావలి ప్రతిభాభారతి మనవడు, రాజాం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గ్రీష్మప్రసాద్ ఏకైక కుమారుడు విఖ్యాత్ (4) మంగళవారం రాత్రి మృతి చెందాడు. దీంతో ప్రతిభాభారతి ఇంట్లో విషాదం నెలకొంది. విశాఖపట్టణంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో విఖ్యాత్ చదువుతున్నాడు. మంగళవారం రాత్రి భోజనం చేసి పడుకున్న తరువాత పలబారడంతో ఆహారంగొంతుకు అడ్డంగా వచ్చి శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది ఎదురైంది. హుటాహుటిన కుటుంబ సభ్యులు విశాఖపట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. మంగళవారం రోజంతా జన్మభూమి కార్యక్రమాల్లో ఉన్న తల్లీ, కుమార్తెలు ప్రతిభాభారతి, గ్రీష్మప్రసాద్ రాత్రి స్వగ్రామం కావలి చేరుకున్నారు. రాత్రి 10 గంటల సమయంలో విషయం తెలియడంతో హుటాహుటిన కారులో విశాఖపట్టణం వెళ్లారు. అప్పటికే మృతి చెందిన విషయం తెలుసుకొని వీరు కుప్పకూలిపోయారు. వెంటనే ప్రత్యేక అంబులెన్సులో స్వగ్రామం సంతకవిటి మండలం కావలికి మృతదేహాన్ని బుధవారం ఉదయం తీసుకొచ్చారు. గ్రామంలోనే అంత్యక్రియలు నిర్వహించారు. మృతదేహాన్ని స్వయంగా తల్లి, మేనత్త, మేనమామలు తీసుకొని వెళ్లి అంత్యక్రియలు చేపట్టారు. చిన్నారి విఖ్యాత్ హుషారుగా ఉండేవాడు. అమ్మమ్మ ప్రతిభాభారతి వద్దే చాలా చేరిక. నిరంతరం అమ్మమ్మ వద్దే ఉండేవాడు. దీంతో తెదేపా నాయకులు, శ్రేణులందరికీ చిన్నారి పరిచితమే. విషయం తెలియడంతో తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున కావలి వెళ్లి ప్రతిభాభారతి, గ్రీష్మప్రసాద్‌లను పరామర్శించి ఓదార్చారు. ప్రతిభాభారతి సోదరుడు రాజుకుమార్ మృతి చెంది రెండేళ్లకాకముందే ఇంట్లో మరో విషాదం చోటు చేసుకోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మృతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకువెళ్తున్న తల్లి గ్రీష్మప్రసాద్, బంధువులు

ఆటో ప్రమాదంలో ఒకరి మృతి

హిరమండలం, న్యూస్‌టుడే: మండలంలోని తుంగతంపర సమీపంలో బుధవారం ఆటో బోల్తా పడ్డ సంఘటనలో ఒకరు మృతి చెందారు. ఎస్ఐ కె.వెంకటేశ్వరరావు తెలియజేసిన వివరాల మేరకు... పాతపట్నం నుంచి హిరమండలం వైపు వస్తున్న ఆటో తుంగతంపర సమీపంలో ఎన్ఎం రహదారిపై బోల్తా పడింది. ఈ సంఘటనలో పల్లి చిన్నమ్మి, బి. కృష్ణమూర్తి, పి.అక్కమ్మతోపాటు మరికొంత మంది గాయపడ్డారు. వీరిని చిక్సిత కోసం హిరమండలం పీహెచ్‌సీకి తరలించారు. పల్లి చిన్నమ్మికి బలమైన గాయాలు తగలడంతో మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. ఈమె స్వగ్రామం తురకపేటగా గుర్తించారు. ఈమె కుమారుడు పల్లి లక్ష్మణరావు ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

గాయపడ్డ గిరిజనుడి మృతి

బత్తిలి(భామిని గ్రామీణం), న్యూస్‌టుడే : భామిని మండలం కాట్రగడ-బి వద్ద గత నెల 29వ తేదీన జరిగిన ప్రమాదంలో గాయపడి విశాఖపట్టణం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విజయనగరం జిల్లా కురుపాం మండలం లిమ్మమానుగూడకు చెందిన బి.రాజు(34) అనే గిరిజనుడు సోమవారం రాత్రి మృతి చెందినట్లు తమకు ఆసుపత్రి నుంచి సమాచారం వచ్చిందని బత్తిలి ఎస్సై ముకుందరావు తెలిపారు. భామిని మండలం నల్లరాయిగూడలోని క్రిస్టియన్ పాఠశాలలో చదువుతున్న కుమారుడిని పాఠశాల నుంచి ఇంటికి ద్విచక్రవాహనంలో తీసుకువెళ్తున్న సమయంలో సెల్ఫ్ యాక్సిడెంట్ జరిగిందని తెలిపారు. తమకు సమాచారం ఇవ్వకుండా నేరుగా వారు కేజీహెచ్‌కు వెళ్లిపోయారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

బీటీ రోడ్డు నాణ్యతపై తనిఖీ

ఫరీదుపేట(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే : ఎచ్చెర్ల మండలం ఫరీదుపేట పంచాయతీలో రూ.37 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం నాణ్యతా ప్రమాణాల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీచేశారు. మొత్తం 1. 9 కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న బీటీ, సీసీ రోడ్డులకు కొలతలు వేసి అక్కడక్కడ నిర్మించిన రోడ్డు నమూనాలను సేకరించారు. గ్రామంలో పరిస్థితుల వల్ల పోలీసులు పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు. పంచాయతీరాజ్ డీఈ బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో ఒకరు ఇచ్చిన ఫిర్యాదుమేరకు తనిఖీ చేస్తున్నామని తీసుకున్న నమూనాల ఆధారంగా వచ్చిన వివరాలతో వారం రోజుల్లో కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని చెప్పారు. ఈ తనిఖీల్లో నాణ్యతా ప్రమాణాల విభాగం డీఈ ప్రసాద్, ఏఈ శ్రీధర్, ఎంపీటీసీ కొత్తకోట అమ్మినాయుడు, సర్పంచి లక్ష్మినాయుడు, చేయూత సేవా సంస్థ అధ్యక్షుడు మొదలవలస చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



పనులు తనిఖీ చేస్తున్న అధికారులు

చికెన్ ధరలు బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 100; డ్రెస్‌డ్: 155; స్కిన్‌లెస్: 175, వెన్‌కాబ్: లైవ్: 109; డ్రెస్‌డ్: 158; స్కిన్‌లెస్: 180, సుగుణ: లైవ్ 108; డ్రెస్‌డ్: 157; స్కిన్‌లెస్: 184.

ఇచ్ఛాపురం

పశుగ్రాస క్షేత్రాల సందర్శన

కవిటి, న్యూస్‌టుడే : మండలంలోని కవిటి, రాజపురంలలో సాగులో ఉన్న పశుగ్రాస క్షేత్రాలను మండల పశువైద్యాధికారి డా. వి.రమణ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగ్రాసాలు పెంచే రైతులు నిబంధనలు పాటిస్తేనే నిధులు మంజూరవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అశోక్, పురుషోత్తం, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి జన్మభూమి



కవిటి: రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కంచిలి, న్యూస్‌టుడే : జన్మభూమి గ్రామసభలలో సమస్యలు పరిష్కరిస్తామని ప్రత్యేకాధికారి సత్యారావు అన్నారు. జన్మభూమి మావూరు గ్రామసభలు కంచిలి మండంలో బుధవారం అంపురం, చిన్నకొజ్జిరియాలలో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జె.జయ, భాస్కరావు, బి.కామేష్‌రెడ్డి, టి.శోభన్, వై.భీమారావు, శ్రీనివాసరెడ్డి ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేశారు.

రాజపురం (కవిటి) న్యూస్‌టుడే : రాజపురం, ఆర్.భైరిపురం గ్రామాలలో జన్మభూమి-మాఊరు గ్రామసభలను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ సభ్యులు బి.రమేష్, ఎ.ఎం.సి. ఉపాధ్యక్షులు సీపాన వెంకటరమణ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు బి.చిట్టిబాబు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి పొందల క్రిష్ణారావు, సర్పంచ్ జె.ఎస్.వి.ప్రసాదరావు, ఎమ్పీటీసీ సభ్యులు ఎన్.కామరాజు, హేమాచలం, జడ్పీకోఆప్షన్‌సభ్యులు సదానందరౌళో, తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, మండల తెదేపాఅధ్యక్షులు మణిచంద్రప్రకాష్ పాల్గొన్నారు.

డి.జి.పుట్టుగ (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమం అమలుచేస్తున్నట్లు ఎంపీపీ బి.కిరణకుమారి, జడ్పీటీసీసభ్యుడు బి.రమేష్ అన్నారు. డి.గొనపపుట్టుగలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో వారు మాట్లాడుతూ పేదల సమస్యలు గుర్తించి పరిష్కారమే ధ్యేయంగా కృషిచేస్తామన్నారు. చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీచేసి, గర్భిణిలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఎంపీడీవో పి.రామకృష్ణారావు, నాయకులు ఎస్.వెంకటరమణ, హెచ్.భీమారావు, జయప్రకాష్, బి.చంద్రావతి, పి.కృష్ణారావు, బాసుదేవ్‌రౌళో, మణిచంద్రప్రకాష్, బి.చినబాబు పాల్గొన్నారు.

సన్యాసిపుట్టుగ (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా నవ్యాంధ్ర, స్వచ్ఛాంధ్రసాధన కోసం విద్యార్థుల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తున్నామని సన్యాసిపుట్టుగ మండల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్‌సుందరరావు పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో రంగవల్లికల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు నినాదాలతో కూడిన రంగవల్లికలను తీర్చిదిద్దారు. వారిలో ఒక బృందం 'జై జన్మభూమి' నినాదాన్ని ముగ్గుగా మార్చారు. వీరికి జన్మభూమి కార్యక్రమం చివరలో బహుమతులను అందిస్తామని హెచ్‌ఎం తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పూర్ణారావు, పద్మావతి పాల్గొన్నారు.

కొళిగాం (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: గ్రామాలలోని ప్రజలు చైతన్యవంతులైతే ఆ గ్రామం ఆరోగ్యంగానూ, ఆనందంగానూ ఉంటుందని ఇచ్ఛాపురం డిగ్రీ కళాశాల విద్యార్థులు వివరించారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు బృందాలుగా కొళిగాం, బిర్లంగి, హరిపురం గ్రామాలలో ప్రజలతో సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వ నిర్దేశం మేరకు బుధవారం 'ఆరోగ్యం-ఆనందం' అనే ప్రత్యేక అంశాన్ని ప్రజలకు చేరువ చేశారు. దీనికి ప్రిన్సిపల్ డా.కె.మధుసూదన్, డా.నిత్యానంద పట్నాయక్, పి.రామకృష్ణ తదితరులు నేతృత్వం వహించారు.

కిడ్నీ వ్యాధిగ్రస్థులకు 'మిషన్‌ఉద్దానం' బాసట



మందులు పంపిణీ చేస్తున్న మిషన్ ఉద్దానం సభ్యులు

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : మండంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అమెరికాకు చెందిన మిషన్ ఉద్దానం సేవాసంస్థ బాసటగా నిలిచింది. అమెరికాలో నివశిస్తున్న తెలుగువారికి చెందిన చిన్నారులు తాము దాచుకున్న పొదుపు ధనం కిడ్నీవ్యాధిగ్రస్తులకు వినియోగించారు. కవిటి, తొత్తిడిపుట్టుగ, శహలాలపుట్టుగ, వై.జి.పుట్టుగ, శ్రీహరిపురం గ్రామాల్లో గుర్తించిన 150మంది వ్యాధిగ్రస్తులకు చిన్నారుల పొదుపు ధనంతో మందులు కొనుగోలు చేసి పంపిణీ చేసారు. మిషన్ సభ్యులు డా.కొత్తపల్లి.కుమార్, డా.ఆకుల.రవి, డా.దుర్గారావు, ఎం.కిరణ్‌కుమార్, శైలజ, సందీప్, రాజుతో పాటు సోంపేటకు చెందిన డా.వై.కృష్ణమూర్తి, మండలానికి చెందిన సేవాసంస్థ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు బుధవారం గ్రామాలను సందర్శించారు. రోగులకు మందులను పంపిణీచేసారు. మున్ముందు మరిన్ని గ్రామల్లో పంపిణీ చేయనున్నటు చెప్పారు.



జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్

ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం

కవిటి, న్యూస్‌టుడే : పేద, మధ్యతరగతి వారికి శ్రీవారి దర్శనాన్ని కల్పించడానికే రాష్ట్రప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ దివ్యదర్శనం కార్యక్రమం రూపకల్పన చేసిందని ఎమ్మెల్యే అశోక్ అన్నారు. ఉద్దానం ప్రాంతం నుంచి బుధవారం తిరుపతికి తితిదే ఆధ్వర్యంలో మూడు బస్సుల్లో దివ్యదర్శనం బస్సులు బయలుదేరాయి. ఎమ్మెల్యే అశోక్ జెండా ఊపి ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యులు రమేష్, సర్పంచి శేఖర్, అసిస్టెంట్‌కమిషనర్ శ్యామలాదేవి, ఇ.ఒ.మాధవ్ పాల్గొన్నారు.

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

కవిటిగ్రామీణం : మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పెద్దకర్రివానిపాలెంలో ర్యాలీ చేపట్టారు. నాయకులు పండయ్య, లక్ష్మీనారాయణ, గణపతి మాట్లాడుతూ మత్స్యకారులను ఎస్టీలలో చేర్చుతామని దశాబ్దాలుగా నాయకుల మాటలు హామీలుగానే మిగిలాయన్నారు. సమస్య పరిష్కారమైనంతవరకు పోరు సాగిస్తామన్నారు.

డొంకూరు (ఇచ్ఛాపురం): మత్స్యకారులను ఎస్టీలుగా గుర్తించేవరకు తమ పోరాటం ఆగదని ఇచ్ఛాపురం మండలం డొంకూరు మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు సిహెచ్.గురుమూర్తి పేర్కొన్నారు. బుధవారం డొంకూరులో మత్స్యకారుల ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం ముందు తమ డిమాండ్లను ముందుంచారు. ఎస్టీల్లో చేర్చాలని, 50ఏళ్ల వారికి పింఛన్లు ఇవ్వాలని కోరారు.



పి.కె.పాలెంలో మత్స్యకారుల ర్యాలీ

సాగరమాల కోసం సమష్టి ఉద్యమం

బారువ (సోంపేట), న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం ప్రకటించిన సాగరమాల ప్రాజెక్టులో బారువను తొలగించడం దారుణమని బారువను సాగరమాలలో చేర్చే వరకు సమష్టి ఉద్యమాన్ని సాగించాల్సిన అవసరం ఉందని అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. బుధవారం బారువలో భాజాపా నాయకుడు దుమ్ము దీనబంధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచి వై.తారకేశ్వరరావు, పంచాయతీ ప్రతినిధులు భువనేశ్వర్‌పాణిగ్రహి, తెప్పల ధర్మారావు, పి.ఎం.సూర్యనారాయణ, ఎన్.దీనబంధు, బి.తిరుమలరావు, జగతి సర్పంచి సమళ్ల జయప్రకాష్‌లతో పాటు వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. సాగరమాల ప్రాజెక్టులోభాగంగా రాష్ట్రంలో 13 ప్రాంతాల్లో మినీ జెట్టీలు, పర్యాటక ప్రగతికి చర్యలు చేపట్టేలా కేంద్రప్రభుత్వం ప్రకటించిందని అందులో జిల్లాకు సంబంధించి బారువ, కళింగపట్నం ఉన్నాయన్నారు. కార్యాచరణ దాల్చేనాటికి బారువను తొలగించడం దారుణమని, బారువను సాగరమాలలో చేర్చాలని డిమాండు చేశారు. ఈ అంశంపై పోరాడేందుకు అఖిలపక్ష కమిటీని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు.

పోటీతత్వంతోనే ప్రతిభకు మెరుగులు



విజేతలతో హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధులు

కొర్లాం (సోంపేట), న్యూస్‌టుడే: పోటీతత్వంతోనే విద్యార్థుల ప్రతిభకు మెరుగులుదిద్దొచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. కొర్లాం హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన మల్లారెడ్డి ధరణి(సొండిపూడి), బతకల సంధ్య(పొత్తంగిసిరిపురం) విద్యార్థులకు గొనకపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితకుమారి, సంస్థప్రతినిధులు దేవుచంద్ర, కిరణ్‌కుమార్, మీనకేతనరావు బహుమతులు అందజేశారు.


ప్రగతి బాసలు.. చంద్రన్నపై ఆశలు

- చిరకాల సమస్యల పరిష్కారంతోనే..
- ఉపాధి కల్పనకు ఊతమిచ్చేలా..
- ముఖ్యమంత్రి కరుణ కోసం ఎదురుచూపులు

న్యూస్‌టుడే- సోంపేట

నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రిగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో మొదటిసారి పర్యటిస్తున్న చంద్రబాబునాయుడుపై వివిధ వర్గాల ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఎన్నికల ప్రచారం తరువాత శివారు నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి కావడంతో చిరకాల సమస్యల పరిష్కారానికి మార్గం ఏర్పడగలదని నియోజకవర్గ ప్రజలతో పాటు అధికార పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. నియోజకవర్గం పరిధిలోని వనరులు సద్వినియోగంతో ప్రగతిబాట ఏర్పడి వలసలు ఆగుతాయని, జీవనోపాధికి మెరుగైన అవకాశాలు అందగలవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

బీల ప్రాంత ప్రగతికి మోక్షం కలగాలని..: దేశంలోనే విశిష్ట చిత్తడి నేలల ప్రాంతంగా గుర్తింపుపొందిన బీల ప్రాంతం అభివృద్ధి హామీలతోనే సరిపోయింది. మహేంద్రగిరుల నుంచి చేరిన వరదనీరు సద్వినియోగపడడంతో పాటు ఖరీఫ్‌లో 20వేల ఎకరాల పంట పొలాలకు ముంపులేకుండా చర్యలు చేపట్టేందుకు 1999 సూపర్‌సైక్లోన్ సమయంలోనే చర్యలు తీసుకోవాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బీల ముంపు ఇబ్బందులను చంద్రబాబు ప్రత్యక్షంగా చూసి వెంటనే కార్యాచరణ దాల్చేలా పనులు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధంచేయాలని నీటిపారుదల ఉన్నతాధికారులను ఆదేశించినా అవి ఇప్పటికీ అమలుకి నోచుకోలేదు. సోంపేట, కంచిలి, కవిటి మండలాల పరిధిలో 18 కిలోమీటర్ల విస్తీర్ణంలో ప్రవహిస్తున్న బీల కాల్వ అభివృద్ధితో పాటు పర్యాటక ప్రగతికి చర్యలు చేపడితే నియోజకవర్గ ప్రజలకు సాగు,తాగునీటి ఇబ్బందులతో పాటు ఉపాధిపరంగా ప్రయోజనముంటుంది.



సాగరమాలలో బారువ ఇమిడాలని..: రాష్ట్రంలో నెలకొల్పదల్చిన 13 సాగరమాల ప్రాజెక్టుల్లో మొదటిదిగా భావించిన బారువ ప్రాజెక్టు వదిలేయడంతో స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఓడరేవు కేంద్రంగా రెండో ప్రపంచయుద్ధం వరకు రాష్ట్రంలోనే తనకంటూ గుర్తింపుపొందిన బారువలో పర్యాటక గృహాలు, లైట్‌హౌస్, ఇతర ప్రాధాన్యత అంశాలు ఉన్నాయి. రూ.48 కోట్లతో నిర్మించతలపెట్టిన సాగరమాలలో బారువను చేర్చడంతో ఇచ్ఛాపురం నియోజకవర్గంతో పాటు టెక్కలి డివిజన్ ప్రగతికి మంచి అవకాశం ఏర్పడగలదని అంతా భావించారు. కార్యాచరణ దాల్చేసరికి బారువ జాడ కనిపించకపోవడంపై స్థానికులు ఉసూరుమంటున్నారు. ముఖ్యమంత్రి చొరవతో వెంటనే బారువలో పనులు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

సోంపేట రోడ్ల విస్తరణకు గ్రహణం వీడాలని..: ఐదు దశాబ్దాలుగా హామీలకే పరిమితమైన సోంపేట రోడ్ల విస్తరణ విషయంలో ముఖ్యమంత్రి ప్రత్యేకశ్రద్ధ చూపాలని స్థానికులు కోరుతున్నారు. ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరంగా గ్రామీణప్రాంతాల ప్రజల నిత్యవసరాలు, వ్యాపార, వాణిజ్య అంశాల పరంగా సోంపేట ప్రాధాన్యం సంతరించుకున్నా, ఇరుకురోడ్లతో వేలాదిమంది ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. ప్రధాన రోడ్డు విస్తరణకు నాలుగుసార్లు కార్యాచరణకు చర్యలు తీసుకొని 10శాతం పనులు చేయకుండానే వదిలేశారు. ప్రస్తుతం జాతీయరహదారి నుంచి మండలకేంద్రాల అనుసంధాన రోడ్డు అభివృద్ధి 30శాతం మేర పనులకే పరిమితమైంది. సోంపేట గాంధీమండపం నుంచి కవిటి రోడ్డువిస్తరణకు స్థానికులు స్వచ్ఛందంగా స్థలం ఇచ్చేందుకు అంగీకారం తెలియజేస్తూ ధ్రువపత్రాలు ఇచ్చి మూడేళ్లవుతున్నా రోడ్డు నిర్మాణం విషయంలో మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. ఈ రోడ్డు విస్తరణకు కేవలం రూ.1.5 కోట్లు మాత్రమే నిధులు అవసరం ఉంటుంది.



ఇచ్ఛాపురం

తాగునీటి సౌకర్యం కల్పనకు కృషి

జగతి (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : పంచాయతీ గ్రామాల్లో తాగునీరు కల్పనకు కృషి చేస్తున్నట్లు సర్పంచి దశరథ అన్నారు. జగతి బొన్నవీధిలో తాగు నీరు విస్తరణలో భాగంగా కుళాయిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఎం. వెంకటరమణ, నాయకులు పి. ప్రవీణ్, టి. హరి పాల్గొన్నారు.



పేదరిక నిర్మూలన ధ్యేయంగా పాలన

కొర్లాం (సోంపేట), న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని, అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు పారదర్శక పాలన సాగుతుందని జడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్ పేర్కొన్నారు. బుధవారం కొర్లాంలో ఎంపీటీసీ రత్నాల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కరుణాకరరావు, తహసీల్దార్ ఆర్. గోపాలరత్నం, సర్పంచి సావిత్రిధనుంజయం, వ్యవసాయాధికారిణి ప్రియా శ్రీదేవి, ఏఈలు లక్ష్మణరావు, సూర్యారావు, కార్యదర్శి ఎం. శాంతి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. పంచాయతీలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలపై సమీక్షించారు. వైద్య, పశువైద్య శిబిరాలు నిర్వహించారు.

ఇచ్ఛాపురానికి ప్రత్యేక గుర్తింపు జ్ఞానభారతి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం పట్టణానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన జ్ఞానభారతి సంస్థ ఎంతోమందికి ఉన్నతస్థాయిని కల్పించిందని వక్తలు కొనయాడారు. బుధవారం ఈ సంస్థ ఆవిర్భావంతో పాటు సంస్థ కార్యదర్శి జోహర్‌ఖాన్ జన్మదినంకావడంతో చిన్నారులు, ఉపాధ్యాయులు వేడుకలు నిర్వహించారు. జ్యోతిప్రజ్వలన, భరతమాత విగ్రహానికి పుష్పాలంకరణ, పాఠశాల పతాక ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా పలు క్రీడల్లో విజేతలైన వారికి బహుమతులందించారు. ట్రస్టీ రమణ మూర్తి, ప్రిన్సిపల్ పండా, హెచ్‌ఎం రషీదా సుల్తానా పాల్గొన్నారు.


కేకు కట్‌చేస్తున్న జోహార్‌ఖాన్

నిత్యం వ్యాయామం చేయించేలా ప్రోత్సహిద్దాం

ఇచ్ఛాపురం: స్వల్ప అంగవైకల్య లక్షణాలు ఉన్న పిల్లలకు క్రమంతప్పకుండా వ్యాయామసాధన, ఆటల ద్వారా సాధన చేయించడం వల్ల ప్రయోజనం ఉంటుంటుందని సర్వశిక్ష అభియాన్ సెక్టోరియల్ బృంద అధికారులు మోహనరావు, మురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఇచ్ఛాపురం వచ్చినవారు స్థానిక మండల విద్యావనరులకేంద్రం (భవిత కేంద్రంగా వారానికి ఒకసారి వినియోగం) వద్ద చిన్నారులకు వ్యాయామశిక్షణను పరిశీలించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11 మంది పిల్లలకు ఫిజియోథెరపిస్టు బి. భార్గవి వ్యాయామ సాధన చేసారు.











శ్రీకూర్మంలో నేటి పూజలు

★ గురువారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం, ★ మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, సర్వదర్శనం, ★ సాయంత్రం 7:30 గంటలకు నిత్య తిరువారాధన, మంగళాశాసనం, ★ రాత్రి 8 గంటలకు పవళింపు సేవ

-న్యూస్‌టుడే, శ్రీకూర్మం (గార)

మరుగుదొడ్ల నిర్మాణాలకు అదనపు నిధులు



- గిరిజనులను ప్రోత్సహించేలా సాయం
- చర్యలు చేపట్టిన అధికారులు

న్యూస్‌టుడే, సీతంపేట

ప్రధాని నరేంద్రమోదీ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరకు స్వచ్ఛభారత్ పైన, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల పైన ప్రత్యేక దృష్టి కనబరిచినందున అన్ని గ్రామాల్లో పూర్తి స్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు జరిపేలా అధికార యంత్రాంగం చర్యలు చేపడుతుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి తరచూ వీడియో కాన్ఫరెన్స్‌లో మరుగుదొడ్ల నిర్మాణాల ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండటంతో ఎలాగైనా ప్రతి కుటుంబంతో మరుగుదొడ్డిని కట్టించేలా చర్యలు చేపడుతున్నారు. మైదాన ప్రాంతాల్లో ఎలాగోలా నిర్మాణాలు పూర్తిచేసేందుకు వీలున్నప్పటికి గిరిజన ప్రాంతంలో పలు అవరోధాలు కలుగుతున్నందున వాటిని సైతం అధిగమించి ముందుకు సాగే ఆలోచనను అధికారులు చేశారు. మార్చి నాటికి పూర్తి ఓడీఎఫ్‌గా తయారుచేయాలనే ఆశయంతో అధికార యంత్రాంగం ముందుకు కదులుతోంది.



సీతంపేట మన్యంలో నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లు

కొండలపైన గ్రామాలకు..

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఒక్కోదానికి రూ.15 వేల చొప్పున ప్రభుత్వం అందజేస్తుంది. అయితే మైదాన ప్రాంతాలతో పోలిస్తే కొండల పైన గ్రామాలకు ఇసుక, సిమెంటు, ఇతర ముడిసరుకు తీసుకువెళ్లాలంటే రెట్టింపు ఖర్చు అవుతుంది. కొన్ని ప్రాంతాలకు రహదారులు సైతం లేని పరిస్థితి ఉంది. మోసుకువెళ్లాలంటే తలకు మించిన భారం అవుతుంది. దీని నుంచి కొంతవరకైనా బయటపడేలా మరికొంత సాయం చేయడానికి సైతం ముందుకు వచ్చింది. గిరిజన ప్రాంతాల్లోని కొండల పైన, రహదారులు లేని గ్రామాల గిరిజన కుటుంబాలు వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకునేందుకు గిరిజన ఉప ప్రణాళిక నిధుల (సెర్పు) నుంచి అదనంగా రూ.3 వేలు చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు. ఆర్థిక భారం నుంచి కొంతవరకు గట్టెక్కడంతో పాటు నిర్మాణాలు మరింత ఊపందుకుంటాయనే భావనతో ప్రభుత్వానికి భారమైనా ఇలా అదనంగా రూ.3 వేలు చొప్పున ఇవ్వడానికి నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు.

ప్రతి చోటా అవగాహన

ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని అధికారులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి అవగాహన కల్పించేందుకు చక్కగా వినియోగించుకుంటున్నారు. మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలియజేస్తున్నారు. సీతంపేట మండలంలోని పూతికవలసలో మంగళవారం పాల్గొన్న ఐటీడీఏ పీవో శివశంకర్ మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసే వరకు కంకణం వీడమంటూ గిరిజనుల చేతికి కంకణం కట్టారు. ఇతర గ్రామాల్లోనూ అధికారులు దీనిపై ప్రచారం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి

జిల్లాలో 2.64 లక్షల మరుగుదొడ్ల నిర్మాణాలు జరపాల్సి ఉన్నప్పటికి వీటిలో 1.60 లక్షల వరకు పూర్తయినవి, ప్రగతిలో ఉన్నవి ఉన్నట్లు చెబుతున్నారు. ఇంకా మరో లక్ష వరకు నిర్మాణాలు జరపాల్సి ఉన్నట్లు భావిస్తున్నారు. సీతంపేట మన్యానికి సంబంధించి 102 గ్రామాలు కొండల పైన ఉన్నట్లు భావిస్తున్నారు. 4,212 మరుగుదొడ్లు కట్టాల్సి ఉండగా 2,200 వరకు పూర్తయినవి, ప్రగతిలో ఉన్నవి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్నవి ఉన్నట్లు తెలిపారు. మరో 2,120 వరకు కొండలపైన గ్రామాల్లో నిర్మాణాలు జరపాల్సినవే ఉన్నట్లు భావిస్తున్నారు. ఇదే పరిస్థితి ఇతర గిరిజన మండలాల్లోనూ ఉన్నందున అదనం సాయంతోనైనా నిర్మాణాలు మరింత ముందుకు సాగుతాయనే ఆశతో ఉన్నారు.

అవగాహన కల్పిస్తున్నాం -ఎస్.ఎస్.ఆర్.మూర్తి, ఏఈఈ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, సీతంపేట

అదనంగా ఇచ్చే రూ.3 వేల విషయమై జన్మభూమి కార్యక్రమంలో తెలియజేస్తున్నాం. నిర్మాణాలు జరపాలని అవగాహన కల్పిస్తున్నాం. ఐటీడీఏ పీవో శివశంకర్ దీనిపై తగు సూచనలు చేశారు. కొండల పైన గిరిజన గ్రామాల వారికి అదనపు సాయం ఎంతో మేలు కలిగిస్తుంది. నిర్మాణాలు మరింత ముందుకు సాగుతాయని భావిస్తున్నాం.

పూర్తి ఓడీఎఫ్‌గా చేసేందుకు చర్యలు -డబ్ల్యూ.రాధాకృష్ణన్, ఎంపీడీవో, సీతంపేట

మన్యం ప్రాంతాన్ని పూర్తి ఓడీఎఫ్ మండలంగా చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నాం. ఐటీడీఏ పీవో శివశంకర్ పూర్తిగా సహకరిస్తున్నారు. జన్మభూమిలో మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలియజేస్తున్నాం. అదనపు సహాయానికి సంబంధించి కొద్ది రోజుల కిందటే సమాచారం వచ్చింది. కొండల పైన గ్రామాల వారికి ఇది వర్తిస్తుంది.

అంతర్‌వర్సిటీ క్రికెట్ పోటీలకు బీఆర్‌ఏయూ జట్టు

అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఈ నెల 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకూ నిర్వహించనున్న అంతర్‌విశ్వవిద్యాలయం క్రికెట్ పోటీల్లో అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం తరఫున పాల్గొనే క్రికెట్ జట్టు బుధవారం వర్సిటీ నుంచి బయలుదేరి వెళ్లింది. ఈ సందర్భంగా జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తున్న వర్సిటీ పీడీ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్సిటీ క్రికెట్ జట్టు క్రీడాకారులు మంచి నైపుణ్యాలు ప్రదర్శించి వర్సిటీకి పేరు తీసుకురావాలని కోరారు. జట్టులో క్రీడాకారులుగా పి.సాయికృష్ణ (కెప్టెన్), ఆర్.వంశీ (వైస్ కెప్టెన్), బి.సాత్విక్, వై.హరీష్, పి.గురుచరణ్, పి.హరీష్, ఎ.ఆనంద్, కె.ప్రశాంత్, వి.జె.ఆదిత్య, ఎల్.ధనుంజయరావు, పి.వి.కె.భాస్కర్, ఎస్‌టీపీ సంపత్‌దత్, ఆర్.చిన్నరాజులు ఉన్నారు.



పోటీలకు బయలుదేరుతున్న క్రీడాకారులు

జన్మభూమికి జనమెక్కడ

గొట్టిపల్లి(ఎల్‌ఎన్‌పేట), న్యూస్‌టుడే : మండంలోని గొట్టిపల్లి గ్రామంలో సర్పంచి దుంగ అమ్మన్న అధ్యక్షతన బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమానికి స్పందన కరువైంది. అధికారులు, స్థానిక నాయకులు మినహా ప్రజలు గ్రామసభకు వచ్చేందుకు ఇష్టపడలేదు. పించన్లు, కార్డులు కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.వెంకటరావు, ఈవోపీఆర్డీ డి.విశ్వేశ్వరరావు, శిమ్మ సాంబశివరావు, ధర్మాన ముసలినాయుడు, తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఎన్‌పేట: గొట్టిపల్లిలో ప్రజలు స్పందన కరవైన జన్మభూమి సభ

ఆదిత్య దర్శనం

★ అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామికి గురువారం వేకువజామున 5 గంటలకు సుప్రభాత సేవ, అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యార్చనలు ★ ఉదయం 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం ★ 7.30 నుంచి 11.30 గంటల వరకు అష్టోత్తర శతనామార్చన, సహస్రనామార్చన ★ ఆలయ పరివార దేవతల్లో ఒకరైన కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు ★ నవగ్రహ మంటపంలో నవగ్రహాలకు నిత్యార్చనతో పాటు గురుగ్రహానికి ప్రత్యేక పూజలు, అర్చనలు ★ మధ్యాహ్నం 12 గంటల నుంచి నిత్యాన్నదానం ★ ఒంటి గంట నుంచి స్వామికి మహారాజ భోగం ★ మధ్యాహ్నం 2 గంటల నుంచి 3.30 గంటల వరకు స్వామివారి పవళింపు సేవ ★ సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, మహా హారతి ★ రాత్రి 8 గంటలకు స్వామికి పవళింపు సేవ

-న్యూస్‌టుడే, అరసవల్లి

అన్నింటికీ ఇబ్బందే..



ఇవే చంద్రన్న కానుకలు

● అందని చంద్రన్న కానుకలు
● రేషన్‌కు ఇబ్బందే...
● కష్టాల్లో నిర్వాసితులు

చంద్రన్న సంక్రాంతి కానుకల కోసం నిరీక్షించాల్సి వస్తోంది. రేషనుకార్డులు ఉన్న డిపోల్లోని కార్డుల సంఖ్య ప్రాప్తికి చంద్రన్న కానుకల్ని మంజూరు చేశారు. నిర్వాసిత గ్రామాల్లో చాలా డిపోలు కనుమరుగయ్యాయి. దీని కారణంగా చంద్రన్న కానుకలను నిర్వాసితులు అందుకోలేని దుస్థితి నెలకొంది. దీంతోపాటు నిత్యవసర సరుకులకు ఇబ్బందుల ఏర్పడుతున్నాయి.

కొత్తూరు, న్యూస్‌టుడే: సర్వం కోల్పోయి, ఉన్న ఊరుని సొంత ప్రాంతాన్ని వదులుకొని వస్తున్న వంశధార నిర్వాసితులకు వివిధ రకాల సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. హిరమండలం, కొత్తూరు, ఎల్‌ఎన్‌పేట మండలాల్లో 19 గ్రామాల్లోని నిర్వాసితులు ప్రభుత్వం వారికి కేటాయించిన కాలనీలతోపాటు, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సొంతంగా కొనుగోలు చేసిన స్థలాల్లోకి వెళ్లి పునరావసం పొందారు. సుమారు 4 వేల కుటుంబాల నిర్వాసితులు పక్క మండలాల్లోనికి వెళ్లినట్లు గుర్తించారు. ప్రధానంగా నిత్యవసర సరకులకు సంబంధించి నిర్వాసితులు ఎదుర్కొంటున్న కష్టాలపై కథనం.

రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్, సంక్రాంతి పండగల నేపథ్యంలో చంద్రన్న కానుకలను మంజూరు చేసింది. కొత్తూరు, ఎల్‌ఎన్‌పేట మండలాల్లోని నిర్వాసితులకు సంబంధించి పెద్దగా మార్పులేకపోయినా, హిరమండలం మండలంలోని పాడలి, తులగాం, దుగ్గుపురం, పెద్దసంకిలి, గార్లపాడు, చిన్నకొళ్లివలస, హిరమండలం పంచాయతీల్లోని పలు గ్రామాల నుంచి కొత్తూరు, ఎల్‌ఎన్‌పేట మండలాల్లోని వచ్చారు. జనవరి మొదటి వారంలోనికి అడుగుపెట్టాం. సంక్రాంతి సమీపిస్తున్నా ప్రభుత్వం కేటాయించిన

ఆ విధానంతో కొంత ప్రయోజనం

రాష్ట్రంలో ఏ కార్డుదారుడు 13 జిల్లాల్లో ఎక్కడైనా సరకులను తీసుకునే వెసుగుబాటుని ప్రభుత్వం కల్పించింది. అయితే వందలాది మంది కార్డుదారులు పూర్తిగా డిపోని వదిలి పక్క గ్రామాలకు వచ్చే దుస్థితి ప్రత్యేక పరిస్థితుల్లోనే జరుగుతుంది. వీరికి కేటాయించాల్సిన బియ్యం, పంచదార (అంత్యోదయ కార్డులకు) ఇవ్వాల్సి ఉంది. వీరికి ప్రస్తుతం పాత డిపోల్లోనే ఎలాట్‌మెంట్ చేసి, సరకులను అందించారు. దీని కారణంగా నిర్వాసితులకు ఇబ్బంది ఉంది. దీనిపై జిల్లా పౌరసరఫరాల శాఖ స్పందించి పక్క మండలాల్లోనికి వెళ్లిన నిర్వాసితులకు ఆయా మండలాల్లోని డిపోలకు ఎలాట్‌మెంట్ ఇస్తే అక్కడ తీసుకునే అవకాశం ఉంది. ఈ దశగా చర్యలు తీసుకుంటే నిర్వాసితులకు కొంతమేర ఇబ్బందులు తీరుతాయి. చంద్రన్న కానుకల వరకూ పాత డిపోల డీలర్ల వద్దనే సరకులు ఉన్నాయి కాబట్టి ఈపాస్ యంత్రాల్ని వారే కాలనీల్లోనికి తీసుకొచ్చి ఆయా కార్డుదారుల వేలిముద్రలు తీసుకొని పంపిణీ చేయాల్సి ఉంది. దీనిపై రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించి ఇబ్బందులు తీర్చాలని పలువురు నిర్వాసితులు కోరుతున్నారు.



కర్లెమ్మ కాలనీలో నిర్వాసితుల ఇళ్లు



ప్రత్యామ్నాయ చర్యలు : నిర్వాసితులకు చంద్రన్న కానుకలు, నిత్యవసర సరకుల సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. ఈమేరకు జిల్లా కలెక్టర్ ధనంజయరెడ్డి ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నిర్వాసితుడికి చంద్రన్న కానుకతోపాటు, నిత్యవసర సరకులు సకాలంలో అందించాలని సూచించారు. దీనిపై ఆయా డిపోల డీలర్ల ద్వారానే కాలనీల్లోని ఈపాస్ యంత్రాల్ని తీసుకొచ్చి సరకులను అందించేందుకు తగు చర్యలు తీసుకుంటాం. వచ్చే నెల నుంచి శాశ్వతంగా ఇబ్బందులు తీరుస్తాం.

– రెడ్డి గున్నయ్య, ఆర్డీవో, పాలకొండ



కార్యక్రమంపై చర్చిస్తున్న కమిటీ సభ్యులు

6 నుంచి జాతీయ యువజన వారోత్సవాలు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంత్యుత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 6 నుంచి 12 వరకు జిల్లాలో జాతీయ యువజన వారోత్సవాలు నిర్వహిస్తునట్లు జిల్లా ఉత్సవ కమిటీ ఛైర్మన్ వి. కొండబాబు తెలిపారు. బుధవారం శ్రీకాకుళం నగరంలోని ఓ హోటల్‌లో ఆ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కమిటీ కో ఛైర్మన్ ఎం.చంద్రమౌళీశ్వరరావు, సభ్యులు డా. కె.అమ్మన్నాయుడు, ఎస్.మోహనరావు, పి.తిరుపతిరావు, ఎన్.మోహన్, బి.మల్లేశ్వరరావు, ఆచార్య డి.విష్ణుమూర్తి, కె.వి.ఎన్.మూర్తి, జె.భీమ శంకరరావు, డి.వెంకటరావు ఎం.వి.రామారావు, ఎం.రామకృష్ణారావు, పి.నారాయణ, వై.వెంకటరమణారావు, బి.దేవభూషణరావు, కె.అప్పారావు, జి.వి.సంయుక్త, టి.నీరజ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్యకర్తలు

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమణి, ఎ.మహాలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకాన్ని ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించవద్దని, కనీస వేతనం రూ. 5000 అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు బిల్లులు వెంటనే అమలు చేయాలని, వంట గ్యాస్‌పై రాయితీ ఇవ్వాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సంఘం నేతలు ఎన్.గీతాబాల, బి.ధనలక్ష్మి, చంద్రకళ, ఉత్తర, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వర దర్శనం

గురువారం తెల్లవారు జామున 4 గంటలకు సుప్రభాత సేవ. ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సర్వదర్శనం. ఆ సమయంలో శివ పంచాయతన ఉన్న లక్ష్మీ దేవికి ప్రత్యేక పూజలు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్న భోగం. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు కవాట బంధనం. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వదర్శనం. 5.30 గంటలకు నీరాజనం. 6 గంటల నుంచి లక్ష్మీ సహస్రనామ స్తోత్ర పారాయణం, క్షీరాన్న భోగం, మంత్రపుష్పం. రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

– న్యూస్‌టుడే (శ్రీముఖలింగం), జలుమూరు.

నాటి 'జన్మభూమి' నేడిలా ఆ హామీ!



2017 జనవరి ఆరో తేదీ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజాం పట్టణంలోని ఆర్టీసీ కూడలిలో జరిగిన నాలుగో విడత 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో వరాల జల్లు కురిపించారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే ప్రణాళిక ప్రకటించారు. సరిగ్గా ఏడాది గడిచింది. అయిదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాకు గురువారం వస్తున్నారు. మరి గతేడాది జన్మభూమిలో ఇచ్చిన హామీల్లో నెరవేరినవి ఎన్ని? పరిష్కారానికి నోచుకోనివి ఎన్ని? ఒకసారి పరిశీలిస్తే..?

–రాజాం, న్యూస్‌టుడే బృందం

- గతేడాది జన్మభూమి-మా ఊరులో హామీల జల్లు
- కొన్ని పనులు వేగవంతం.. కొన్నింటిలో జాప్యం
- నేడు సీఎం చంద్రబాబునాయుడు ఇచ్ఛాపురంలో పర్యటన

హామీ 1 — వంశధార నీరిస్తాం

వంశధార పునరావాసానికి రూ.వందల కోట్ల నిధులిచ్చాం. 2017 జూన్‌లో నీళ్లు ఇచ్చేలా పనులు చేస్తున్నాం.



ప్రస్తుత పరిస్థితి : 2017 జూన్ నాటికి అనుకున్న లక్ష్యాన్ని చేరలేకపోయారు. అయితే పనులు చురుగ్గా సాగుతున్నాయి. బాధితులకు పునరావాస పరిహారం పంపిణీ సజావుగా పూర్తి చేయగలిగారు. జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి, జేసీ కేవీఎన్ చక్రధర్‌బాబులు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి, వారిని ఒప్పించి మూడు మండలాల్లో 19 గ్రామాలను ఖాళీ చేయించడం పనుల పురోగతికి దోహదపడుతోంది. 12 చోట్ల బాధితులకు పునరావాసం ఏర్పాటు చేశారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు. ఈఏడాది మార్చి నాటికి ప్రాజెక్టు పనులు పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు అధికారులు చెబుతున్నా ఇంకా జాప్యం జరిగే అవకాశం కనబడుతోంది. ప్రాజెక్టు పూర్తయితే లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేయడంతోపాటు రెండు పంటలకు సాగునీరు అందించే వెసులుబాటు ఉంటుంది. నిధుల సమస్యలేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో పనులు చకాచకా కొనసాగేందుకు అవకాశం ఏర్పడింది.

హామీ 2 — కొవ్వాడ నిర్వాసితులకు పరిహారం

కొవ్వాడ అణువిద్యుత్తు కేంద్రం నిర్మాణంలో ఎవరికీ నష్టం రాకుండా పరిహారం చెల్లించి ఆదుకుంటాం



ప్రస్తుత పరిస్థితి: రూ. లక్ష కోట్లు వ్యయంతో ఏర్పాటు చేయనున్న కొవ్వాడ అనువిద్యుత్తు కేంద్రం నిర్మాణంలో కొన్ని గ్రామాలు ఖాళీ చేయాల్సి ఉంది. వీరికి పరిహారం చెల్లించాల్సి ఉంది. ఇళ్ల నిర్మాణానికి అభయమిచ్చి ఇప్పుడు నిధులు తగ్గిస్తామని న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ సంస్థ వెనక్కి తగ్గడం చర్చనీయాంశమైంది. రూ. 11 లక్షలతో రెండు పడక గదులతో 650 చదరపు అడుగుల్లో ఒక్కో ఇంటిని నిర్మిస్తామని చెప్పి ఇప్పుడు రూ. 6.50 లక్షలతో సరిపెడతామని సంస్థ ప్రతినిధులు చెప్పడతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2వేల ఇళ్లకు రూ. 220 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, రూ. 130 కోట్లు చెల్లింపునకు ముందుకు వచ్చారు. ఈ సమస్యతోపాటు పరిహారం సమస్య పరిష్కరిస్తే సమస్య కొలిక్కి వచ్చినట్లే

హామీ 3 — భావనపాడులో నౌకాశ్రయం

భావనపాడులో నౌకాశ్రయం నిర్మిస్తున్నాం. ఏర్పాటు చేయాలన్నది జిల్లా వాసుల కల. దీన్ని పూర్తి చేస్తే జిల్లా ముఖ చిత్రమే మారిపోతుంది.

ప్రస్తుత పరిస్థితి: భూసేకరణ జరగలేదు. 5వేల ఎకరాలు సేకరించేందుకు అప్పటి కలెక్టర్ దీనికి సంబంధించి ప్రకటన ఇచ్చారు. తరువాత దీన్ని 2,050 ఎకరాలకు తగ్గిస్తున్నట్లు టెక్కలి ఆర్డీవో ప్రకటించి సర్వే నిర్వహించారు. నౌకాశ్రయాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గట్టిగా కృషి చేస్తున్నారు. భూసేకరణ పూర్తయితే సమస్య చాలా వరకు కొలిక్కి వచ్చినట్లే. ప్రస్తుతం ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిర్మాణ పనులు ఎవరు చేస్తారనే అంశంపై ఊగిసలాట నెలకొనడంతో ఎట్టకేలకు ఓడరేవుల నిర్మాణంలో ప్రసిద్ధిగాంచిన ఆదాని కంపెనీకే అప్పగించాలని ప్రభుత్వ నిర్ణయించింది. దీనిపై ఆ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వం మధ్య అధికారిక ఒప్పందం జరగనుంది.



హామీ 4 — 'స్మార్ట్'గా శ్రీకాకుళం

శ్రీకాకుళం నగరాన్ని స్మార్ట్ సిటీగా రూపొందిస్తాం. దీంతో జిల్లా రూపురేఖలే మారిపోతాయి

ప్రస్తుత పరిస్థితి: శ్రీకాకుళం నగరపాలక సంస్థకు ఎన్నికలు నిర్వహించలేదు. పాలకవర్గం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రూ. 450 కోట్లుతో ప్రతిపాదనలు పంపారు. ఇందులో రూ. 67 కోట్లుతో చేపట్టే పనులతో ప్రజలకు సత్వరంగా లబ్ధి కలిగేలా.. మిగిలిన నిధులతో చేపట్టే పనులతో దీర్ఘకాలంలో మేలు జరిగేలా ప్రణాళిక రూపొందించారు. నిధుల సద్వినియోగానికి కలెక్టర్ అధ్యక్షుడుగా కమిటీ ఏర్పాటైంది. నగరపాలక సంస్థ కమిషనర్ కన్వీనర్‌గా, ఇతర అధికారులు సభ్యులుగా ఉంటారు. తొలి విడతగా రూ. 8 కోట్లుమాత్రమే మంజూరయ్యాయి. ఈనిధులతో ఏపనులు చేపట్టాలన్నది ఇంకా నిర్ణయించలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న ఆకర్షణీయ నగరాల్లో శ్రీకాకుళంకు చోటు దక్కలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం నిధులు సమకూర్చాల్సి వస్తోంది.



హామీ 5 — జిల్లాలోనే ట్రిపుల్‌ఐటీ

జిల్లాలోనే ట్రిపుల్ ఐటీ తరగతులు నిర్వహించేందుకు భవనాలు, ఇతర మౌలిక వసతులు సమకూర్చుతాం.



ప్రస్తుత పరిస్థితి: ట్రిపుల్‌ఐటీ తరగతులు ఇంకా కృష్ణా జిల్లా నూజివీడులోనే కొనసాగుతున్నాయి. 2016-17లోనే ట్రిపుల్ ఐటీ జిల్లాకు మంజూరు చేసినా తరగతులు నూజివీడుకే పరిమితమవుతున్నాయి. 2017-18 నుంచి జిల్లాలోనే తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఎచ్చెర్ల మండలం షేర్‌మహమ్మద్‌పురం పంచాయతీలోని గురుకుల భవనాలు వీటికి కేటాయించారు. అయినా మౌలిక వసతుల సమస్య వెంటాడుతోంది. 200 ఎకరాలు భూమి కేటాయించారు. రూ. 82 కోట్లుతో టెండర్లు పిలిచారు. గతంలో పట్టాలిచ్చిన వారితో సమస్య ఏర్పడింది. దీన్ని పూర్తి స్థాయిలో పరిష్కరించలేదు. 2018-19 విద్యా సంవత్సరంలో మూడు వేల మందితో తరగతులు కొనసాగించేందుకు మౌలిక వసతులు ఒకే చోట సమకూర్చాల్సి ఉంది. 15 ఎకరాల్లో భవనాల పనులు కొనసాగుతున్నాయి. ఇవి పూర్తయితే తప్ప సమస్య కొలిక్కి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

హామీ 6 — రహ'దారి' చూపారు

రాజాం రహదారులు విస్తరించండి. వీటికి అధిక ప్రాధాన్యత ఇస్తాం. ఎంతయినా సరే అంచనాలు రూపొందించి పనులు కొనసాగించండి. అత్యవసరంగా పనులు చేపట్టండి

ప్రస్తుత పరిస్థితి: రహదారుల విస్తరణ కార్యక్రమం కొనసాగుతోంది. ప్రధాన రహదారిలో బాధితులకు రూ. 3.69 కోట్లు మేర పరిహారం చెల్లించడంతో 80 అడుగుల మేర రహదారుల విస్తరణకు అనుగుణంగా భవనాలు తొలగించారు. ఈ పనులు దాదాపుగా చివరి దశకు వచ్చింది. ఇక రహదారి సుందరీకరించడమే మిగిలి ఉంది. ఇందుకు భారీగా నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనాలు రూపొందించారు. ఈ పనులతోపాటు చీపురుపల్లి, శ్రీకాకుళం, పాలకొండ, బొబ్బిలి రహదారి పనులు పూర్తయితే దశాబాల సమస్య పరిష్కారమవుతుంది.



హామీ 7 — అత్యాధునిక శాటిలైట్ టౌన్‌షిప్ నిర్మాణం



రాజాంలో మూడు వేల గృహాలతో అధునాతనమై శాటిలైట్ టౌన్‌షిప్‌ను నిర్మిస్తాం.

ప్రస్తుత పరిస్థితి: టౌన్ షిప్‌నకు అవసరమైన 23.52 ఎకరాల స్థలం సమకూర్చారు. స్థలాన్ని టిడ్కోకు అప్పగించారు. వారి ఆధ్వర్యంలోనే టౌన్‌షిప్ నిర్మాణం జరుగుతుంది. గుత్తేదారుకు టెండరు ఖరారు చేశారు. వీటి నిర్మాణాలు పూర్తయితే పేదలకు పక్కా ఇళ్ల సౌకర్యం సమకూర్చినట్లేనని భావిస్తున్నారు. రాజాం మండలం కంచరాం వద్ద టౌన్ షిప్ నిర్మాణం జరగనుంది.

హామీ 8 — దశ మారని మూడు చెరువుల కథ

రాజాం పట్టణంలో మూడు చెరువులను అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానంతో అభింవృద్ధి చేస్తాం. దీని వల్ల ఉద్యానవనాల సమస్య పరిష్కారమవుతుంది

ప్రస్తుతపరిస్థితి: చెరువుల అభివృద్ధిపై జీఎమ్మార్ గ్రూప్ అధినేత గ్రంధి మల్లికార్జునరావు ప్రత్యేక సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఇందులో ఎర్ర చెరువు అభివృద్ధికి విశాఖ నగరాభివృద్ధి సంస్థ (వుడా) ముందుకు వచ్చింది. రూ. 80 లక్షలతో అభివృద్ధి చేసేందుకు టెండర్లు పిలిచింది. మిగిలిన చెరువులపై కదలిక లేదు. రాజాంలో ఉద్యానవనాలు (పార్కులు) అందుబాటులోకి రాకుండా పోతోంది.



హామీ 9 — వ్యవ'సాయానికి' ప్రాధాన్యం

జిల్లా పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంది. వ్యవసాయ రంగానికి పూర్తి ప్రాధాన్యత ఇస్తా. ఎన్ని నిధులు అయినా కేటాయిస్తా.

ప్రస్తుత పరిస్థితి: జిల్లాలో రైతులకు రూ. 30 కోట్లుతో యాంత్రీకరణకింద వ్యవసాయ యంత్రాలు అందిస్తున్నారు. ఇప్పటికే రైతు రథం పేరుతో వందల కొద్దీ ట్రాక్టర్లు పంపిణీ చేశారు. మిగిలిన పరికరాలు పంపిణీ చేయడంలో మాత్రం కొంత జాప్యం జరుగుతోంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈఏడాది తోటపల్లి, మడ్డువలస జలాశయాల నుంచి రబీలో ఆరుతడి పంటలకు నీటిని విడుదల చేయడం రైతులకు ఊరట నిస్తోంది. జలవనరుల శాఖ ఎస్‌ఈ కార్యాలయాన్ని జిల్లా కేంద్రంలో ప్రారంభించడం ఊరట నిచ్చింది. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది.

హామీ 10 — ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

జిల్లాలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తా. ప్రతీ ఎకరానికి సాగునీరు అందిస్తాం

ప్రస్తుత పరిస్థితి : జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ముందడుగు పడుతోంది. ఆఫ్‌షోర్‌కు రూ. 466.28 కోట్లుతో పరిపాలనా ఆమోదం ఇచ్చారు. ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. వంశధార, నాగావళి నదుల అనుసంధానం చేసే కాలువల తవ్వకాలు జరుగుతున్నాయి. నారాయణపురం ఆనకట్ట ఆధునికీకరణకు రూ. 133.23 కోట్లతో జైకా నిధుల కోసం ప్రతిపాదనలు పంపారు. నిధులు విడుదలలో జాప్యం జరుగుతోంది. జపాన్ ప్రతినిధుల బృందం పరిశీలించి వెళ్లినా పురోగతి లేదు. తోటపల్లి పాత కుడి, ప్రధాన కాలువల ద్వారా అధికారికంగా 40వేలు, అనధికారికంగా 60వేల ఎకరాల్లో సాగవుతోంది. వీటి ఆధునికీకరణ, నిర్మాణాలకు రూ. 269.63 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపారు. ఈ నిధులు మంజూరైతే ఆయా కాలువలకు మహర్దశ పడుతుంది. జంపరకోట జలాశయానికి రూ. 21కోట్లు మంజూరు చేస్తామన్నా ఉలుకూ పలుకూ లేకపోవడంతో 2,100 ఎకరాల ఆయకట్టుకు నీరందకుండా పోతోంది.

హామీ 11 — ఆనంద ఆదివారం

ప్రతి ఆదివారం ఆనంద ఆదివారం జరుపుకోవాలి. ప్రజలు రహదారులపైకి వచ్చి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలి.

ఇదీ పరిస్థితి : వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాల్సిన ఈ కొత్త కార్యక్రమం రాజాం వేదికగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పల్లెల మాటేమోగాని పట్టణాల్లో ఈ కార్యక్రమం పక్కాగా అమలవుతుందని భావించారు. మున్సిపాల్టీల పరిధిలో స్థానిక సహకారంతో రాజాం, ఆమదాలవస వంటి ఈకార్యక్రమాలు నిర్వహించారు. అయితే ఇవి ఒకటి రెండు నెలలకే పరిమితయ్యాయి. ప్రతీ నెలా కొనసాగించే పద్ధతి లేకుండా పోయింది.

హామీ 12 — బాహ్యవలయ రహదారి ఏదీ?

బాహ్యవలయ రహదారి (రింగు రోడ్డు) నిర్మిస్తాం. రాజాం చుట్టూ దీన్ని ఏర్పాటు చేస్తాం.



ప్రస్తుత పరిస్థితి: బాహ్యవల రహదారికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కనీసం దీనిపై ప్రతిపాదనలు రూపొందించలేదు. భూమి గుర్తింపు, భూసేకరణ ఆలోచనే చేయలేదు. బాహ్యవల రహదారి నిర్మాణం జరిగితే రాజాం రూపురేఖలే మారిపోతాయి.

నిర్మించాల్సిన మరుగుదొడ్లు	పూర్తి చేసినవి	వివిధ దశల్లో ఉన్నవి
2,91,659	37,651	20,869



ఎందుకంటే.. అందుకేనంట

- నత్తనడక పనులపై క్షేత్రబాట
- ఇంటింటికీ వెళ్లి పరిశీలన
- కారణాలు విశ్లేషించి యాప్‌లో పొందుపరిచిన వైనం
- మరుగుదొడ్ల నిర్మాణాలపై వర్సిటీ విద్యార్థుల శోధన

యువ

మరుగుదొడ్ల నిర్మాణంలో జిల్లా చిట్టచివర ఉంది. ఇక్కడి ప్రజలు ఎక్కువగా ఆరుబయటకు వెళ్లేందుకే ఇష్టపడుతుంటారు. నిర్మాణాలకు ముందుకు రావడం లేదు. ఈ సమస్య నుంచి జిల్లాను దూరం చేసేందుకు ప్రభుత్వ అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా లక్ష్యాలను అందుకోలేకపోతున్నారు. ఎందుకు? , ప్రజల్లో మార్పు ఎందుకురావడం లేదు. ఈ పరిస్థితులపై అంబేడ్కర్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ముందుకుకదిలారు. వాస్తవంగా క్షేత్రస్థాయి పరిస్థితులు ఏంటో తెలుసుకునేందుకు పల్లెబాట పట్టారు. ప్రతి ఇంటిని పరిశీలించారు. కనిపించిన ప్రతిఒక్కరితో మాట్లాడారు. మరుగుదొడ్లు ఎందుకు నిర్మించుకోవడం లేదు, ఆరుబయటకే ఎందుకు వెళ్తున్నారు అనే అంశాలను పరిశోధించారు. ఇందులో ఆసక్తికరమైన అంశాలు ఎన్నో వచ్చాయి.

అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం (ఎచ్చెర్ల), న్యూస్‌టుడే

స్వచ్ఛాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా పరిసరాలు శుభ్రం చేసి, శతశాతం మరుగుదొడ్లు నిర్మించి వాటిని వినియోగిస్తూ బహిరంగ మలవిసర్జన లేకుండా ఆరోగ్యవంత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం కృషిచేస్తుంది. దీనిలో భాగంగా అధికారులతోనే కాకుండా విద్యార్థులనూ ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి ప్రజలను చైతన్యం చేస్తూ శతశాతం నిర్మాణాల లక్ష్యంగా ముందుకు సాగుతోంది. డిగ్రీ, పీజీ కళాశాలలు, వర్సిటీ విద్యార్థులు సైతం సామాజిక బాధ్యతగా ఓడీఎఫ్‌లో పాల్గొని తమ వంతు కృషిచేస్తున్నారు. స్థానిక అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలోని పీజీ విద్యార్థులు ఇటీవల చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మరుగుదొడ్ల పరిస్థితి , వాటి వివరాలు సేకరించారు.

ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తూ

అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం విద్యార్థులు మండలంలో 20 పంచాయతీలలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో ఇంటింటికి వెళ్లి మరుగుదొడ్లు ఉన్నాయా లేదా , ఉంటే వాటి పరిస్థితి , లేకపోతే వాటి వివరాలు సేకరించి ప్రభుత్వం రూపొందించిన స్వాభిమాన్ ఆంధ్రప్రదేశ్ యాప్‌లో పొందుపరిచారు. మొత్తం 1030 మంది విద్యార్థులు బృందాలుగా ఏర్పడి మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. వీరంతా ఈ గ్రామాల్లో 9455 ఇళ్లను సందర్శించారు. వీటిలో 5800 మందికి మరుగుదొడ్లు ఉన్నట్లుగా 3655 మందికి లేనట్లు గుర్తించారు.

ఈ కారణాలతోనే వెనకడుగు

- ఎక్కువ మంది నీటి సరఫరా లేకపోవడంతోనే నిర్మించుకునేందుకు ముందుకు రావడం లేదు.
- కొందరికి నీటి సదుపాయం ఉన్నా వీధి కాలువలు లేకపోవడం వల్ల వెనుకంజ వేస్తున్నారు.
- ఇళ్లల్లో మలవిసర్జన సరికాదని ఒక మూఢాచారంగా వ్యతిరేకిస్తున్నారు.
- చాలా మందికి ఇళ్లలో నిర్మించుకునేందుకు సరిపడ స్థలం లేదు.
- గ్రామాల్లో సామూహికంగా నిర్మించడం అనేది ఆచరణ సాధ్యం కాని పరిస్థితిగా ఉంది. గ్రామానికి దూరంగా ప్రజలకు అనుకూలంగా ఉన్న చోట స్థలాలు లేవు. అంతే కాక ప్రజలు వీటిపై ఆసక్తి చూపడం లేదు.
- ముఖ్యంగా ప్రభుత్వం అందజేస్తున్న డబ్బులు సరిపోవటం లేదు. ప్రస్తుత ధరల వల్ల రూ. 50వేలు వరకు ఖర్చు అవుతుందని లబ్ధిదారలు చెబుతున్నారు.

కచ్చితమైన వివరాలతో

ఇప్పటి వరకూ గ్రామాల్లో ఎన్ని కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయి , ఎవరికి లేవు , వారి పరిస్థితి ఏంటి , వారి ఆధార్ వివరాలు అధికారులు వద్ద లేవు. విద్యార్థులు బృందాలుగా ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించడం వల్ల మరుగుదొడ్లకు సంబంధించిన కచ్చితమైన వివరాలు ప్రభుత్వానికి అందనున్నాయి. అంబేడ్కర్‌విశ్వవిద్యాలయంలో 1030 మంది విద్యార్థులు 233 బృందాలుగా 60 మంది బోధన, పది మంది బోధనేతర సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమాన్ని మూడు రోజులు పాటు గ్రామాల్లో నిర్వహించారు. విజయవంతంగా పూర్తి చేశారు.



>>>> సామాజిక పరిస్థితులపై : అంతా సమన్వయంతో సామాజిక అనుసంధాన కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టడం ఒక మంచి అనుభూతినిచ్చింది. విద్యార్థులంతా ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకున్నారు. ఇది అందరి సహకారంతోనే సాధ్యమైంది. దీనివల్ల విద్యార్థులకు సమాజంలో రకరకాల వ్యక్తులతో మాట్లాడే అవకాశం కలిగింది. సామాజిక పరిస్థితులు ఒక అవగాహన కలుగుతుంది.

– ఎం.అనురాధ, కార్యక్రమ సమన్వయాధికారి



>>>> నీటి సమస్యే ఎక్కువ : చాలాచోట్ల మరుగుదొడ్డు నిర్మించిన చోట నీటి ఇబ్బంది ఉంది. ఇప్పటికే నీటి సమస్య ఉంటే దానికి నీరు ఎక్కడి నుంచి తెస్తామని ప్రశ్నిస్తున్నారు. దీంతోపాటు గ్రామాల్లో సరైన వీధి కాలువలు లేకపోవటంతో ట్యాంకులు తొందరగా నిండిపోయే పరిస్థితి ఉందన్నారు. వీటన్నింటితో ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహం సరిపోవడం లేదన్నారు.

– పెద్ది గౌరీశంకర్, వర్సిటీ విద్యార్థి.



>>>> ఎవరూ వినియోగించడం లేదు : ప్రభుత్వం అవగాహన కల్పించడం వల్ల చాలామంది మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. వీటిని ఎక్కువ మంది వినియోగించుకోవడం లేదు. అలంకారప్రాయంగానే ఉన్నాయి. ప్రభుత్వం ఈ సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారిస్తే ఫలితం ఉంటుంది.

– రవీంద్రగుప్త, వర్సిటీ విద్యార్థి

పాడి రైతులకు విశాఖ డెయిరీ సంక్రాంతి కానుక

జిల్లాలో రూ.8.10 కోట్ల మేర నగదు ప్రోత్సాహకం

రేగిడి, న్యూస్‌టుడే : జిల్లాలో విశాఖ డెయిరీకి పాలుపోసే రైతులకు సంక్రాంతి కానుకగా నగదు ప్రోత్సాహకం అందజేస్తున్నారు. పలు మండలాల్లో ఈ ప్రక్రియ ప్రారంభం అయింది. జిల్లా వ్యాప్తంగా పాలు పోసే రైతులు సుమారు 54 వేల మంది ఉండగా వీరం దరికీ రూ. 8.10 కోట్లు మేర నగదు అందనుంది. 1029 గ్రామాల్లో రైతులు పాలుపోస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ 2016 నుంచి మార్చి 2017 మధ్య కాలానికి పాలుపోసిన రైతులకు లాభాల నుంచి నగదు ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు చెబుతున్నారు. ఒక్కో రైతుకు సరాసరి రూ. 1450 తక్కువ లేకుండా అందే అవకాశం ఉందని అంటున్నారు. సంక్రాంతి లోపే పంపిణీ ముగించాలని క్షేత్రస్థాయి అధికారులకు డెయిరీ ఉన్నతాధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం.

దాడికి సిద్ధం... కాచుకో చూద్దాం



పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో కుక్కల బెడద ఎక్కువైంది. దీంతో రోడ్డుమీదకు రావాలంటే పిల్లలు, వృద్ధులు, మహిళలు భయాందోళన వ్యక్తంచేస్తున్నారు. బుధవారం కాశీబుగ్గలోని డిగ్రీ కళాశాల రోడ్డులో కుక్కలు హల్‌చల్ చేశాయి (ఇక్కడి చిత్రం). దాడికి మేము సిద్ధమన్నట్లు గుంపులుగుంపులుగా సంచరించడంతో జనం పరుగులు తీసే పరిస్థితి నెలకొంది. ప్రజలు కుక్కల బారినపడి ఆసుపత్రి పాలవకముందే అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

- కాశీబుగ్గ, న్యూస్‌టుడే

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడి' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ - సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం

11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 డీజే రిపీట్
01:15 స్టే..పూలిష్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 నా షో నా ఇష్టం రిపీట్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 టాప్స్
10:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ.9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడెవీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రోకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఝూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బఠానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

(SVBC) **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

(భక్తి TV) **ఉదయం:** 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారాస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు,7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

(ZEE తెలుగు) **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

(maa) **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

(GEMINI) **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

(HBO) **ఉదయం:** 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, మధ్యాహ్నం:12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, సాయంత్రం: 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ రాత్రి: 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

మిరపలో తెగుళ్ల నివారణ

వాణిజ్య పంటలలో ప్రధానమైనది మిరప. ఈ పంటను ఎక్కువగా కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలో పండిస్తారు. నష్టమైనా, లాభమైనా ఏటా ఎంతో కొంత విస్తీర్ణంలో సాగు చేస్తారు. అలాంటి మిరపకు కొన్నేళ్లుగా చీడపీడలు అధికమయ్యాయి. పెట్టుబడి ఎక్కువగా పెట్టే ఈ పంట సాగులో సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే నష్టాలు తప్పవు. ప్రస్తుతం మిరప పూత, పిందె, కాయ దశలో ఉంది. ఈ ఏడాది బొబ్బర తెగులు (వైరస్) సోకి చాలా మంది రైతులు నష్టపోయారు. మిరపలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను పిడుగురాళ్ల ఉద్యానశాఖ అధికారి మోహన్ వివరించారు.

పైముడత: తామర పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి రసం పీల్చడం వల్ల ఆకులు పైకి ముడుచుకొని ఉంటాయి. దీని నివారణకు లీటరు నీటికి ట్రైజోఫాస్ 1.25 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. వేపనూనె 5 మి.లీ. జిగురు 1.5 మి.లీ. (గమ్)తోకలిపి పిచికారి చేయాలి.

కింది ముడత: ఇది నల్లి వల్ల వస్తుంది. నల్లి ఆశించిన ఆకులు కిందికి ముడుచుకొని తిరగబడిన పడవ ఆకారంలో కనిపిస్తాయి. ఇంకా ముదిరితే ఆకు పసుపు రంగులోకి మారి పూత, పిందె రావటం తగ్గిపోయి, వచ్చినవి రాలిపోతాయి. దీని నివారణకు ఫాసలోన్ 3 మి.లీ. డైకోపాల్ 5 మి.లీ. లీటరు నీటికి చొప్పున పిచికారి చేయాలి. దీనికి వేపనూనె, జిగురు కలపాలి. పైముడత, కింది ముడత రెండూ ఉన్నట్లయితే పెగాసిస్ లీటరు నీటికి 2 గ్రా. చొప్పున పైరుపై చల్లుకుని బొబ్బర తెగులు ఆశించకుండా చూసుకోవచ్చు.



పైముడత తెగులు

పేనుబంక: చిన్న పురుగులు గుంపులు గుంపులుగా చేరి లేత కొమ్మలు, ఆకుల కాండంపై చేరి రసం పీల్చడం వల్ల నల్లగా మారి వైరస్‌ను వ్యాప్తి చెందిస్తాయి. దీని నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అంతేగాక పేనుబంక, తెల్లదోమను ముందుగానే గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టి, బొబ్బర తెగులు రాకుండా అరికట్టవచ్చు.

ఆకుమచ్చ: సర్కోస్పొర తెగులు వల్ల ఆకులపై గోధుమరంగు మచ్చలు ఏర్పడతాయి. నివారణకు బ్లైటాక్స్ 3 గ్రా. గానీ డైథేన్-ఎం-45 2.5 గ్రా./లీటరు నీటికి చొప్పున కలిపి, దానికి + స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

బూడిద తెగులు: బూడిద తెగులు సోకిన ఆకులపై తెలుపురంగులో బూడిదలా కనిపించే మచ్చలు ఏర్పడతాయి. తెగులు మరింత ఉధృతమైనప్పుడు ఆకులు పుసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. దీని వల్ల పూత, పిందె నిలబడకుండా రాలిపోతాయి. దీని నివారణకు కెరాథేన్ 1 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఎండు తెగులు భూమిలోని శిలీంద్రం వల్ల వస్తుంది. దీని వల్ల మొక్కలు గుంపులు గుంపులుగా ఎండిపోతాయి. దీని నివారణకు కిలో ట్రైకోడర్మావిరిడీ శిలీంద్రాన్ని 100 కిలోల పశువుల ఎరువులో కలిపి పైరులో చల్లుకోవాలి. పంటకు నీటి తడులు అందించినప్పుడు ఈ శిలీంద్రం వ్యాప్తి చెంది తెగులు పెరగకుండా ఆపుతుంది. అంతేగాక బైటాక్స్ 3 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి మొక్కలపై చల్లాలి.

పూత రావటానికి : పూత బాగా రావటానికి పొటాషియం నైట్రేట్ (13-0-45) 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అంతేగాక వచ్చిన పూత పిందెగా మారి రాలుతుంటే ప్లానోఫిక్స్ 4 మి.లీ., 5 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. సూక్ష్మపోషకాల లోపం తలెత్తినప్పుడు ఫార్ములా-4, 5 గ్రా. + బోరాన్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మాచవరం (గుంటూరు జిల్లా)

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి, నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్' ఏర్పాటుచేయాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి రబ్బర్‌మ్యాట్లను పరచాలి.. తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. పశువుల మల మూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

చంద్రన్న క్షేత్రం... అద్భుత ఫలితం

- రసాయనాల జోలికిపోకుండా సేంద్రియ సాగు
- జింకు, వేపపిండి వాడకంతో తెగుళ్లు దూరం
- జిల్లాకే ప్రయోగక్షేత్రంగా నిలిచిన ఇచ్ఛాపురం


హరిపురంలో ఎదిగిన పంటను పరిశీలిస్తున్న రైతులు

(న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం)

రైతులు సాగులో యాజమాన్య పద్ధతులను పాటిస్తూ, రసాయనాలకు దూరంగా, యూరియా వాడకాన్ని తగ్గించి పంట పండిస్తే, ఎలాంటి అద్భుతాలు సాధించవచ్చో ఇచ్ఛాపురం రైతులు నిరూపించారు. కొంతకాలం వర్షాభావం, ఆపై తెగుళ్లజోరు.. పంట చేతికొచ్చినవేళ భారీ వర్షాలు.. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ అధిక దిగుబడి సాధించారు ఇక్కడి రైతులు. శాస్త్రవేత్తలు ఇచ్ఛాపురానికి దూరంగా ఉన్నా, వారి నుంచి వివరాలు సేకరిస్తూ, మండల వ్యవసాయాధికారిగా సేవలందిస్తున్న సీనియర్ అధికారి బొర్ర నర్సింహమూర్తి అనుభవాన్ని స్వీకరిస్తూ ఈ ఫలితాలు దక్కించుకున్నారు. అన్నీ ప్రతికూలంగా ఉన్నపుడు మంచి దిగుబడి రావడం అంత విషయమేమీ కాదు.

ఇచ్ఛాపురం మండలంలోని లొద్దపుట్టి, తేలుకుంచి, హరిపురం గ్రామాల్లో 25 ఎకరాల్లో చంద్రన్న వరి క్షేత్రాలు ఏర్పాటుచేశారు. జింకు వాడకంతో ప్రారంభించిన ఈ పనులు పలు దశల్లో అధికారులు చెప్పినట్లుగానే అన్నీ పాటించారు. పచ్చిరొట్ట విత్తనాలు వేసి భూసారాన్ని పెంచారు. ఆపై విత్తనశుద్ధిని పాటించారు. పంటలో కాలిబాటల విధానాన్ని అమలుచేయడంతో పురుగుసోకింది. జీవన ఎరువులను వినియోగించారు. జింకు, వేపపిండిని సకాలంలో వాడుతూనే, యూరియా వాడకాన్ని తగ్గించారు. భాస్వరాన్ని తొలుత దమ్ముల్లోనూ, ఆపై చిరుపొట్ట దశలో మాత్రమే వాడారు. కాగా ఇవన్నీ సత్ఫలితాలు వచ్చాయి. జిల్లాలో అన్నిచోట్లా పంటలకు సుడిదోమ కాటు సోకడంతో రైతులు విలవిల్లాడగా, చంద్రన్న రైతుక్షేత్రం రైతులు మాత్రం ధైర్యంగా ఉన్నారు. తమ పొలాల్లో సుడిదోమ కనిపించిన వెంటనే యాజమాన్య పద్ధతులు పాటించడంతో పంట దోమపోటు నష్టం నుంచి బయటపడింది. అంతేకాదు పంట దిగుబడిలోనూ మెరుగైన ఫలితాలు అందుకున్నారు. జిల్లా అంతటా భారీ వర్షాల వల్ల సగటు దిగుబడి ఎకరాకి 18 బస్తాలు మాత్రమే పండగా, చంద్రన్న క్షేత్రాలలో 25 బస్తాల దిగుబడి వచ్చింది. అద్దె యంత్రాలతోనే పనులు పూర్తిచేయడంతో నికరంగా ఖర్చు తగ్గడంతో పాటు, ఆదాయం పెరిగిందని రైతులు పేర్కొన్నారు. దీనివల్ల 40 శాతం వరకు దిగుబడి ఎక్కువగా వచ్చిందని చంద్రన్న రైతు క్షేత్రం రైతులు ఆనందంగా చెబుతున్నారు.



పంట నూర్పు, ఎగరబోత కార్యక్రమాలకు యంత్రసాయం


అందరికీ అవగాహన కల్పించేందుకే



చంద్రన్న రైతు క్షేత్రాలను ప్రదర్శన క్షేత్రాలుగా చేసి, మిగిలిన రైతులకూ సాగు పద్ధతులు, మెలకువలు, జీవ ఎరువుల వాడకం వంటి అంశాలపై అవగాహన కలిగిస్తున్నాం. ఇచ్ఛాపురంలో కె.కనకరాజు, మద్ది దేవదాసు, దివాకర్‌రెడ్డి, నారాయణ, ధర్మరాజు, రామారావు, పరశురాం, భాస్కరరెడ్డిలు సూచనలు పాటించి, మంచి ప్రయోగాన్ని చేశారు. విపత్తులను తట్టుకునేలా సాగుసాగింది. ఇది ఒకరకంగా ప్రయోగ పరీక్ష.. రైతులంతా ఉత్తీర్ణులై జిల్లాకే ఆదర్శంగా నిలిచారు.

– బి.నర్సింహమూర్తి, వ్యవసాయాధికారి, ఇచ్ఛాపురం


సాహసం చేశా... సత్ఫలితాలు పొందా



వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి చెప్పిన అంశాలు, అన్నదాత పుస్తకంలో పేర్కొన్న విధానాలు, నా అనుభవాన్ని రంగరించి, రసాయనాల జోలికి వెళ్లకుండా అద్భుత దిగుబడి సాధించా. నాకున్న 5 ఎకరాల విస్తీర్ణంలో 1075 రకం సాగు చేశా. కోతల వరకు వాతావరణం అనుకూలించడం, తొలుత వాడిన జింకు తోడ్పడటంతో మంచి పంట పండింది. అయితే భారీ వర్షాల నేపథ్యంలో కొంత పంట దెబ్బతిని ఎకరాకు 25 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చింది. లేకుంటే 29 బస్తాలు వచ్చేవి. సాగునీరు అందుబాటులో లేకున్నా బోరు ద్వారా నీరందించాం. యంత్రాలు కొనుగోలు చేయకున్నా, అద్దె ప్రాతిపదికన వరి కోత, ధాన్యం ఎగరబోత యంత్రాలను తీసుకువచ్చి వినియోగించా.

–మద్ది దేవదాసు, అభ్యుదయ రైతు, తేలుకుంచి

భారీ వర్షాలు లేకుంటే మరింత దిగుబడి



2.40 ఎకరాలలో ఖరీఫ్‌లో చక్కటి వరి దిగుబడి వచ్చింది. మండల వ్యవసాయాధికారులు చెప్పిన మేరకు పంటలు కాపాడుకుంటూ రావడంతో విజయం అందుకున్నా. 1064 రకం వరి విత్తనాలు వేశారు. బాహుదా జలాలు అందుబాటులో లేకపోవడంతో సొంతంగా బోరు వేసుకొని సాగుచేశా. చంద్రన్న రైతుక్షేత్రం కోసం కొత్తరకం వంగడాలతో చేసిన ప్రయోగం ఫలించడంతో ఆనందంగా ఉంది. ఎకరా పనికి ట్రాక్టరుకు రూ.వెయ్యి, వరి కోత యంత్రానికి రూ.2,500 చెల్లించాను. వ్యవసాయ శాఖ చెప్పినట్లు ఎరువులు వేశా. ఎకరాకు 27 బస్తాలు దిగుబడి రావడం విశేషం. ఇదే ఉత్సాహంతో రబీలో 1010 రకం వరిని సాగు చేసేందుకు సమాయత్తమవుతున్నాం.

–కె.కనకరాజు, ఆదర్శ రైతు, ఇచ్ఛాపురం

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం


కవిటిలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కవిటి, న్యూస్‌టుడే : మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని బుధవారం కవిటి మండలంలో ఘనంగా నిర్వహించారు. కవిటి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక, పాఠశాలల్లో, మాణిక్యపురం జడ్పీఉన్నత, బొరివంక ప్రాథమికపాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు సత్యన్నారాయణ, ఎం.బెనర్జి, ఆర్.గోవిందరావు, పి.విజయలక్ష్మిలు మహిళా ఉపాధ్యాయులను సన్మానించి సావిత్రి జ్యోతిరావు పూలే విశేషాలను వివరించారు.

కవిటిగ్రామీణం ,న్యూస్‌టుడే : సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలను బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. రాజపురం, శవసానపుట్టుగ, ఆర్.బెలగాం పాఠశాలల్లో స్థానిక మహిళాఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఎంఈవో ధనుంజయమజ్జి, ప్రధానోధ్యాయులు విశ్వనాథం, లక్ష్మణరావు యూటీఎఫ్ ప్రతినిధులు సురేష్, జుధిష్టి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: అవకాశాలను అందిపుచ్చుకొని, అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించాలని, అందుకు ప్రతీ బాలికను చదివించడం కర్తవ్యమని ఇచ్ఛాపురం జూనియర్ సివిల్‌జడ్జి ఎస్.మణి అన్నారు. బుధవారం జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఇచ్ఛాపురం బాలికోన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం పద్మవల్లి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ఆర్.మోహనరావు, ఎల్.బాబూరావు, సూర్యనారాయణ, ఎస్.మల్లేషు, శ్రీనివాసరావు, అనంతాచార్యులు పాల్గొన్నారు.

సోంపేట, న్యూస్‌టుడే: సమాజ వికాసంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర ప్రధానమైందని, సావిత్రీబాయిపూలేను ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకుసాగాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోంపేట మండలంలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం జరిగింది.

★ సోంపేట సీబీయం-1 పాఠశాలలో మూల వీరన్న ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. జింకిభద్రలో ప్రధానోపాధ్యాయుడు బి.వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పద్మావతి, నీలిమలను ఉపాధ్యాయులు మాధవరావు, గోవిందరావు, ఢిల్లీరావు, శిరీషలతో పాటు ఎస్.ఎం.సి.ఛైర్మన్ కె.విశ్వేశ్వరరావు, ఇతరులు సన్మానించారు.

★ బారువకొత్తూరు ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బి.పుణ్యవతిని ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. తాళ్లభద్ర ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. బట్టిగళ్లూరు, నడుమూరు పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంఉపాధ్యాయులునిర్వహించారు.

★ బారువ గాంధీపేట ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులను సన్మానించి సావిత్రిభాయిపూలే నిర్వహించిన పాత్రను వివరించారు. రుషికుద్ద, ఇసకలపాలెం, రామయ్యపట్నం, గొల్లగండి, పాలవలస, కర్తలిపాలెం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి.

మహిళలకు ఆటల పోటీలు

బారువ (సోంపేట), న్యూస్‌టుడే: బారువ మేజర్ పంచాయతీలో జన్మభూమి బృందం నిర్వహించిన క్రీడల పోటీలు ఉల్లాసంగా సాగాయి. మహిళలు కబడ్డీ, ఖోఖో, మ్యూజికల్ ఛైర్, ఇతర పోటీలలో పాల్గొని ఆనందోత్సాహాలతో గడిపారు. అనంతరం విజేతలకు ప్రత్యేక అధికారి చేతులమీదుగా బహుమతులు అందజేశారు.


మ్యూజికల్ ఛైర్ ఆడుతున్న మహిళలు

మూలాల శోధన.. తీర్చాలి వేదన

- డయాలసిస్ రోగుల వరకే ఉపశమనం
- ఇతర బాధితులకు అందని ప్రయోజనం
- కిడ్నీ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వినతి


సోంపేట డయాలసిస్ కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులు

న్యూస్‌టుడే– సోంపేట

ప్రపంచంలోనే కిడ్నీ రోగులు ఎక్కువగా ఉన్న నాలుగో ప్రాంతంగా గుర్తింపుపొందిన సిక్కోలు ఉద్దానం విషయంలో ప్రభుత్వ స్పందన ఉపశమనం మేరకే పరిమితం కావడంపై కిడ్నీ వ్యాధిగ్రస్థులు పెదవివిరుస్తున్నారు. గతేడాది జనవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సోంపేట సామాజిక ఆసుపత్రిలో కిడ్నీ రోగులతో వైద్య ఆరోగ్యశాఖామంత్రి కామినేని శ్రీనివాసరావు, ఉన్నతాధికారులు ప్రత్యేక సదస్సు నిర్వహించి ఎట్టకేలకు చర్యలకు శ్రీకారం చుట్టారు. అయితే వ్యాధి తీవ్రతకు తగ్గట్టు స్పందన కనిపించకపోవడంతో కొత్త రోగుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నారు. ఇక్కడ ఉన్న తీవ్రత నేపథ్యానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం లేదన్న భావన ఉద్దానం బాధితుల్లో ఉంది.

డయాలసిస్ చర్యలతోనే సరి..

ఉద్దానం కిడ్నీ రోగుల పరంగా డయాలసిస్ చికిత్సకు చర్యలు తీసుకోవడంతో బాధిత రోగులకు అన్నివిధాలా ప్రయోజనం చేకూరుతుంది. జిల్లాలో సోంపేట, పలాస, టెక్కలి, పాలకొండ, శ్రీకాకుళంలలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేయడంతో 300 మంది వరకు రోగులు ఇక్కడ డయాలసిస్ సేవలు పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డయాలసిస్ నిర్వహించుకున్న వారికి మాత్రమే రూ.2వేలు పింఛన్ సదుపాయం అందిస్తున్నారు. గతేడాది ఉగాది నుంచి ఉద్దాన ప్రాంతానికి శుద్ధజలం అందిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ నెరవేర్చకపోవడంతో ప్రాథమిక అంశంగా భావిస్తున్న నీటి సమస్య పరిష్కరించేందుకు చొరవ చూపలేకపోయారు. ఉద్దానం ఏడు మండలాల పరిధిలో 6.5 లక్షల మంది ప్రజల్లో పరీక్ష చేయించుకున్న ఆరోవంతులో 13వేల మందికి పైగా రోగులు వెలుగులోకి రావడంతో తీవ్రతను గమనించిన వైద్య నిపుణులు, సామాజికవేత్తలు ఆందోళన చెందారు. కొత్త రోగుల్లో 8 వేల మంది వరకు 3, 4, 5 స్టేజిల్లో ఉన్నారు. వీరందరికీ పింఛన్లు అందిస్తామన్న హామీ కూడా అమలుకి నోచుకోలేదు. ముఖ్యంగా వ్యాధి విస్తరణకు అడ్డుకట్ట వేసేందుకు తీసుకొనే చర్యలు శూన్యమని చెప్పవచ్చు.

ఏదీ కార్యాచరణ

ఉద్దానం నుంచి తీరప్రాంతం, మైదానం, చివరకు గిరిజన ప్రాంతాలకు సైతం విస్తరిస్తున్న కిడ్నీవ్యాధి మూలాలు తెలుసుకునేందుకు ఇప్పటివరకు కార్యాచరణ రూపుదిద్దుకోలేదు. జాతీయ, అంతర్జాతీయ నిపుణులు వచ్చి నామమాత్ర పరీక్షలతో సరిపెట్టారే తప్ప పూర్తిస్థాయి పరిశోధనకు చర్యలు తీసుకోవడం లేదు. కిడ్నీ వ్యాధుల తీవ్రతను ఆసరాగా చేసుకొని కొన్నిసంస్థలు ఉద్దానం ప్రాంతాన్ని ప్రయోగశాలగా మార్చుకొంటూ ఎవరికి ఇష్టమొచ్చిన కారణాలు వారు తెలియజేస్తుండడంతో సామాజిక పరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పరిశోధన కేంద్రం ఏర్పాటుతో పాటు కొత్త వ్యక్తులు వ్యాధి బారినపడకుండా తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకశ్రద్ధ చూపాలని వైద్యనిపుణులు, సామాజికవేత్తలు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉద్దానం ప్రాంతంలో పూర్తిస్థాయిలో కిడ్నీవ్యాధిగ్రస్థులకు వైద్యసేవలు, డయాలసిస్, ఇతర చికిత్సల నిర్వహణకు అనుగుణంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుచేయాలని సూచిస్తున్నారు. ఇప్పటికే 167 గ్రామాల్లో కిడ్నీ వ్యాధి అత్యధిక తీవ్రంగా ఉన్న అంశాన్ని పరిగణలోకి తీసుకొని మూలాల శోధన కోసం యుద్ధప్రాతిపదిక చర్యలు చేపట్టాలని ఉద్దానం ప్రజలు కోరుతున్నారు.



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు, శ్రీచక్రపురం నిర్వాహకులు, తదితరులు

మహాయాగానికి రావాలని రాష్ట్రపతికి ఆహ్వానం

అరసవల్లి, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం కుంచాల కూర్మయ్యపేటలోని శ్రీచక్రపురంలో వచ్చేనెల 5వ తేదీ నుంచి జరపనున్న మహా యాగానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. బుధవారం దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో శ్రీచక్రపురం యాగ కమిటీ సభ్యులు రాష్ట్రపతిని కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేశారు. రాష్ట్రపతిని శ్రీచక్రపురం ఆలయ పీఠాధిపతులు భాల భాస్కరశర్మ శాలువాతో సత్కరించారు. యాగానికి రావాలని ఎంపీ రామ్మోహన్‌నాయుడు కోరడంతో తప్పక వస్తానని రాష్ట్రపతి చెప్పినట్లు నిర్వాహకులు తెలిపారు. కేంద్ర రక్షణశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర పౌరవిమానయాన మంత్రి అశోక్‌గజపతిరాజు, పలువురు మంత్రులను కలిసి ఆహ్వాన పత్రాలను అందించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జి.తులసీరావు, దుప్పల వెంకటరావు, గురుగుబెల్లి లోకనాథం, గీతా శ్రీకాంత్, జయరాం, పైడి చందు పాల్గొన్నారు.

గుండెల్లో గుబులు

(మొదటిపేజీ తరువాయి) కదులుతుందని...పర్యవసానంగా జిల్లాలోని ఇతర క్వారీలకు దాని సెగ అంటుతుందనే చర్చ కూడా సాగుతోంది.

భిన్నమైన పరిస్థితులు

రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో జరుగుతున్న దాడుల వెనుక పరిస్థితులను పరిశీలిస్తే భిన్నమైన అంశాలు తెలుస్తున్నాయి. అనుమతుల్లేని ప్రాంతాల్లో క్వారీలు నిర్వహించడం, అనుమతులిచ్చిన ప్రాంతంలో కన్నా ఎక్కువ విస్తీర్ణంలో క్వారీలు నిర్వహించడం, ఎటువంటి అనుమతుల్లేకుండా రవాణా సాగించడం వంటివి ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా గుర్తించినట్లు సమాచారం. జిల్లాలో లీజుల సంఖ్య గణనీయంగా ఉన్నా.. .ప్రస్తుతం నడుస్తున్న క్వారీల సంఖ్య తక్కువగానే ఉంది. టెక్కలి సహాయసంచాలకుల కార్యాలయంలో 150 లీజుల పరిధిలో 500 హెక్టార్లలో క్వారీల నిర్వహణకు ప్రభుత్వ అనుమతులున్నా 30 లీజుల్లో మాత్రమే క్వారీలు నిర్వహిస్తున్నాయి. 2016, డిసెంబరు నాటికి 65 వేల క్యూబిక్‌మీటర్లు ఎగుమతికాగా, 2017 డిసెంబరునాటికి 77వేల క్యూబిక్‌మీటర్లకు అనుమతులు తీసుకున్నారు. అదే విధంగా 2016లో అక్రమ రవాణాను గుర్తించడం ద్వారా రూ.48లక్షలు అపరాధరుసుం విధించగా, ఈఏడాది అది కేవలం రూ.17లక్షలకే పరిమితం కావటం గమనార్హం.

● అయితే క్వారీల నిర్వహణలో హద్దులకు సంబంధించిన సమస్యలు, విస్తీర్ణానికి సంబంధించిన వివాదాలు చాలాచోట్ల ఉన్నాయి. 2017లో టెక్కలి మండలంలో రెండు క్వారీలకు సంబంధించిన వివాదంపై పలుమార్లు విజిలెన్స్ అధికారులు విచారణ చేశారు. అటవీ, రెవెన్యూ, భూగర్భగనులశాఖ ఉన్నతాధికారులు సైతం పరిశీలనకు వెళ్లారు. దశాబ్దాలకాలంగా వివాదాలు పరిష్కారం కాకుండా నలుగుతుండటంతో సమస్యలు జఠిలమవుతున్నాయి.

అనుమతులపైనే వివాదం

జిల్లాలో నిర్వహిస్తున్న క్వారీలకు సంబంధించి అనుమతులపై పలు అనుమానాలున్నాయి. 2016 చివర్లో పర్యావరణ అనుమతుల్లేవని క్వారీలన్నీ మూసివేసే పరిస్థితి నెలకొంది. దీనికి సంబంధించి న్యాయస్థానాలు సైతం ప్రతికూల తీర్పు ఇవ్వడంతో దీని నుంచి ఉపసమనం పొందేందుకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో క్వారీల యజమానులు గట్టి ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఎటువంటి ఉపశమనం ఇంతవరకు లభించలేదు. జిల్లాలో నిర్వహిస్తున్న క్వారీలకు సంబంధించి పేలుళ్లకు అనుమతులు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. అనుమతులు లేనప్పటికీ కొన్ని చోట్ల యథేచ్ఛగా పేలుళ్లు జరుగుతున్నాయి. మరోవైపు మైన్స్ ప్లానింగ్ అమలులో కూడా జిల్లాలో క్వారీలు బాగా వెనుకబడి ఉన్నాయన్న నివేదికలున్నాయి. నిబంధనల అమలులో మైన్స్ సేఫ్టీ మొదలుకొని మైన్స్ ప్లానింగ్ వరకు, పేలుళ్లు మొదలుకొని పర్యావరణ అనుమతులవరకు అన్నిచోట్ల ఎటువంటి స్పష్టత లేకపోయినా క్వారీలు యథేచ్ఛగా పనులను కొనసాగిస్తున్నాయి. ఏటా జిల్లా నుంచి లక్ష క్యూబిక్‌మీటర్లకు పైగా అనుమతులతో ఎగుమతి అవుతుంటే ఆపై జిల్లాలో ఏర్పడిన పాలిషింగ్ యూనిట్లలో అనుమతుల్లేకుండా 30వేల నుంచి 50వేల క్యూబిక్ మీటర్ల వరకు అక్రమ రవాణా సాగిస్తూ వ్యవహారాలు నడుపుతున్నారనే విమర్శలున్నాయి. వీటిపై భూగర్భ గనులశాఖ ప్రత్యేకదృష్టి సారించినప్పటికీ పసిగట్టలేకపోతుండటం గమనార్హం. సిబ్బంది తక్కువగా ఉండటం, ఉన్న సిబ్బందిలో కొందరు చేతివాటం ప్రదర్శిస్తుండటం వల్లే అక్రమ రవాణా నిలువరించలేకపోతున్నారనే ఆరోపణలూ ఉన్నాయి.

ఏం జరుగుతుందో..

ఇంతవరకు జిల్లాలో గ్రానైట్ క్వారీలపై అనుమతులకు సంబంధించి మూకుమ్మడి దాడులు జరగలేదు. అయితే ప్రస్తుతం ఇతర జిల్లాల్లో జరుగుతున్న దాడుల నేపథ్యంలో జిల్లాలో ఏం జరుగుతుందోనన్న ఆందోళన మాత్రం నెలకొంది. ఏం జరిగినా ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న గ్రానైట్‌పరిశ్రమ మనుగడ కొనసాగించడం కష్టమవుతుందని పరిశ్రమవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు సాధించాలనే ఆతృత మాత్రం ఎక్కడా కనిపించడంలేదు. ఈ విషయంపై టెక్కలి భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్వీ రమణరావును సంప్రదించగా క్వారీల అక్రమ నిర్వహణకు సంబంధించి జిల్లాలో అటువంటి పరిస్థితుల్లేవన్నారు. అక్రమ రవాణాను అరికట్టడంలో గట్టిగా పనిచేస్తున్నామన్నారు. పర్యావరణ అనుమతులు, పేలుళ్ల అనుమతులకు సంబంధించి ఉన్నతస్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని, ఇప్పటికే వాటికి సంబంధించిన నివేదికలు ఉన్నతాధికారులకు నివేదించామని చెప్పారు.

లక్ష ఎకరాలు ఎదురుచూస్తున్నాయ్!

(మొదటిపేజీ తరువాయి) ఆరు నెలల్లో డీపీఆర్‌ను పూర్తి చేసి టెండర్ల దశకు తీసుకెళ్లేందుకు సీఎం హామీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

● ఉద్దానం అంటేనే కోనసీమను తలపిస్తుంది. ఆకాశంలో హరితవనంలా కొబ్బరి విస్తరించింది. ఈ ప్రాంతంతో పాటు జిల్లా వ్యాప్తంగా 54 వేల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. కానీ, దళారుల చేతుల్లోనే ధర నిర్ణయమవుతోంది. ఒక్కోసారి కనీస ధరకు దిగజార్చి రైతులను అయోమయానికి గురిచేస్తున్న పరిస్థితులూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొబ్బరి ఆధార పరిశ్రమను (కోకోనట్ పార్కు)ను నెలకొల్పాలని రైతులు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. కొబ్బరి నుంచి నూనె, పాలు, నీళ్లు, కొబ్బరి, దానిపై ఉండే ఎర్రటి పొర సహా మొత్తం 132 ఉప ఉత్పత్తులు సాధించొచ్చు. ప్రస్తుతం లావేరు మండలంలో ప్రయివేటు రంగంలో నెలకొల్పిన ఇలాంటి పరిశ్రమను ఇచ్ఛాపురంలో ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలన్న స్థానికుల కోరికపై ముఖ్యమంత్రి చంద్రబాబానాయుడు స్పందించే అవకాశాలు ఉన్నాయి.

● ఉద్దానంలో మూత్రపిండాల వ్యాధిని అరికట్టేందుకు స్థానికంగా కేంద్రం చేత పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయించే విషయంపైనా సీఎం భరోసా ఇచ్చినా.. ఇప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఏమాత్రం కార్యాచరణ సాగడం లేదు. వచ్చే ఎన్నికల్లోపు దీనికి పరిష్కారం చూపకపోతే ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదాన్ని ప్రజాప్రతినిధులు ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు కిడ్నీ బాధితులకు ఉచిత మందుల పంపిణీకి ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి పంపించారు. ఉత్తర్వులు కోసం ఆరు నెలలుగా ఎదురు చూస్తూనే ఉన్నారు. సత్వరమే ఉత్తర్వుల మంజూరుకు హామీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

● భావనపాడు ఓడ రేవు నిర్మాణంలో కీలక అంశాలనూ ఇక్కడ ప్రస్తావించనున్నట్లు సమాచారం. కృష్ణా జిల్లా నూజివీడులో సాగుతున్న శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ తరగతులు కూడా జిల్లాలోనే నిర్వహించే అంశంపై స్పష్టత ఇచ్చే అంశమూ కీలకమే.

మత్స్యకారులపై ప్రత్యేక దృష్టి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పర్యటనలో భాగంగా మత్స్యకారులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించే అవకాశాలున్నాయి. జిల్లాలో 192కి.మీ తీరం వెంబడి మత్స్యకారులు అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ క్రమంలోనే మత్స్యకార సమస్యలపై పలు హామీలు ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రధానంగా శీతల గిడ్డంగులు అందుబాటులో లేవు. దళారులు అయిన కాడికి వేట కార్మికులను దోచుకుంటున్నారు. గిడ్డంగులు ఉంటే..అందులో చేపలను నిల్వ చేసుకుని మంచి ధరకు విక్రయించుకునే వెసులుబాటు ఉంటుంది. భారీగా గిడ్డంగులను నెలకొల్పేందుకు, కొవ్వాడలో నిర్వాసితులు కానున్న మత్స్యకారులకు స్థానికంగా చేపల రేవు నిర్మాణానికి హామీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

నివేదికలతో సిద్ధం

తోటపల్లి పాత బ్యారేజీ ఆయకట్టు ఆధునికీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇటీవల వీరఘట్టం మండలం తెట్టంగి వచ్చినప్పుడు చంద్రబాబే చొరవ చూపి. . రూ.124 కోట్లతో రూపొందించిన ప్రణాళికను తిరిగి రూ.260 కోట్లకు పెంపుదల చేయించి ఒకేసారి ఆధునికీకరణను పూర్తి చేయాలని సంకల్పించారు. ప్రభుత్వం నుంచి పాలనాపరమైన ఆమోదం రావాల్సి ఉంది. వంశధార ఎడమ కాలువ ఆధునికీకరణకు రూ.529కోట్లతో రూపొందించిన ప్రాజెక్టుకు కూడా ఇప్పటికీ మోక్షం లభించడం లేదు. నారాయణపురం ఆనకట్టకు రూ.133కోట్లతో అంచనాలు రూపొందించినా జైకా నుంచి రుణాన్ని పొందేందుకు అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు భూ ఉపరితల జలాలను అందించేందుకు వీలుగా రూ.1,783కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టును రూపొందించి కలెక్టర్ ధనంజయరెడ్డి ప్రభుత్వానికి పంపించారు. పర్యాటక రంగంగా జిల్లాను తీర్చి దిద్దేందుకు జగతిమెట్టు టూరిజం అభివృద్ధికి రూ.25కోట్లు, శిల్పారామానికి రూ.6కోట్లు ఇప్పటికే అడిగారు. జిల్లాలో తొమ్మిది చిన్న నీటి ప్రాజెక్టులకు రూ.50కోట్లను ఇవ్వాల్సిందిగా కోరారు. పోర్టు కళింగపట్నంలో రూ.200కోట్లతో రిసార్ట్సుతో పాటు కేంద్రప్రభుత్వ సహకారంతో విహార రేవు నిర్మాణానాకి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇవన్నీ సాకారమయ్యేలా కలెక్టర్ ధనంజయరెడ్డి ముఖ్యమంత్రికి నివేదించేందుకు సన్నద్ధమయ్యారు.

రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

సీతంపేట, న్యూస్‌టుడే: బోయ, వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చుతున్నట్లు శాసనసభ, మండలిలో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండు చేస్తూ ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సీతంపేట ఐటీడీఏ ముఖద్వారం వద్ద బుధవారం రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఆదివాసీ సంఘాల నాయకులు, దోనుబాయి పంచాయతీకి చెందిన గిరిజనులు మొదటి రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా విరమించే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు. బోయ, వాల్మీకిలను ఎస్టీలో చేర్చితే గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. మరికొన్ని కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే ఆలోచనను పూర్తిగా విరమించాలన్నారు. ఈకార్యక్రమంలో లక్ష్మి, నిమ్మక కాంతారావు, ఎస్.పి.పెంటయ్య, ఇమరక ప్రసాద్, పాలక పురుషోత్తం, రామస్వామి, పి.కుమార్, పి.సాంబయ్య, ఎన్.రాజారావు, ఎన్.కాంతారావు, ఎం.రామారావు, లక్ష్మణరావు, గంగాధర్, ఆదినారాయణ, ఎస్.చంద్రశేఖర్, సర్పంచిలు సాయికుమార్, గోపాలు, రాము, ఇతర నాయకులు ఎస్.భాస్కరరావు, సోమయ్య, మంగయ్య, సుమిత్రారావు, మహేష్, గణేష్, కృష్ణ, ఎంపీటీసీ బాపన్న పాల్గొన్నారు.



సీతంపేట ఐటీడీఏ వద్ద రిలే నిరాహార దీక్షలో కూర్చున్న గిరిజన నాయకులు, గిరిజనులు



మేడెక్కిన 'సంకేతం'

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మన్యంలో సంకేతాలు అందకపోవడంతో పింఛన్‌దారులు, రేషన్ సరకులు పొందే గిరిజనులు పడుతున్న కష్టాలకు **ఈ చిత్రమే** సాక్ష్యం. మండలంలోని కె.గుమ్మడ జీసీసీ డిపో వద్ద సంకేతాలు అందకపోవడంతో ప్రతి నెలా ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉన్న మహాసింగి గూడ వద్దకు వెళ్లి ఈ- పోస్ యంత్రంలో వేలిముద్రలు వేయించేవారు. ఈసారి గ్రామంలోనే సంకేతం అందవచ్చనే ఆశతో ఇదిగో ఇలా మేడపైకి ఎక్కి ఈపోస్ మిషన్‌లో వేలిముద్రలు వేయించేందుకు చర్యలు చేపట్టారు. సరిగ్గా సంకేతాలు అందకపోవడంతో చాలా సేపు మేడపైనే వేచి ఉండాల్సి వచ్చింది. తూనిక యంత్రం, బరువు గల వస్తువులు ఉంచి ఈపోస్‌లో నమోదు చేయించిన తర్వాత డిపోలో సరకులు ఇచ్చేలా చర్యలు చేపట్టారు. పులిపుట్టి పంచాయతీ పరిధిలోని కార్డుదారులు ప్రతి నెలా ఇదే విధంగా అగచాట్లకు గురౌతున్నారు.

పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్ (విజయవాడ) న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ● **తిరుపతి - విశాఖపట్నం - తిరుపతి (ఏసీ ప్రత్యేక రైలు)** రైలు నెంబరు 07487 ఏసీ ప్రత్యేక రైలు ఈ నెల 7, 14, 21, 28 ఫిబ్రవరి 4, 11, 18, 25 తేదీల్లో తిరుపతిలో రాత్రి 10.30కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.45కి విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07488 నెంబరుతో ఈ నెల 8, 15, 22, 29 ఫిబ్రవరి 5, 12, 19, 26 తేదీల్లో విశాఖపట్నంలో రాత్రి 7.20కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.10కి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది. ● **కాచిగూడ - విశాఖపట్నం** రైలు నెంబరు 07016 ప్రత్యేక రైలు ఈ నెల 6, 13, 20, 27 తేదీల్లో కాచిగూడలో సాయంత్రం 6.45కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.50కి విశాఖపట్నం చేరుకోనుంది. ఈ రైలు మల్కాజిగిరి, చల్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది.

● **విశాఖపట్నం - తిరుపతి** రైలు నెంబరు 07479 ప్రత్యేక రైలు విశాఖపట్నంలో ఫిబ్రవరి 7, 14, 21, 28వ తేదీల్లో రాత్రి 7.05కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.25కి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగనుంది. ● **హైదరాబాద్ - విశాఖపట్నం - హైదరాబాద్** రైలు నెంబరు 07148 ప్రత్యేక రైలు ఈ నెల 10, 12 తేదీల్లో హైదరాబాద్‌లో సాయంత్రం 5.45కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8.15కి విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07147 నెంబరుతో ఈ నెల 11, 13 తేదీల్లో విశాఖపట్నంలో సాయంత్రం 6.50కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.45కి హైదరాబాద్ చేరుకోనుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్ స్టేషన్లలో ఆగుతుంది.

ఆమదాలవలస

అగ్నిప్రమాద బాధితులకు సహాయం

బురిడికంచరాం(పొందూరు), న్యూస్‌టుడే: మండలంలోని బురిడికంచరాం గ్రామంలో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల సహాయం అందించారు. అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు చీర, ధోవతి అందించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యుడు వండాన మురళీ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బురిడికంచరాంలో రెండు పూరిళ్లు దగ్ధం

బురిడికంచరాం(పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని బురిడికంచరాం గ్రామంలో బుధవారం ఉదయం సంభవించిన అగ్నిప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన పెద్దపాటి ఈశ్వరరావు, వండాన సెంచులుకు చెందిన పూరిళ్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. అగ్నిప్రమాదం ఏ విధంగా సంభవించిందో తెలియడం లేదని, ఒక్కసారిగా మంటలు చెలరేగి పక్క పక్కనే ఉన్న రెండు పూరిళ్లు కాలిపోయాయని అన్నారు. సెంచులు ఇంటిలో టిఫిన్ కొట్టు నడుపుతుండటంతో అందులో ఉన్న గ్యాస్ సిలిండర్‌కు మంటలు అంటుకొని పేలడంతో ఆర్పేందుకు స్థానికులు భయపడ్డారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో బాధితులకు చెందిన నగదు, బంగారంతో పాటు, పలు విలువైన పత్రాలు, కార్డులు కాలిపోయాయి. నష్టం విలువ తెలియాల్సి ఉంది.

నేటి నుంచి సింధువాడలో జాతీయ సేవా పథకం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మండలంలోని సింధువాడలో ఈ నెల 4 నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్శిటీ ఎచ్చెర్ల వారి సౌజన్యంతో స్థానిక సర్పంచి గోవింద వెంకటశివానందమూర్తి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ పీవో డి.రామ్‌ప్రసాద్ తెలిపారు. 4న కార్యక్రమం ప్రారంభం, 5న గ్రామ సభల నిర్వహణ పౌరుల బాధ్యత, 6న యోగావిద్య, మానవతా విలువలు, 7న శాంతి భద్రతలు-మైత్రీ సంఘాల పాత్ర, ఆత్మహత్యలు, ర్యాగింగ్ చట్ట పరమైన చర్యలు 8న సమాచార హక్కు చట్టం 2005 ఆవశ్యకత, 9న పశువుల పెంపకంలో జాగ్రత్తలు, పశువైద్య శిబిరం, 10న కార్యక్రమం ముగింపు జరుగుతుందన్నారు.

ఆత్మస్థైర్యం కలిగి ఉండాలి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్క మనిషిలో ఆత్మస్థైర్యం ఉంటే ఎంతటి పనినైనా సాధించవచ్చునని హైదరాబాద్ నుంచి వచ్చిన సైకాలజిస్టు సీహెచ్.బాలకృష్ణ అన్నారు. బుధవారం వెన్నెలవలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆత్మస్థైర్యం, దృఢ సంకల్పంపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు దుప్పట్లు పంపిణీ

బురిడికంచరాం(పొందూరు), న్యూస్‌టుడే: మండలంలోని బురిడికంచరాం గ్రామ అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు శ్రీకాకుళం వికాస్ స్కూలు వారు బుధవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వండాన సత్యం, జన్మభూమి కమిటీ సభ్యుడు ఇప్పిలి సూరయ్య, వికాస్ స్కూలు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి సర్కారు కృషి

సరుబుజ్జిలి,న్యూస్‌టుడే: క్రైస్తవుల సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రాష్ట్ర తెదేపా క్రిస్టియన్ సెల్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డి.బోస్‌బాబు అన్నారు. బుధవారం సరుబుజ్జిలి పెంతుకోస్తు చర్చిలో ఆమదాలవలస నియోజకవర్గం పాస్టర్ల క్రైస్తవ సంక్షేమ సంఘం సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి సామ్యేల్ అరుణ్‌కుమార్, నాలుగు మండలాల పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో అదనపు భవనాలకు నిధులు మంజూరు

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలో కేజీబీవీ, పాలవలస ఉన్నత పాఠశాలలకు అవసరమైన అదనపు గదుల నిర్మాణాలకు గాను ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఏపీఈడబ్ల్యూఐడీసీ డీఈఈ కె.ఎస్.రంగనాధ అన్నారు. కేజీబీవీలో రెండు గదుల నిర్మాణానికి రూ.20.88 లక్షలు, పాలవలస ఉన్నత పాఠశాలలో మూడు గదులు నిర్మాణానికి రూ.31.32 లక్షల నిధులను మంజూరు చేసిటనుల, ఆ నిధులతో మార్చి లోగా నిర్మాణాతను పూర్తిచేయనున్నట్లు తెలిపారు. ఏఈ ఎస్.గణపతిరావు, విద్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్కడ వృథా.. ఇక్కడ శిథిలం



పాలవలసలో బాగున్న ప్రాథమిక పాఠశాల భవనం



పాలవలసకాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్న శిథిలావస్థకు చేరుకున్న భవనం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మండలంలోని పాలవలస గ్రామానికి సంబంధించిన అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరుకున్న భవనంలో నడుపుతున్నారు. ఈ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషలైజేన్‌లో ఈపాఠశాలను మూసివేశారు. దీంతో కొత్తగా ఉన్న ఈ భవనం వృథాగా పడి ఉంది. కాని అంగన్‌వాడీ కేంద్రాన్ని బాగున్న పాఠశాల భవనంలో నడపకుండా శిథిలావస్థకు చేరుకున్న భవనంలో నడుపుతున్నారు. ఈ భవనం గోడలు బీటలు వారడమే కాకుండా కింద గచ్చులు ఊడిపోయి దర్శనమిస్తున్నాయి. కనీసం చిన్నారులు గదిలో పడుకొని నిద్రించడానికి వీలు లేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు పైన శ్లాబు పెచ్చులూడి పడిపోతుండడంతో పిల్లలు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ గ్రామంలో నూతన అంగన్‌వాడీ కేంద్రం భవనం నిర్మించేందుకు నిదులు మంజూరయ్యాయి. నూతన భవనం నిర్మించడంలో ఎందుకు నిరలక్ష్యం చేస్తున్నారని స్థానిక సర్పంచి కరణం సుభాషిని వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా గ్రామంలో మూసివేసిన పాఠశాల భవనంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించుకోమని సూపర్‌వైజర్ రత్నాంజలికి చెప్పాం. భవనం సిద్ధంగా ఉన్నప్పుడు ప్రభుత్వం ఇచ్చే నిధులను ఎందుకు వృథా చేయాలనే ఉద్దేశంతో నూతన అంగన్‌వాడీ కేంద్రం భవనం నిర్మించలేదు.

వ్యవసాయ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ కూన రవికుమార్



రైస్ మిల్లర్ల అసోషియేషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కూన రవికుమార్

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం ఆమదాలవలస పట్టణంలో నియోజకవర్గ రైస్ మిల్లర్ల అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనయ మాట్లాడుతూ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ముందుగా వేర్‌హౌస్ గోదాంలను పరిశీంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఆర్.వెంకటేశ్వర్లు, జిల్లా రైస్ మిల్లర్ల అధ్యక్షులు బోయిన రమేశ్, సువ్వారి అనిల్‌కుమార్, వైశ్యరాజు హరి, తమ్మినేని శ్రీను,పేడాడ రమణ మూర్తితో పాటు మిల్లర్లు, రైతులు పాల్గొన్నారు.

బాధితులకు రెడ్‌క్రాస్ చేయూత

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని టీడీఆర్‌రాజుపేటలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు బోడవరపు అప్పలనాయుడు, గొర్లె కళావతి కుటుంబాలను బుధవారం కూన ప్రమీల, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పరామర్శించారు. రెడ్‌క్రాస్ ద్వారా దుస్తులను, ఒకొక్క కుటుంబానికి పది కిలోల బియ్యాన్ని అందించారు.



క్లబ్ సభ్యుల ఎన్నికను నిర్వహిస్తు న్న దృశ్యం

ఎలియన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆవిష్కరణ

పొందూరు, న్యూస్‌టుడే: పొందూరులో ఎలియన్స్ ఇంటర్నేషనల్ క్లబ్‌ను బుధవారం నూతనంగా ఆవిష్కరించారు. ఎలియన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ కార్యవర్గం క్లబ్ వ్యవస్థాపకులు తిరుపతిరాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవమైంది. క్లబ్ అధ్యక్షునిగా జామి అనీల్, కార్యదర్శిగా జి.కార్తీక్, ట్రెజరర్ జి.ప్రదీప్, పిఆర్‌వో కె.శాంతారాం, అనకాపల్లి అక్కలనాయుడు, 15 మంది సభ్యులు క్లబ్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎలియన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ పి.శాంతమ్మ, డాక్టర్ వి.విజయకుమార్, ఎం.వి.రావు, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

బూర్జ: మండలంలోని టీడీఆర్‌రాజుపేటలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు చోడవరపు అప్పలనాయుడు, గొర్లె కళావతి కుటుంబాలను బుధవారం వైకాపా రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, మండల నాయకులు పరామర్శించి వారికి వంట పాత్రలు, దుస్తులను అందించారు. మండల నాయకులు కె.గోవిందరావు,యువనాయకులు జి.రాంబాబు, వి.గోవిందరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.ఈశ్వరరావు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఏపీసీపీఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు గురుగుబెల్లి భాస్కరరావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని కొత్తవలస గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పంచాది రాధకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులునరేష్,హోంకార్,ఈశ్వర్‌తో పాటు సీపీఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు నివాళి



తాడివలస: ఉపాధ్యాయిని పైడి సరస్వతిని సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

బాణాం(పొందూరు), న్యూస్‌టుడే: మండలంలోని బాణాం గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ చక్రవర్తి, ఏవో మొదలవలస రేణుకాసాయి, ఈవోపీఆర్‌డీ సత్యనారాయణమూర్తి, ఆర్ఐ కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయుడు సాకేటి నాగరాజు, సర్పంచి రవి, మాజీ సర్పంచి రమణ, తదితరులు పాల్గొన్నారు.

తాడివలసలో...

తాడివలస(పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని తాడివలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు లఖినేని హేమనాచార్యులు ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న ఏకైక మహిళా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుని పైడి సరస్వతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పైడి వెంకటరావు, గోపాలం, గోవిందరావు, వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

మలకాం(పొందూరు), న్యూస్‌టుడే: మండలంలోని మలకాం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయురాలు ముడుగుల రోజాను ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొగదాల రమణారావు, జి.మురళీమోహనరావు, ఎల్.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం

లోలుగు(పొందూరు), న్యూస్‌టుడే: మండలంలోని లోలుగు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులు, ఉద్యోగులను బుధవారం సత్కరించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎచ్చెన గోపాలరావు వీరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.లక్ష్మణరావు, ఉపాధ్యాయులు పి.నర్సింగరావు, నర్సింహమూర్తి, జగదీశ్, నాగేశ్వరరావు, మురళీ, తదితరులు పాల్గొన్నారు.



లోలుగు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులను సత్కరిస్తు న్న దృశ్యం



పొందూరు మండలం మలకాం పాఠశాలలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

ఆమదాలవలస

విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

బూర్జ, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగడం వల్లనే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఒవీపేట ఏపీ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ డేనియల్ అన్నారు. బుధవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సమావేశం నిర్వహించారు.

ప్రత్యేక సేవా శిబిరం ఏర్పాటు

ఉప్పపేట(బూర్జ), న్యూస్‌టుడే: మండలంలోని వావాం పంచాయతీ ఉప్పపేట గ్రామంలో జాతీయ సేవా విభాగంలో భాగంగా సర్పంచి గొర్లి జ్యోతి ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.తిరుపతిరావు అధ్యక్షత వహించి పాల్గొన్న విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ప్రత్యేకతను వివరించారు. ఎన్ఎస్ఎస్ పీవో పి.చిరంజీవి పాల్గొన్నారు.

నేడు నందివాడ జన్మభూమి కార్యక్రమానికి ప్రభుత్వ విప్

పొందూరు, న్యూస్‌టుడే: మండలంలోని నందివాడ గ్రామంలో గురువారం జరగనున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కూన రవికుమార్ హాజరుకానున్నట్లు మండల జన్మభూమి కమిటీ సభ్యులు చిగిలిపల్లి రామ్మోహనరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు విధిగా పాల్గొనాలని కోరారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ప్రభుత్వ విప్ కూన రవికుమార్



దల్లిపేటలో కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కూన రవికుమార్

దల్లిపేట(పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత తెదేపా ప్రభుత్వానికే దక్కుతుందని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. మండలంలోని దల్లిపేట గ్రామంలో బుధవారం తహసీల్దార్ ఎస్.దిలీప్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి-మా ఊరు గ్రామసభలకు పూర్తి సమాచారంతో అధికారులు హాజరుకావాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సామూహిక సీమంతాలలో గర్భిణులను ఆయన దీవించారు. కార్యక్రమంలో రైతులకు రుణమాఫీ పత్రాలను, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. అలాగే వైద్య శిబిరం, పశువైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మెట్ట వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు లోలుగు శ్రీరాములనాయుడు, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, మండల జన్మభూమి కమిటీ సభ్యులు చిగిలిపల్లి రామ్మోహనరావు, గాడు నారాయణరావు, వండాన సత్యం, మండల ఇంజినీర్ శ్రీరాములు, ఏవో రేణుకాసాయి, సీడీపీవో రాధామాధవి, ఏపీఎం మంగమ్మ, వైద్యాధికారి కిషోర్‌కుమార్, కంబావు సూర్యారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ధర్మపురం(పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం ప్రభుత్వం ధ్యేయమని జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు శ్రీరాములనాయుడు అన్నారు. మండలంలోని ధర్మపురం, పిల్లలవలస గ్రామాల్లో బుధవారం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను రేషన్‌కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ అన్నెపు రాము, తెదేపా మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు, ఏపీవో శోభాదేవి, వైద్యాధికారిణి అరుణకుమారి, ఏఈఈలు వీర్రాజు, శివ, పైడితల్లి, ఆయా గ్రామాల జన్మభూమి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బాణాం(పొందూరు), న్యూస్‌టుడే: మండలంలోని బాణాం గ్రామంలో ప్రత్యేక అధికారి మెట్ట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కూన వెంకట సత్యనారాయణ, తహసీల్దార్ దిలీప్ చక్రవర్తి, ఏవో మొదలవలస రేణుకాసాయి, మండల ఇంజినీరింగ్ అధికారి శ్రీరామ్మూర్తి, ఎంఈవో రేగిడి రామ్మోహనరావు, సబ్ ఇంజినీర్ చిగిలిపల్లి శ్యామలరావు, ఈవో పీఆర్డీ సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని జొన్నవలస గ్రామంలో అధికారులు నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం చంద్రన్న సరుకులు, ఉపకార వేతనాలు, చంద్రన్న బీమాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పంచాది రాధ, ఎంపీడీవో అబీబ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఆశాలత, గృహ నిర్మాణశాఖ డీఈ రంగారావు, కనీస వేతన సంఘం రాష్ట్ర డైరెక్టర్ కోట గోవిందరావు, తెదేపా జిల్లా మహిళా అధ్యక్షురాలు మెట్ట సుజాత, తెదేపా మండల అధ్యక్షులు తమ్మినేని చంద్రశేఖర్, సర్పంచి మూకళ్ల రామకృష్ణతో పాటు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించి మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని జన్మభూమి ప్రత్యేక పరిశీలన అధికారి విక్రాంత్ పాటిల్ అన్నారు. బుధవారం మండలంలోని జొన్నవలస గ్రామంలో నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మండల ప్రత్యేకాధికారి పంచాది రాధ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తవలస గ్రామంలో సర్పంచి గురుగుబెల్లి మోహనరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబీబ్, తొగరాం వైద్యాధికారిణి భవ్యలతో పాటు అధికారులు, తెదేపా నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మెట్టక్కివలస(ఆమదాలవలస), న్యూస్‌టుడే: ఆమదాలవలస పట్టణంలోని 22వ వార్డులోని లక్ష్ముడుపేటలో బుధవారం నిర్వహించిన 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం విజయవంతమైందని కౌన్సిలర్ దుంపల చిరంజీవి పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తగిన వేదిక జన్మభూమి-మా ఊరు అని, ప్రజలు సమస్యలపై సంబంధిత అధికారులకు వినతులు ఇస్తే వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ జన్మభూమి కమిటీ అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్, మాజీ కౌన్సిలర్ నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: గ్రామాల్లోని అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి బలివాడ శ్రీహరి అన్నారు. బుధవారం షళంత్రి, కొండవలస, తెలికిపెంట, రొట్టవలస గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా ప్రతిజ్ఞ చేయిస్తూ ప్రభుత్వ చేసిన అభివృద్ధి పనులను ఎంఈవో డి.బాలరాజు చదివి వినిపించారు. తెలికిపెంట పంచాయతీలో అర్హులైన వారికి పింఛన్లు అందలేదని మాజీ సర్పంచి బెవర మల్లేశ్వరరావు అధికారులను నిలదీశారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాల పత్రాలను అందజేశారు. సర్పంచులు కోవిలాపు జలజాక్షి, లోలుగు నీలంనాయుడు, బెవర కృష్ణవేణి, ఎంపీడీవో ఎం.పావని తహసీల్దార్ జేమ్స్ ప్రభాకర్, ఈవోఆర్డీ విజయభాస్కర్, ఆయుర్వేదిక్ వైద్యాధికారిణి బి.మాలతి తదితరులు పాల్గొన్నారు.



ఆమదాలవలస మండలంలోని జొన్నవలసలో చంద్రన్న బీమాను పంపిణీ చేస్తున్న విప్ కూన రవికుమార్, విక్రాంత్ పాటిల్

తోలాపి(పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని తోలాపి గ్రామంలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పి.అప్పలనాయుడు, జన్మభూమి కమిటీ సభ్యులు పొన్నాడ రామారావు, గురుగుబిల్లి త్రినాధమూర్తి, పలువురు రేషన్‌కార్డుదారులు, తదితరులు పాల్గొన్నారు.

తండ్యాం(పొందూరు), న్యూస్‌టుడే: మండలంలోని తండ్యాం గ్రామంలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను జన్మభూమి కమిటీ సభ్యులు కిల్లారి బాస్కరరావు, సకలా నర్సింగరావు పంపిణీ చేశారు. గ్రామంలోని లబ్ధిదారులందరికీ పంపిణీ చేశారు.

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ బాబ్జీరావు అన్నారు. బుధవారం మండలంలోని శ్రీనివాసాచార్యులపేట గ్రామంలో సర్పంచి బొడ్డేపల్లి మల్లేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పుష్పలత, వీఆర్వో శ్యామ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బూర్జ, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ బి.సూర్యారావు, జడ్పీటీసీ సభ్యుడు ఎ.రామకృష్ణలు అన్నారు. బుధవారం మండలంలో నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఒవిపేట, కంట్లాంలో తహసీల్దారు కిరణ్‌కుమార్, అన్నంపేట, టీడీఆర్‌రాజుపేటలలో ఎంపీడీవో రవీంద్రబాబు అధ్యక్షతన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



చిన్నపిల్లలకు అన్నప్రాసన చేస్తున్న ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత



షళంత్రిలో ఉపకార వేతనం మంజూరు పత్రాన్ని అందజేస్తున్న అధికారులు



తోలాపిలో రేషన్‌కార్డుదారులకు అందజేస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలు

ఉపాధి కూలీలకు పూర్తి స్థాయిలో పనులు కల్పించాలి

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి కూలీలకు పూర్తి స్థాయిలో పనులు కల్పించాలని సైలాడ సర్పంచి జోగి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలం సైలాడ గ్రామంలో చింతలపూడి చెరువులో ఉపాధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఏ ఒక్కరూ వలసలు వెళ్లకుండా పంచాయతీలో ఉపాధి పనులు కల్పించాలని అధికారులు తెలిపారు.



చింతపూడి చెరువులో ఉపాధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచి చంద్రశేఖర్

పారదర్శక పాలన తెదేపాకే సాధ్యం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పారదర్శక పాలన తెలుగుదేశం ప్రభుత్వానికే సాధ్యపడుతుందని పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత పేర్కొన్నారు. పురపాలక సంఘం పరిధిలో వైస్ ఛైర్‌పర్సన్ కూన వెంకటరాజ్యలక్ష్మి ప్రాతినిధ్యం వహిస్తున్న రెండో వార్డు కృష్ణాపురం గ్రామంలో బుధవారం 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు చేయడంలో 23 వార్డుల్లో పూర్తి స్థాయిలో విజయవంతంగా కొనసాగుతున్నామని, ఏ ఒక్కరికైనా సమస్యలుంటే జన్మభూమి గ్రామ సభల్లో విన్నవించాలని ఆమె కోరారు. ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేసారు. అదే విధంగా గర్భిణులకు సీమంతం కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్ కూన వెంకటరాజ్యలక్ష్మి, నాయకులు తమ్మినేని విద్యాసాగర్, కూన అప్పలనాయుడు, కూన భానోజీరావు, బోర గోవిందరావు, కొండబాబు, పేడాడ అప్పలనాయుడు, నాగళ్ల మురళీ, తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాపురంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత, తదితరులు

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

బూర్జ, న్యూస్‌టుడే: మండలం పరిధిలోని ఒవిపాడ వెంకంపేట ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒవిపాడ వెంకంపేట ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులంతా ప్రధానోపాధ్యాయురాలిని సన్మానించారు. అదేవిధంగా కొల్లివలస కేజీబీవీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



కేజీబీవీలో విద్యార్థులు సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

చంద్రన్న బీమాతో భరోసా

లావేరు, న్యూస్‌టుడే: పేద, బడుగువర్గాలకు చంద్రన్న బీమాతో భరోసా కలుగుతుందని ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ ఛైర్మన్ తోటయ్యదొర అన్నారు. బుధవారం లావేరు పంచాయతీ కేశవరాయపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సంఘ సభ్యురాలు వరలక్ష్మి భర్త నాగభూషణంకు తక్షణ సహాయం కింద రూ.5 వేలు నగదు అందించారు.

ఎచ్చెర్ల

5న సాయి కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

రణస్థలం, న్యూస్‌టుడే: సాయి డిగ్రీ కళాశాలలో విశాఖపట్నంకు చెందిన స్కిల్ డెవలెప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ , క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జనవరి 5న ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు కళాశాల ఛైర్మన్ కె.అప్పలనాయుడు తెలిపారు. ఇంటర్వ్యూల్లో ఎంపికైన అభ్యర్థులకు 35 రోజులు పాటు ఫార్మా రంగంలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించనున్నట్లు చెప్పారు.

రైతుకు అండగా తెదేపా ప్రభుత్వం



గర్భిణుల సీమంతాల్లో పాల్గొన్న మంత్రి కళా, కలెక్టర్

జి.సిగడాం, న్యూస్‌టుడే: రైతుకు అండగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కిమిడి కళావెంకటరావు అన్నారు. బుధవారం టంకాలదుగ్గివలస గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి వసతి లేని భూములకు చెందిన రైతుల కోసం 25వేల బోర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకొని ఏటా మూడు పంటలు వేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు. ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ తోపాటు రేషన్‌కార్డు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. కలెక్టర్ ధనంజయరెడ్డి మాట్లాడుతూ గత జన్మభూమి కార్యక్రమాలు కన్నా ఈ ఏడాది జన్మభూమిని వినూత్నంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకంజలో ఉన్నామని రాష్ట్రంలో 13 జిల్లాల్లో చివరి స్థానంలో ఉండడం బాధకరమన్నారు. జన్మభూమి ప్రత్యేకాధికారి బాలకృష్ణ మాట్లాడారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గర్భిణిలకు సీమంతాలు , చంద్రన్నకానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, జాబ్‌కార్డులు, గ్రామైఖ్య సంఘాల మహిళలకు రుణాల చెక్కులు, చంద్రన్న బీమా, రైతు రథం పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

రుణమాఫీ పత్రాల అందజేత

జి.సిగడాం, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తహసీల్దార్ నరసయ్య అన్నారు. బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మెట్టవలస, నిద్దాం, పాలకండ్యాం, టీడీవలస గ్రామాల్లో సదస్సులు నిర్వహించారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, రైతు రుణమాఫీ పత్రాలను అందించారు. పాలకండ్యాం జన్మభూమి కార్యక్రమంలో సర్పంచి పలిశెట్టి కమలకుమారి , నిద్దాం జన్మభూమి కార్యక్రమంలో మండల గ్రామైక్య సంఘ అధ్యక్షురాలు పైల కోటేశ్వరమ్మ మాట్లాడారు. అనంతరం మెట్టవలస ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులతో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కామోజుల సీతారాం, ఎమ్పీటీసీ బెవర జగన్నాధరావు, ఇతర నాయకులు పైల బాబ్జీ, రామకృష్ణ, పలిశెట్టి సూర్యనారాయణ, బాలబొమ్మ వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి అరసాడ రవి, పంచాయతీ విస్తరణాధికారి భాస్కరమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ఉంటాం

బుడగట్లపాలెం(ఎచ్చెర), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని ఎంపీపీ బల్లాడ వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలో బుధవారం బుడగట్లపాలెం, కుప్పిలి, అల్లినగరం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువ చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూర్మారావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జమదగ్ని, ఎంపీడీవో మురళీమోహన్‌కుమార్, సర్పంచి రాంబాబు పాల్గొన్నారు. ● అల్లినగరంలో గ్రామంలో తహశీల్దార్ రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బాస అమ్మాజి, ఎంపీటీసీ సభ్యురాలు మాడుగుల రూపవతి, కో ఆప్షన్ సభ్యురాలు షేక్ లైలా, జన్మభూమి కమిటీ సభ్యులు ఉరిటి భార్గవప్రసాద్, షేక్ అబ్దుల్లా, గేదెల శాంతి, వి. అనసూయమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

రణస్థలం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం దేరశాం, వల్లభరావుపేటల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. అర్హులందరికీ రేషను కార్డులు, ఇళ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. ఆరుబయట మల విసర్జన చేయకుండా అందరినీ చైతన్యం చేయాలన్నారు. ప్రత్యేకాధికారి ధర్మారావు మాట్లాడారు. ● కోష్టలో ఇరు వర్గాల వాగ్వాదం : కోష్ట జన్మభూమి కార్యక్రమంలో ఇరువర్గాలు వాగ్వాదానికి దిగారు. ఉపాధి కూలీలకు ఏడాదిగా డబ్బులు రాలేదని పలువురు అధికారులను ప్రశ్నించారు. అర్హులెవ్వరికీ పింఛన్లు మంజూరు చేయడం లేదని అడిగారు. పలు పథకాలపై ప్రశ్నించారు. తహసీల్దారు కె.శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించాలన్నారు.

జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి హాజరుకావాలి

జి.సిగడాం, న్యూస్‌టుడే: మండలంలో కప్పరాం, దేవరవలస, సేతుభీమవరం, పున్నాం గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నిశాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఇన్‌ఛార్జి ఎంపీడీవో శంకరరావు అన్నారు. అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

జన్మభూమి మాకు వద్దు..

లావేరు, న్యూస్‌టుడే: జన్మభూమి సదస్సులతో గుమడాం పంచాయతీ గ్రామస్థులకు ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదని సర్పంచి ప్రతినిధి దూరకాసి ధర్మారావు, ఉప సర్పంచి వేలాల చిన్నారావు తెలిపారు. నాలుగు జన్మభూమిల్లో పంచాయతీలో పింఛన్లు, రేషన్ కార్డుల జాబితాలు చదవటం వరకే పరిమితం చేశారన్నారు. ఈ కారణంగా గురువారం నిర్వహించే జన్మభూమి-మాఊరు సదస్సు మాకు వద్దంటూ బహిష్కరించనున్నామని గ్రామస్థులు తెలియజేశారు.

జన్మభూమి కార్యక్రమంలో బీఆర్‌ఏయూ విద్యార్థులు

బుడగట్లపాలెం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం విద్యార్థులు బుధవారం బుడగట్లపాలెం గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరంలో స్థానిక మత్స్యకారులు పాల్గొనేలా అవగాహన కల్పించి వైద్య సిబ్బందితో కలిసి పనిచేశారు. అనంతరం జన్మభూమి మా ఊరు గ్రామసభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ పరీక్షల నిర్వహణ సమన్వకర్త తమ్మినేని కామరాజు, వైద్యుడు దేవీప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంతోనే శుభ్రత

లావేరు, న్యూస్‌టుడే: ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించుకోవడంతోనే శుభ్రత చోటుచేసుకుంటుందని పంచాయతీ విస్తరణాధికారి శ్యామల అన్నారు. బుధవారం మురపాక, చిన్నమురపాక, పెదరావుపల్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. వైద్యాధికారిణి లావణ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను తెలిపారు. అనంతరం ఏ ఆధారం లేని పేద వృద్ధులను ఆదుకోవాలని పలువురు కోరారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను సర్పంచి అల్లంశెట్టి రాధ వినియోగదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొన్ని హేమసుందరరావు, జగన్నాధం, గోపీ, సన్యాసప్పలనాయుడు పాల్గొన్నారు.



మెట్టవలస ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి కళా, అధికారులు



విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేస్తున్న ఎంపీపీ బల్లాడ వెంకటరమణారెడ్డి, ప్రత్యేకాధికారి జమదగ్ని



రణస్థలం: ఉపాధి వేతనాలు ఇవ్వలేదని అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు



మురపాకలో సమస్యలను వివరిస్తున్న మహిళలు

ఇరువర్గాల కొట్లాటలో నలుగురికి గాయాలు

చిలకపాలెం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే : ఎచ్చెర్ల మండలం చిలకపాలెం గ్రామంలో బుధవారం రాత్రి రెండు కుటుంబాల మధ్య జరిగిన కొట్లాటలో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివాహానికి సంబంధించి కొన్ని తేడాలు రావడంతో చిన్న పాటి వివాదం ముదిరి కొట్టుకునే స్థాయికి చేరుకుంది. గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు వనుము రాజు, అతని అనుచరుడు వనుము సన్యాసప్పుడు కుటుంబ సభ్యులకు ఆదిలక్ష్మి కుటుంబం మధ్య వివాదం జరిగింది. ఈ కొట్లాటలో ఆదిలక్ష్మి, గడ్డెయ్యలకు తీవ్రగాయాలు కాగా వారి కుమారులు ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వీరు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.

సంక్రాంతి కానుకలు పంపిణీ

లావేరు, న్యూస్‌టుడే: చంద్రన్న కానుకలను అందరూ తీసుకోవాలని తామాడ సర్పంచి గొర్లె శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తామాడ, రాయిలింగాలపేట గ్రామాల్లోని రేషన్‌కార్డుదారులకు ఈ కిట్లను పంపిణీ చేశారు. ఆయనతోపాటు ఉప సర్పంచి రమణ, గ్రామస్థులు పలువురు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేస్తున్న సంక్రాంతి చంద్రన్న కానుకలను వినియోగించుకోవాలని మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు మెండ రాజరావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సంక్రాంతి చంద్రన్న కానుకలను ప్రజలకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 27,345 రేషన్‌కార్డులకు ఈ కానుకలు సరఫరా చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి మూకళ్ల భాస్కరరావు, వార్డు సభ్యుడు రాజారావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



తామాడలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

తమ్మినాయుడుపేట(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై తమ్మినాయుడుపేట వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మాజీస్ కుమార్‌సింగ్ (31) అనే వ్యక్తి మృతిచెందాడు. ఎచ్చెర్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిలకపాలెం నుంచి ఇచ్ఛాపురం వెళ్తున్న లారీ తమ్మినాయుడుపేటకు సమీపంలో వచ్చేసరికి డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ముందు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఢీకొట్టిన లారీ డ్రైవర్ తీవ్ర గాయాలపాలవడంతో అతన్ని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందాడు. మృతుడు ఝార్ఖండ్‌కు చెందినవాడని తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని వివరాలు నమోదు చేసి పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

ఎచ్చెర్ల

సీపీఎస్‌ను రద్దు చేయాలి

రణస్థలం, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దు చేసి నూతన పింఛను విధానాన్ని తీసుకురావాలని పీఆర్‌టీయూ ఉపాధ్యాయులు దేశాం జన్మభూమి కార్యక్రమంలో ఎంపీపీ గొర్లె విజయకుమార్, ప్రత్యేకాధికారి ధర్మారావుకు వినతి అందజేశారు. వినతిని అందించిన వారిలో ఉద్యోగులు ఎస్.ప్రసాద్, ఉపేంద్రబాబు, చిన్నంనాయుడు తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

తమ్మినాయుడుపేట(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం తమ్మినాయుడుపేట వద్ద నాగావళి నదిలో వంతెనకు సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను భూగర్భ గనులశాఖ అధికారులు బుధవారం పట్టుకున్నారు. నదిలో నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొన్నామని వీటికి రూ.లక్ష చొప్పున అపరాధ రుసుం విధించినట్లు ట్రాక్టర్ యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. నోటీసుకు ఇచ్చిన సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు తీసు కొనున్నట్లు తెలిపారు. తమ్మినాయుడుపేట వద్ద నాగావళి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిపోకుండా తమ శాఖ సిబ్బందిని ఉంచామని తెలియజేశారు.

తెదేపా నేతల పరామర్శ

లావేరు, న్యూస్‌టుడే : లావేరు మండల అధ్యక్షురాలు మీసాల శాంతమ్మ కుటుంబాన్ని తెదేపా నేతలు పరామర్శించారు. శాంతమ్మ మామయ్య మీసాల లక్ష్మనాయుడు(80) అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

రహదారిపైనే మురుగు

సమస్య : గొర్లెపేటలో కాలువలు లేకపోవడంతో మురుగు రహదారులపైనే ప్రవహిస్తుంది. గ్రామంలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. కాలువలు లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. గ్రామంలో కాలువలు నిర్మించాలి.

పంపినవారు : న్యూవిజన్ యువజన సంఘం, గొర్లెపేట.

పరిష్కారం : ప్రస్తుతం ఓడీఎఫ్ గ్రామాలకే 14వ ఆర్థిక సంఘ నిధులు ఖర్చు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. పంచాయతీలో నిధులు లేవు. ఉపాధి హామీ పథకం నిధులు రావడం లేదు. పంచాయతీలో నిధులు ఉన్నమేరకు పరిశుభ్రత పనులు చేయిస్తున్నాము.

- శిరీష, కార్యదర్శి, కృష్ణాపురం



రహదారి అధ్వానం

సమస్య : వెంకటాపురం నుంచి అదపాక వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రహదారిని తక్షణమే బాగు చేయాలి.



పంపినవారు : శ్రీనివాసరావు, వెంకటాపురం

పరిష్కారం : జాతీయ రహదారి నుంచి అదపాక మీదుగా గుర్రాలపాలెం వెళ్లే మార్గం రెండు వరుసల రహదారి నిర్మాణానికి రూ.17 కోట్లు మంజూరయ్యాయి. అదపాక నుంచి వెంకటాపురానికి మంజూరు కాలేదు. ఇది కూడా రహదారులు భవనాల శాఖకు అప్పగించాలని కోరాం. నిధులు మంజూరైతే నిర్మిస్తాం.

- ఆంజనేయరాజు, ఏఈ, రహదారులు, భవనాల శాఖ.



పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



సమస్య: టీడీవలస గ్రామంలోని కాలువల్లో మురుగు నిల్వ ఉండడంతోపాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి నెలలు గడుస్తుంది. అధికారులు చర్యలు చేపట్టాలి.

పంపినవారు: స్థానికులు, టీడీవలస

పరిష్కారం: టీడీవలస గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. గ్రామస్థులు పారిశుద్ధ్యం మెరుగుకు సహకరించాలి. **- భాస్కరమూర్తి, పంచాయతీ విస్తరణాధికారి, జి.సిగడాం**

- న్యూస్‌టుడే, జి.సిగడాం, రణస్థలం,

భవిష్యత్తు మనదే

రణస్థలం, న్యూస్‌టుడే : భవిష్యత్తు మనదేనని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం రణస్థలం గ్రామంలో వైకాపా పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తెదేపా పాలనలో వివక్షత నెలకొందన్నారు. ప్రజల సొమ్ము కార్యకర్తలకు దోచిపెడుతున్నారన్నారు. అర్హులకు కాకుండా వారి అర్హత లేనివారికే పథకాలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గొర్లె రాజగోపాల్, మాజీ జడ్పీటీసీ టొంపల సీతారాం, నాయకులు పిన్నింటి సాయికుమార్, పిన్నింటి లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ఫరీదుపేట(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని గ్రామీణ విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెదేపా జిల్లా నాయకుడు, గ్రామాన్ని దత్తత తీసుకున్న పైడి ముఖలింగం అన్నారు. మండలం ఫరీదుపేట గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన ఆర్థిక సహాయంతో ముగ్గురు విద్యార్థులకు రూ.30 వేలు విలువ చేసే బంగారు, వెండి పతకాలు అందజేశారు. పాఠశాలకు ప్రథమస్థానంలో నిలిచి ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన కూన చంద్రరావుకు, కొత్తకోట లోకేష్‌లకు పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.జయదేవి, ఉపాధ్యాయులు సంపత్‌కుమార్, ఈ.టి.నాయుడు, శివజ్యోతి, ఎంపీటీసీ కొత్తకోట అమ్మినాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థికి బంగారు పతకం అందజేస్తున్న పైడి నూకరాజు

మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

జి.సిగడాం, న్యూస్‌టుడే : మహిళలు ప్రస్తుతం రక్తహీనతతో బాధపడుతున్నారని ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సమత సొసైటీ మండల రిసోర్సు పర్సన్ రమణమ్మ అన్నారు. బుధవారం వాండ్రంగి గ్రామంలో మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అధికంగా మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. గొబ్బూరు గ్రామంలో సమతా సొసైటీ కార్యకర్త పద్మ అవగాహన కార్యక్రమం నిర్వహించి మహిళలు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.


మండల అధ్యక్షురాలు కుటుంబాన్ని పరామర్శిస్తున్న తెదేపా నాయకులు

ఉపాధ్యాయులకు సన్మానం

జి.సిగడాం, న్యూస్‌టుడే: సావిత్రిబాయిపూలే మహిళలకు ఆదర్శనీయమని ఎ.పి.టి.ఎఫ్. జిల్లా ఉపాధ్యక్షులు మజ్జి మదన్‌మోహన్ అన్నారు. బుధవారం నాగులవలస ప్రాథమికోన్నత పాఠశాలలో ఎ.పి.టి.ఎఫ్. మండల శాఖ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయినులు పార్వతి, శ్రీదేవి, ధనలక్ష్మిలను ఉపాధ్యాయులు సత్కరించారు. అలాగే బాతువ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు కె.నిర్మల, పి.భాగ్యలక్ష్మి, ఎం.అనితలను ఉపాధ్యాయులు సత్కరించారు. అలాగే జి.సిగడాం ఉన్నత పాఠశాలలో యు.టి.ఎఫ్. మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.టి.ఎఫ్. మండల అధ్యక్షులు రామారావు, కార్యదర్శి మక్క సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దర్శ రాజు, బలరాం, గౌరీశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


నాగులవలస ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం


జి.సిగడాం ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సత్కరిస్తున్న దృశ్యం

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

● విద్యార్థుల తరగతులు బహిష్కరణ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కొద్ది రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు, ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా మండలంలో బుధవారం మత్స్యకార గ్రామాల్లోని జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు తరగతులు బహిష్కరించి తమ నిరసన తెలిపారు. మత్స్యకార సంక్షేమ సంఘం నాయకులు అల్లుపల్లి రాంబాబు, వారది ఎర్రయ్య, మూగి కొర్లయ్య, మూగి శ్రీరాములు, అంబటి రాంబాబు తదితరులు గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలకు చేరుకొని తరగతులు బహిష్కరించేలా ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొయ్యాం ప్రభుత్వ జూనియర్ కళాశాల, డీమత్స్యలేశంలోని జడ్పీఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, బడివానిపేట, బుడగట్లపాలెంలో ప్రాథమికోన్నత పాఠశాలల తరగతులను విద్యార్థులు బహిష్కరించారు.


తరగతులు బహిష్కరించిన కళాశాల విద్యార్థులు

తోటపల్లి నీరు రబీకి విడుదల చేయండి

రాజాం, న్యూస్‌టుడే: తోటపల్లి జలాశయం నుంచి రబీలో ఆరుతడి పంటలకు నీటిని విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రకటించారని, ఇప్పుడు మరమ్మతుల పేరుతో నీటిని నిలిపేశారని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక తోటపల్లి కార్యాలయం వద్ద రైతులు తోటపల్లి నీటిని విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేశారు. నీటిని తక్షణం విడుదల చేయాలని అధికారులను బుధవారం కోరారు. ఈసందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ మొక్కజొన్న , ఇతర పంటలు సాగునీరు అందక ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఇందులో నాయకులు రెడ్డి అప్పలనాయుడు, పాలవలస రామినాయుడు, బి.సూర్యనారాయణ, కె.అసిరినాయుడు, కె.సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థుల సహకారంతోనే గ్రామాభివృద్ధి

జి.సిగడాం, న్యూస్‌టుడే: గ్రామస్థుల సహకారంతో గ్రామాభివృద్ధి సాధ్యమని ఆనందపురం సర్పంచి పొగిరి ప్రమీలారాణి అన్నారు. బుధవారం గ్రామంలోని ప్రధాన వీధుల్లో పూడికలు, తాగునీటి వనరుల వద్ద క్లోరినేషన్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో గ్రామస్థుల సహకారంతో సీసీ రహదారులు, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ విస్తరణాధికారి భాస్కరమూర్తి గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు పొగిరి అక్కలనాయుడు ఎమ్పీటీసీ చిత్తిరి సీతంనాయుడు తదితరులు పాల్గొన్నారు.


ఆనందపురం గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న దృశ్యం

నేడు చంద్రన్న సంచార వైద్యసేవలు

జలుమూరు, న్యూస్‌టుడే: జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బసివాడ, టెక్కలిపాడు గ్రామాల్లో గురువారం చంద్రన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్లు వైద్యాధికారిణి వనజ బుధవారం తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

నరసన్నపేట

నేడు విద్యుత్తు బిల్లుల స్వీకరణ

సారవకోట, న్యూస్‌టుడే: మండలంలోని బుడితి గ్రామంలో గురువారం విద్యుత్తు బిల్లులను స్వీకరించనున్నట్లు ఏఈ జి.లక్ష్మీనారాయణ బుధవారం తెలిపారు. వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఆయన కోరారు.

సమస్యలపై చర్చించేందుకే జన్మభూమి



లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి



కంబకాయలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

చోడవరం(నరసన్నపేట గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో పాటు పేదల అవసరాల గురించి చర్చించేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో భాగంగా చోడవరంలో సర్పంచి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, పింఛన్లు, చంద్రన్న బీమా పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శిమ్మ పార్వతమ్మ, మండల ప్రత్యేక ఆహ్వానితులు శిమ్మ పాపినాయుడు, ఎంపీటీసీ సభ్యుడు చిట్టిబాబు, జన్మభూమి మండల కమిటీ సభ్యుడు అడపా చంద్రశేఖర్, తెదేపా నాయకులు బలగ నాగేశ్వరరావు, ఎంపీడీవో డాక్టర్ విద్యాసాగర్, ఈవోపీఆర్డీ మధుసూదనరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పథకాల అమలులో రాజకీయాలకు తావులేదు

నడగాం(నరసన్నపేట గ్రామీణం), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు అమలులో రాజకీయాలకు తావులేదని, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. నడగాంలో బుధవారం 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు లుకులాపు కళావతి, ఆమె వర్గీయులు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ గ్రామంలో అర్హులైన కొందరికి పింఛన్లను మంజూరు చేయకుండా రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఎమ్మెల్యే జోక్యం చేసుకొని సమస్య తెలియజేయాలని, గ్రామసభకు ఆటంకం కలిగించడం సరికాదన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన జన్మభూమి నియోజకవర్గ పరిశీలకుడు సూర బాలకృష్ణ వచ్చిన వినతులను సమీక్షించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నరసన్నపేట డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ రాడ మోహనరావు, ఎంపీపీ శిమ్మ పార్వతమ్మ, మండల ప్రత్యేక ఆహ్వానితులు శిమ్మ పాపినాయుడు, తెదేపా నాయకులు చింతు పాపారావు, ఎంపీడీఓ డాక్టర్ విద్యాసాగర్, ఉద్యాన అధికారి తమ్మినాన అమరేశ్వరి, ఎస్ఐ జి.నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురంలో ప్రతిజ్ఞచేస్తున్న తెదేపా మండల అధ్యక్షుడు రాజేంద్రనాయుడు, ఎంపీడీవో వాసుదేవరావు తదితరులు

పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం

వెంకటాపురం(జలుమూరు), న్యూస్‌టుడే: పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం పెంపొందుతుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వెలమల రాజేంద్రనాయుడు అన్నారు. బుధవారం వెంకటాపురం గ్రామంలో సర్పంచి వెలమల రామారావు అధ్యక్షతన నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. గ్రామస్థులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక కిట్లను అందజేశారు. అలాగే వెంకటాపురం, సుబ్రహ్మణ్యపురం గ్రామాల్లో ఎంపీడీఓ పి.వాసుదేవరావు మూడేళ్లుగా సాధించిన ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యపురం సర్పంచి కూన కేశవరావు, ఈవోపీఆర్డీ కె.అప్పలనాయుడు, గృహ నిర్మాణ సంస్థ ఏఈ గౌరీశంకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగభూషణరావు, వైద్యాధికారులు ఎన్.శ్రుతి, మాతల ఆనందరావు, పశువైద్యాధికారిణి లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే తెదేపా లక్ష్యం

లింగాలపాడు(జలుమూరు), న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఏఎంసీ అధ్యక్షుడు వెలమల చంద్రభూషణరావు అన్నారు. లింగాలపాడులో బుధవారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. దరివాడ, లింగాలపాడు 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాల్లో తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ పాల్గొని మూడేళ్ల ప్రగతిని వివరించారు. ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన సామూహిక సీమంతాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దరివాడ, లింగాలపాడు సర్పంచులు పైడి విరల్‌రావు, చల్ల జయలక్ష్మి, జన్మభూమి కమిటీ మండల సభ్యులు బగ్గు గోవిందరావు, మాజీ సర్పంచి చల్ల సింహాచలం, అంగన్‌వాడీ సూపరువైజరు ప్రియంవద, ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, ఏఎస్‌వో సుధాకర్, నీటి సంఘం అధ్యక్షుడు సంపతిరావు చెత్తారావు, జన్మభూమి కమిటీ సభ్యులు వామనమూర్తి, దశరథ, వ్యవసాయాధికారి డి.విజయభాస్కరరావు, పశువైద్యాధికారి యు.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా గ్రామసభ

లక్ష్మీపురం(సారవకోట), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సర్పంచి కృష్ణారావు అధ్యక్షతన బుధవారం జరిగిన 'జన్మభూమి-మాఊరు' గ్రామసభ ఆసక్తికరంగా సాగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమతమ ప్రగతి నివేదికను వినిపించారు. గ్రామంలో 30 కుటుంబాలు మరుగుదొడ్లు నిర్మించుకుంటే ఓడీఎఫ్ గ్రామంగా ప్రభుత్వం గుర్తించే అవకాశం ఉందని, ఇందుకు ప్రజలు సహకరించాలని సర్పంచి కృష్ణారావు కోరారు. అంగన్‌వాడీ ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రాసన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి, డీపీవో బి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. మాళువ, నౌతళ గ్రామాల్లో తహసీల్దార్ జె.ఈశ్వరమ్మ, బైదలాపురంలో ఎంపీడీవో ఏ.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు ఎన్.రామరాజు, సర్పంచులు డి.పుష్పలత, పి.భారతమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు కె.వెంకటరమణ, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక...

నరసన్నపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోడానికి జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు వేదికగా ఉపయోగించుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల సూచించారు. కంబకాయ గ్రామంలో సర్పంచి పొగోటి ఉమామహేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామసభ జరుగుతుండగా మల్లమ్మ అనే వృద్ధురాలు స్పృహ కోల్పోగా మాకివలస పీహెచ్‌సీ వైద్యాధికారి అప్పలనాయుడు చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, జామి వెంకటరావు, పీస కృష్ణ, బలగ భారతి, పూతి రమణ, పల్లి సీతాపతి తదితరులు పాల్గొన్నారు. రావులవలసలో జరిగిన గ్రామసభలో సామూహిక అన్నప్రాసన, చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు శిమ్మ పాపినాయుడు, చింతు పాపారావు, మండల తెదేపా అధ్యక్షుడు శిమ్మ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జవాబుదారీ పాలనకే...

ఈదులవలస(పోలాకి), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారీగా ఉండేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టిందని మండల ప్రత్యేకాధికారి, పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు ఎన్.దామోదరరావు అన్నారు. ఈదులవలస గ్రామంలో బుధవారం నిర్వహించిన 'జన్మభూమి-మా ఊరు'లో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటా మరుగుదొడ్డి ఉండాలన్నారు. రాళ్లపాడు, కుసుమపాలవలస, తలసముద్రం గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమం జరిగింది. గత మూడేళ్లుగా చేపట్టిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా తహసీల్దార్ జెన్నీ రామారావు, ఎంపీడీవో అలివేలుమంగమ్మ వివరించారు. ఈవోపీఆర్డీ రవికుమార్ మాట్లాడుతూ.. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే రేషన్‌కార్డులు, పింఛనులు నిలిపివేస్తామన్నారు. అనంతరం గ్రామాల్లో చంద్రన్న కానుక కిట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏఈలు గోపాలకృష్ణ, కె.రమేష్, పి.జయప్రకాష్, ఎంఎస్ తిలక్, ట్రాన్స్‌కో ఏఈ ఎం.బసవరాజు, ఏవో కె.వెంకటరావు, వెలుగు ఏపీఎం శ్రీనివాసబాబా, ఉపాధిహామీ ఏపీవో కె.సీతారాం, మండల ఉపాధ్యక్షురాలు ఎన్.కరుణ, సర్పంచి చిట్టిపావని, టి.లక్ష్మీనారాయణ, ప్రగడ సూరిబాబులు పాల్గొన్నారు.

దండం పెడతాం.. మరుగుదొడ్లు నిర్మించుకోండి

అధికారుల వినూత్న యత్నం

నరసన్నపేట, న్యూస్‌టుడే: మరుగుదొడ్లు నిర్మించడంలో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు అధికారులు వినూత్న ప్రయత్నాలు చేస్తున్నారు. జన్మభూమి గ్రామసభల్లో అధికారులంతా గ్రామస్థులందరికీ నమస్కరిస్తూ మరుగుదొడ్లు నిర్మించాలని అభ్యర్థిస్తున్నారు. తహసీల్దార్ జల్లేపల్లి రామరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గ్రామసభల్లో ఇలా దండం పెడుతూ గ్రామస్థులను వేడుకున్నారు.



రావులవలస గ్రామసభలో నమస్కరిస్తున్న అధికారులు



ఈదులవలసలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి దామోదరరావు

విద్యార్థుల్లో సేవాభావం పెంపొందాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ దుర్యోధనరావు

తామరాపల్లి(నరసన్నపేట), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సేవాభావం పెంపొందాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.దుర్యోధనరావు పేర్కొన్నారు. తామరాపల్లి గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ప్రజలను చైతన్యపరిచి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఎస్ శిబిరాలు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ పి.సీతారాం, అధ్యాపకులు రవికుమార్, సూర్యచంద్రరావు, మాజీ సర్పంచులు గొద్దు జగన్మోహనరావు, గెంబలి ప్రభాకరరావు, అన్ను ప్రసాద్, ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్తు సరఫరా నిలిపివేత సరికాదు'

పోలాకి, న్యూస్‌టుడే: అధికారులు ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలి కానీ నిరుపేదల ఇళ్లకు విద్యుత్తు సరఫరాను నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజేశ్వరరావు ప్రశ్నించారు. బుధవారం ఎంపీటీసీ గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాళ్లపాడు గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకోని 16 ఇళ్లకు విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని జన్మభూమి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ఈ విషయమై ఎంపీడీవో అలివేలు మంగమ్మను వివరణ కోరగా.. రాళ్లపాడులో 16 కుటుంబాలకు మూడేళ్లుగా చెబుతున్నా మరుగుదొడ్లు నిర్మించుకోవడంలేదని, అందుకే ఇలా చేయాల్సి వచ్చిందన్నారు. సాయంత్రానికి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించాల్సిందిగా ట్రాన్స్‌కో ఏఈ బసవరాజుకు సూచించామని తెలిపారు. సమావేశంలో పార్టీ మండలశాఖ ప్రతినిధులు బైరాగినాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు కరిమి ఉమ, బోర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాల అభివృద్ధికి తోడ్పడాలి



విద్యార్థులకు ప్లేట్లను అందిస్తున్న ఎంఈఓ శాంతారావు

నరసన్నపేట, న్యూస్‌టుడే: విద్యాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని మండల విద్యాశాఖాధికారి యు.శాంతరావు పిలుపునిచ్చారు. స్థానిక తమ్మయ్యపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులకు పట్టరాగూరు, కింజరాపు రుద్రశేఖర్లు అందజేసిన ప్లేట్లను ఆయన చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు జానకి, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ

7న 5కే రన్

పాలకొండ, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభల్లో భాగంగా ఈ నెల 7న (ఆదివారం) ప్రతి గ్రామపంచాయతీలో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్.తిరుపతిరావు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు నాలుగు వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు

పాలకొండ, న్యూస్‌టుడే : గురువారం 11, 19 వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.బాలాజీప్రసాద్ తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి 12 గంటల వరకు 11వ వార్డు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు 19వ వార్డులో గ్రామసభలు ఉంటాయని పేర్కొన్నారు.

జన్మభూమితోనే సమస్యల పరిష్కారం



పాలకొండలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యులు సామంతుల దామోదరరావు

పాలకొండ, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభలతో ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని జడ్పీటీసీ సభ్యులు సామంతుల దామోదరరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కోటపల్లి, ఎల్ఎల్ పురం, కొండాపురం, అంపిలి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభల ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తుందన్నారు. కోటిపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఎంపీపీ వారాడ లక్ష్మి పాల్గొని మాట్లాడారు. ఈ గ్రామసభల్లో తహసీల్దారు వరప్రసాద్, ఎంపీడీవో ఆర్.తిరుపతిరావు, మార్కెట్ కమిటి అధ్యక్షులు సీహెచ్‌సంగన్నాయుడుతోపాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. నగరపంచాయతీ పరిధిలో 7, 8, 9, 10 వార్డుల్లో జరిగిన గ్రామసభల్లో ప్రత్యేకాధికారి సురేష్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ అధ్యక్షురాలు పల్లా విజయనిర్మల, ఉపాధ్యక్షురాలు సిరిపురపు చూడామణి, కమిషనర్ పి.బాలాజీప్రసాద్, కౌన్సిలర్లు అంపోలు శ్రీనివాసరావు, చల్లా నాగరాజుతోపాటు పలువురు పాల్గొన్నారు.

కీసర(భామిని), న్యూస్‌టుడే : కీసరలో బుధవారం ఎంపీడీవో చల్లా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచి సబిత అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి అధికారులు ప్రభుత్వ పథకాల అమలును తెలియజేశారు. పాలకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాన్ని ప్రగతిపథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార రమణమ్మ, ఎస్.గోపాలరావు, ఎం.జగదీశ్వరరావు, బి.రవినాయుడు, మురళీకృష్ణ, పోలాకి రాంబాబు పాల్గొన్నారు.

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: తమ జన్మభూమి అభివృద్ధికి పాటుపడతామంటూ స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులతో కళాశాల ప్రధానాచార్యులు గోవిందరావు ఈ ప్రతిజ్ఞ చేయించారు.

దిమ్మిడిజోల(భామిని),న్యూస్‌టుడే: దిమ్మిడిజోలలో బుధవారం ఎంపీడీవో చల్లా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి వి.పగడాలమ్మ అధ్యక్షతన జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని చేపట్టారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేసిన అనంతరం జిల్లా పరిషత్తుఛైరపర్సన్ చౌదరి ధనలక్ష్మి ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పాలకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన పింఛన్లు, గృహాలు రుణాలు గురించి తెలియజేశారు. అనంతరం చంద్ర సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల గార రమణమ్మ, ఎస్.గోపాలరావు, ఎం.జగదీశ్వరరావు, బి.రవినాయుడు, వి.ప్రకాషరావునాయుడు, రెయ్యమ్మ, మురళీకృష్ణ, వెంకటరావు, బాబురావు, భాస్కరరావు పాల్గొన్నారు.

సీతంపేట : సీతంపేట మండలం చిన్నబగ్గ, కీసరజోడు ఎంపీడీవో రాధాకృష్ణన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో స్థానికులు సమస్యలపై వినతులు అందించారు. బి.వెంకటరమణ, రామ్మూర్తి, నీలయ్య, ఎల్.కృష్ణారావు, ఎస్.ఎస్.ఆర్.మూర్తి, శంకరరావు, ఆనందరావు, ఎస్.చంద్రమౌళి, జి.తిరుపతిరావు, ఐ.జానకిరామయ్య పాల్గొన్నారు.

అడారు, (వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తహశిల్దార్ ఎమ్.వి.రమణ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని అడారు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి కుటుంబం నెలకు కనీసం 10వేలు ఆదాయం సంపాదించుకునేందుకు అవసరమైన కార్యాచరణను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లకు వివాహం చేస్తే వివాహ కానుక ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నీలం జయమ్మ, జన్మభూమి కమిటీ సభ్యుడు నీలం సత్యంనాయుడుతోపాటు పలువురు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

వండువలో వాగ్వాదం..



అధికారులను నిలదీస్తున్న ఎమ్మెల్యే కళావతి

వండువ, (వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కళావతి బహిష్కరించిన నేపథ్యంలో వండువలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు వండువ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన వేదిక వద్దకు ఉదయం 10 గంటలకే చేరుకున్నారు. అరగంట సేపు ఎమ్మెల్యే వి.కళావతి, సర్పంచి విజయకుమారి, ఎంపీటీసీ మనోరమల కోసం ఎదురుచూశారు. వారు రాకపోవడంతో స్వయంగా ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ఆహ్వానించారు. కార్యక్రమం ప్రారంభించిన కొంత సమయానికి ఎమ్మెల్యే సభావేదిక వద్దకు వచ్చి కార్యక్రమాన్ని గ్రామంలో జరపవద్దని, వెంటనే వెళ్లిపోండని అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామంలో ఏ అభివృద్ధి పనులు చేపట్టనందున అధికారులు గ్రామసభ జరపడానికి వీల్లేదని ఆమె అధికారులనను నిలదీశారు. దీంతో వైకాపా, తెదేపా వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ప్రతిజ్ఞ గాని, ముఖ్యమంత్రి సందేశాన్ని గాన్ని వినిపించలేని పరిస్థితి ఏర్పడింది. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం సహనంతో సభావేదిక వద్ద నుంచి వెనుదిరగలేదు. ఇలా రెండు గంటల సమయం వేదికవద్ద అధికారులు, ఎమ్మెల్యే, సర్పంచి, ఎంపీటీసీలు నిల్చొనే ఉన్నారు. మండల జన్మభూమి కమిటీ సభ్యుడు ఖండాపు వెంకటరమణ ఇరువర్గాలను సముదాయించి సర్ది చెప్పడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంలో కూడా తోపులాటలు చోటుచేసుకున్నాయి. పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దారు. చివరికి ఎవరంతట వారు వెళ్లిపోయారు.

దోనుబాయ(సీతంపేట), న్యూస్‌టుడే : సీతంపేట మండలం దోనుబాయి, పుబ్బాడ పంచాయతీల్లో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని గిరిజనులు పూర్తిగా బహిష్కరించారు. తహసీల్దారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారుల బృందం జన్మభూమి కార్యక్రమం నిర్వహించేందుకు వచ్చినా గిరిజనులు ఎవరూ హాజరు కాలేదు. నిర్ణీత సమయం వరకు అధికారుల బృందం వేచి చూసి తిరిగివచ్చారు. గ్రామంలో పర్యటించి జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనాలని కోరినా ఎవరూ రాలేదని తహసీల్దారు తెలిపారు. బోయ, వాల్మీకి కులస్తులను గిరిజన జాబితాలో చేర్చుతున్నట్లు శాసనసభలో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించారు.



దిమ్మిడిజోలలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, ఇతరులు



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న ఎంపీపీ వారాడ లక్ష్మి తదితరులు

కోటదుర్గమ్మ ఆలయ సమాచారం

● ఉదయం అయిదు గంటలకు సుప్రభాతసేవ, అలంకరణ, అర్చన. ● 5.30 మంగళహారతి. ● ఆరు గంటలకు ఉత్సవ ఆరాధన. ● ఆరుగంటల నుంచి 11 గంటల వరకు కుంకుమార్చనలు ● ఆరు నుంచి ఒంటి గంట వరకు ఘటోత్సవాలు ● 12.00 గంటలకు మహారాజభోగం. దర్శనాలు నిలుపుదల. ● 12.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలు ● సాయంత్రం 6.15 గంటలకు అర్చన, ధూపం, మంగళహారతి. ● 6.30 గంటలకు ప్రత్యేక పూజలు ● రాత్రి ఎనిమిది గంటలకు మంగళహారతి. ● రాత్రి తొమ్మిది గంటలకు పవళింపు సేవ.

– న్యూస్‌టుడే, పాలకొండ.

తెరపై ఈనాడు

పాలకొండ : **రామాకళామందిర్ :** హలో **వెంకటగౌరి:** ఎంసీఏ(మిడిల్‌క్లాస్ అబ్బాయి)

– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



సీతంపేట : చిన్నబగ్గలో వైద్య శిబిరం

జె.గోపాలపురం(వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని వీరఘట్టం ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రధానాచార్యుడు వి.జనార్ధనరావు నాయుడు అన్నారు. ఆయన బుధవారం మండలంలోని జె.గోపాలపురం గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన ఆరోగ్యం-ఆనందం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, తగినంత సమయం నిద్రించాలని పేర్కొన్నారు. అనవసరమైన ఆలోచనలు చేయకుండా ప్రశాంతంగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జన్మభూమి సమన్వయకర్త డి.రామయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సీహెచ్ రామమూర్తి, సీనియర్ అధ్యాపకులు పి.స్వామినాయుడు, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.బాబూరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

సీతంపేట, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా సీతంపేట మండలం చిన్నబగ్గ, కీసరజోడు గ్రామాల్లో సాధారణ, హోమియో, నేత్ర వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రోగులకు వైద్య సేవలు అందజేశారు. ఈ శిబిరాల్లో వైద్యాధికారులు ఎస్.చంద్రమౌళి, జి.తిరుపతిరావు(హోమియో), ఐ.జానకిరామయ్య(నేత్ర వైద్యాధికారి) పాల్గొన్నారు.



జె.గోపాలపురంలో మాట్లాడుతున్న ప్రధానాచార్యుడు జనార్దనరావునాయుడు

సమస్యలు పరిష్కారానికే రిలేదీక్షలు



రిలేనిరాహారదీక్షల్లో పాల్గొన్న ఎన్ఎంయూ నాయకులు

పాలకొండ, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారానికే రిలేనిరాహారదీక్షలు చేపడుతున్నట్లు ఎన్ఎంయూ డిపో అధ్యక్షుడు వైకుంఠరావు పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కోరుతూ రెండు రోజుల దీక్షలను బుధవారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొండ, శ్రీకాకుళం, విజయనగరం డిపోల్లోని గ్యారేజి సూపర్‌వైజర్ల పక్షపాతధోరణి విడనాడాలన్నారు. మహిళా కండక్టర్లకు నెలకు మూడు రోజులు సెలవులు ఇవ్వాలన్నారు. అనారోగ్యం కారణంగా విధులకు హాజరుకాలేని కార్మికులకు జీతాలు ఇవ్వాలని, అదనపు పనిభారం తగ్గించి రోజుకు ఎనిమిది గంటలకే విధులు పరిమితం చేయాలని, అన్ని డిపోలకు కొత్త టిమ్‌యంత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొలి రోజు దీక్షల్లో కేఆర్ఎస్ పట్నాయిక్, ఎం.వైకుంఠరావు, డీజేబాబు, వైఎన్‌రావు, ఆర్ఎన్‌రావు, వీజీనాయుడు, పీఎంరావులు పాల్గొన్నారు.

పాలకొండ

పిల్లలకు దుస్తుల పంపిణీ

పాలకొండ, న్యూస్‌టుడే : మండలంలోని తంపటాపల్లి గ్రామంలోని అమ్మఒడి అనాధ ఆశ్రమానికి కొత్తూరు మండలం నివగాం గ్రామానికి చెందిన కీ.శే.గౌడబ మిన్నారావు కుటుంబసభ్యులు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. 26 మంది చిన్నారులకు దుస్తులతోపాటు 150కిలోల బియ్యం, ఇతర అవసరమైన సామగ్రిని అందించారు.

సీఎం సారూ... హామీని మరువొద్దు!



అర్ధాంతరంగా నిలిచిన జంపరకోట జలాశయం

పాలకొండ, వీరఘట్టం గ్రామీణం, న్యూస్‌టుడే: గత ఏడాది వీరఘట్టం మండలం తెట్టంగి గ్రామంలోని ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో భాగంగా వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సభావేదికపై తోటపల్లి కాలువలు ఆధునీకరణ, జంపరకోట రిజర్వాయరును పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి నెలల గడుస్తున్నా నేటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. నాగావళి నదికి సమీపంలో ఉన్న పుటికే సాగునీటికి రైతులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఏడాదిలో ఒక్క పంట పండించేందుకే నానా కష్టాలు పడుతున్నారు. తెట్టంగిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మరుసటిరోజు నుంచే సెప్టెంబరు 12వ తేదీ నుంచి గ్రామంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. మూడు నెలలు గడుస్తున్న ఇంతవరకు ఆయన ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదు. ఈ నేపథ్యంలో జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి తన హామీలను నెరవేర్చాలని నియోజకవర్గ రైతులు కోరుతున్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటు ఏదీ : ప్రజల కోరిక మేరకు తెట్టంగి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇంతవరకు కార్యాచరణ ప్రారంభం కాలేదు. ఇక్కడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుచేస్తే నీలానగరం, కుమ్మరిగుంట, ఎంవీపురం, పనసనందివాడ, తలవరం, పాలకొండ మండలం బెజ్జి, పారాపురం, పణుకువలస, దుగ్గి, నవగాం తదితర గ్రామాల ప్రజలకు వైద్యసేవలు అందుతాయి.

ఇంటింటికి కుళాయి రాలేదు : గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ఉంది. పూర్తిస్థాయిలో అన్నివీధులకు తాగునీరు సరఫరా కావడం లేదు. ఈ సమస్య తెలుసుకున్న ఆయన ఇంటింటికి మంచినీటి కుళాయిని ఏర్పాటుచేసి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

పశువుల ఆసుపత్రి అదే దారి : పశువుల ఆసుపత్రికూడా లేకపోవడంతో పశువైద్యం కోసం పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన ఆయన వెంటనే ఇక్కడ పశువుల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులు ఇంతవరకు ఈదిశలో అడుగులు వేయలేదు. ఇక్కడ పశువుల ఆసుపత్రి ఏర్పాటుచేస్తే పరిసర గ్రామాల పశువులకు పశువైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. రైతులు పశువులకు చికిత్సల కోసం ఆరాటపడాల్సిన పరిస్థితి ఉండదు.

ఆక్రమణలో చెరువులు : వ్యవసాయానికి ప్రధాన ఆధారం ఈ చెరువులే. ఇంతవరకు వీటి ఆక్రమణలు తొలగించే కార్యక్రమం చేపట్టలేదు. గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రాంగణం ఆక్రమణలకు గురైంది. పాఠశాల ఆవరణలో నివాసం ఉంటున్న కుటుంబాల వారికి గృహాలు మంజూరు చేసి అక్కడ గుడిసెలను ఖాళీచేయించాలని ఆదేశాలు కూడా ముందుకు సాగలేదు. ప్రధాన రహదారిని వెడల్పు చేస్తామని చెప్పినప్పటికీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. వీధుల్లో సీసీ రహదారులు 10 అడుగుల వెడల్పుకు మించి వేయకూడదని నిబంధనలు ఉన్నాయి. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తే 18 అడుగుల వెడల్పు వరకు సీసీ రహదారులు నిర్మించాలని అధికారులకు ఆయన ఇచ్చిన మౌఖిక ఆదేశాలు కూడా కార్యాచరణకు నోచుకోలేదు.



శ్మశానవాటికకు వెళ్లే రహదారి

ఐక్యంగా ఉద్యమిద్దాం..

సీతంపేట, న్యూస్‌టుడే : ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సీతంపేట ఐటీడీఏ ముఖద్వారం వద్ద బుధవారం రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ శిబిరాన్ని బుధవారం మధ్యాహ్నం పాలకొండ ఎమ్మెల్యే వి.కళావతి సందర్శించి తన మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ బోయ, వాల్మీకిలను ఎస్టీల్లో చేర్చకుండా గిరిజనం అంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. తన వైపు నుంచి పూర్తి సహకారం అందజేస్తానన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుందని విమర్శించారు. అంతా కలిసికట్టుగా పోరాడాలన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పూర్తిగా విరమించే వరకు ఉద్యమించాలని, అంతా కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

క్రమశిక్షణకు పెద్దపీట

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే : పాలకొండ ప్రాంతంలో ఎన్‌సీసీ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొంది క్రమశిక్షణకు పెద్దపీట వేశారని విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జోగి అప్పారావు నాయుడు సేవలను వక్తలు కొనియాడారు. బుధవారం ఆయన సంతాప సభ స్థానిక నాయుడుసగరిలో నిర్వహించారు. మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందిస్తూ, నమ్మిన విలువలకు, సిద్ధాంతాలకు కట్టుబడిన వక్తిఅని కొనియాడారు. ఆయన చిత్రపటానికి విశాఖ జిల్లా న్యాయమూర్తి యు.సత్యారావు, రేగిడి మండల ఉపాధ్యక్షులు కిమిడి రామకృష్ణంనాయుడుతదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సంతాపసభలో వి.మోహనరావు, ఎంవీ రమణ, బి.సత్యం, హెచ్ఎం ఎం.సూర్యనారాయణ, వివిధ సంఘాల నాయకులు శంభాన కృష్ణంనాయుడు, ఆదినారాయణ, బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి



పాలకొండ గ్రామీణం: తంపటాపల్లిలో మహిళాఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

తంపటాపల్లి(పాలకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా మండలంలో పలు పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయదినోత్సవ వేడుకలను ఘనంగా బుధవారం నిర్వహించారు. తంపటాపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని చౌదరి లీలావతి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు ఎం.చిరంజీవి, పి.హేమలత, టి.జయసుజాత, ఎం.గుణసుందరిలను సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు. స్థానిక పెదకాపువీధి ఆదర్శపాఠశాలలో ఉపాధ్యాయినిలు ఎ.సుజాతమ్మ, యు.పద్మజలను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.గోవిందరావు, ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఎం.సంపత్‌కుమార్‌లు పాల్గొన్నారు. స్థానిక ఇందిరానగర్ పాఠశాలలో కంబాల జయమణి, అరుణకుమారి, వరలక్ష్మి, సుమలతలను ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సత్కరించారు.

భామిని, న్యూస్‌టుడే : భామిని ఆదర్శ పాఠశాలలో బుధవారం యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎన్.రత్నకుమార్ ఆధ్యక్షతన, పాఠశాల ప్రిన్సిపల్ మంజుబహుదూర్ సావిత్రీబాయిపూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సావిత్రబాయి పూలే వేషధారణతో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అరుణకుమారి, దండు ప్రకాషరావు, సుందరరావు, టి.నాగయ్య, టి.సరోజనమ్మ, టి.సుందరమ్మ, ఉపాధ్యాయులతోపాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

పాలకొండ, న్యూస్‌టుడే: మహిళలకు సావిత్రీ బాయి పూలే ఆదర్శమని యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.మహేష్ పేర్కొన్నారు. మండలంలోని అంపిలి గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీ బాయిపూలే జయంతిని ప్రధానోపాధ్యాయులు వి.లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతీరావ్ పూలే ఆశయాలను ఆయన సతీమణి సావిత్రీబాయి కొనసాగించారన్నారు. యూటీఎఫ్ మండల గౌరవాధ్యక్షులు షణ్ముఖరావు మాట్లాడుతూ దళితులు, నిమ్నవర్గాలకు చెందిన బాలికల కోసం పాఠశాలలు నెలకొల్పడం విశేషమన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్.శివాజీ, మండల సహాధ్యక్షులు ఎస్.నాగరాజుతోపాటు ఉపాధ్యాయులు ప్రభాకరరావు, జె.కామరాజు, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బత్తిలి(భామిని గ్రామీణం), న్యూస్‌టుడే : భామిని మండలం బత్తిలి మేజరు పంచాయతీలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీ బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి ప్రధానోపాధ్యాయులు పి.నరసింహారావు, మహిళా ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళి అర్పించారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.నరసింహారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నడిమికెల్ల(వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే : మండలంలోని నడిమికెల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయురాలు డి.పద్మావతి, సహోపాధ్యాయులు అరుణప్రియ, వై.రమణమ్మలను ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకల్లో భాగంగా దుశ్శాలువలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.వెంకటరావు, సీహెచ్ తిరుపతిరావు, ఎమ్.ముకుందరావు, జి.త్రినాథనాయుడు, బి.అప్పలనాయుడు, ఎస్.సతీష్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండగొర్రి సుబ్బారావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆరిక భాస్కరరావు, యూటీఎఫ్ మహిళా విభాగం జిల్లా నాయకురాలు పి.పద్మశ్రీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

వీరఘట్టం గ్రామీణం, న్యూస్‌టుడే: వీరఘట్టం జిల్లాపరిషత్తు బాలికోన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీ బాయి పూలే జయంతిని ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు జి.జనార్ధమ్మను దుశ్శాలువతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. మహిళా ఉపాధ్యాయులకు కూడా జ్ఞాపికలు ఇచ్చి సత్కరించారు. అంతకుముందు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా కార్యదర్శి కొండపల్లి గౌరునాయుడు, యూటీఎఫ్ నాయకులు జి.త్రినాథనాయుడు, ఎమ్.ముకుందరావు, ఎస్.సతీష్, ఎస్.గణేష్, ఎమ్.సైదిరాజు, బి.దుర్గాప్రసాద్, ఎస్.శ్రీనివాసరావు, వి.అన్నాజీరావు పాల్గొన్నారు.



భామిని ఏపీ మోడల్ పాఠశాలలో..



సీతంపేట : చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తూ...

సామాజిక సేవ అందించాలి

ఎమ్.రాజపురం, (వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే : విద్యార్థి దశనుంచి సామాజిక సేవలో పాలుపంచుకోవాలని తోటపల్లి ప్రాజెక్టు ఛైర్మన్ నిమ్మక పాండురంగ పేర్కొన్నారు. ఆయన బుధవారం మండలంలోని ఎమ్.రాజపురం గ్రామంలో వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సేవా శిబిరాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచి రౌతు దామోదరరావు, ప్రధానాచార్యులు పైల శంకరరావు, ప్రోగ్రాం అధికారి కె.రవిశంకర్, ఉపసర్పంచి వాన జగన్నాథంనాయుడు, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.విజయకుమార్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదవాలి

ఒంట్రుజోల(సీతంపేట), న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలని ప్రముఖ సైకాలజిస్టు, నైపుణ్యాభివృద్ధి శిక్షకులు సీహెచ్.బాలకృష్ణ అన్నారు. సీతంపేట మండలం ఒంట్రుజోలలోని గి.సం.శా బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చదువు సాగించాలన్నారు. జీవితంలో స్థిరపడేందుకు ఎలా ముందుకు సాగాలో, ఎలాంటి చదువులు చదవాలో తెలియజేస్తూ వీడియో ప్రదర్శనలతో వివరించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పాలకొండ: ప్రభుత్వం మత్స్యకారులకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ వారాడ లక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఎల్ఎల్ పురం గ్రామంలో మత్స్యకారులకు అధికారులు అందించిన చేప పిల్లలను చెరువులో విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యసంపద పెంపొందించేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని జీవనోపాధి మెరుగుపర్చుకోవాలన్నారు.

పెట్రోల్‌ధరలు

పాలకొండ నగరపంచాయతీ పరిధిలో గురువారం లీటరు పెట్రోల్ రూ.75.95, డీజిల్ రూ.67గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ధరలు గురువారం ఉదయం ఆరు గంటల నుంచి అమల్లోకి వస్తాయి.

– న్యూస్‌టుడే, పాలకొండ

'జన్మభూమి'లో జూనియర్ కళాశాల విద్యార్థులు

పలాస పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం చిన్న బాడాంలో జరిగిన కార్యక్రమంలో పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు. వీరితో పాటు కళాశాల ప్రిన్సిపల్ (పూర్తి అదనపు బాధ్యతలు) చింతాడ శరత్‌బాబు, కళాశాల సమన్వయకర్త పాపారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

పలాస

చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ

బెండి, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : మండలంలోని బెండిలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానిక సంఘం పెద్ద హనుమంతు వెంకటరావుదొర ఆధ్వర్యంలో కానుకల పంపిణీ చేపట్టారు. వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పనిచేస్తున్న ముఖ్యమంత్రిని ఆశీర్వదించండి



పెసరపాడులో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గౌతు.శివాజీ

పలాస, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీ ఇంటి పెద్దకొడుకులా ఉంటూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని మీరంతా ఆయన క్షేమం కోసం ఆశీర్వదించాలని పలాస ఎమ్మెల్యే గౌతు.శ్యామసుందర శివాజీ అన్నారు. బుధవారం పురపాలక సంఘం పరిధిలో 4వ వార్డు పెసరపాడు, 5వ వార్డు చిన్నబడాం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్నారని అందులో భాగంగానే ఒంటరి మహిళ, ఆడ,మగ కానివారికి పింఛన్లు అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. ఈసందర్భంగా చంద్రన్న కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, పింఛన్లు పంపిణీ చేశారు. పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు జి.సూర్యనారాయణ, కౌన్సిలర్ కె.అరుణకుమారి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జి.కృష్ణారావు, తెదేపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.కామేశ్వరరావు, బి.నాగరాజు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు టి.రవిశంకర్‌గుప్తా, జిల్లా తెదేపా ప్రచార కార్యదర్శి పి.లోకనాథం, కోఆప్షన్‌సభ్యుడు ఎ.కృష్ణమూర్తి, పురపాలక సంఘం కమిషనర్ ఎన్.రమేష్‌నాయుడు, పట్టణ ప్రణాళిక అధికారి సత్యన్నారాయణ, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎన్.వి.రాజరాజేశ్వరి, తెదేపా నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

చీపురుపల్లి, అక్కుపల్లి,(వజ్రపుకొత్తూరు),న్యూస్‌టుడే: ప్రతీ అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పలాస నియోజకవర్గ ప్రత్యేకాధికారి కె.సూర్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చీపురుపల్లి, అక్కుపల్లి పంచాయతీల్లో తహసీల్దార్ ఎస్.రమణయ్య నేతృత్వంలో ఆయా సర్పంచులు భారతి, హైమావతి అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అంత్యోదయ రేషన్‌కార్డులు, పింఛన్ల, పక్కా గృహాలు మంజూరు చేయాలని వినతి పత్రాలు అందించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. పౌష్టికాహారం, సీమంతాల కార్యక్రమం చేపట్టారు. పీహెచ్‌సీ, పశువైద్యాధికారులు వైద్యశిబిరాలు నిర్వహించారు. ఎంపీపీ వసంతరావు, మండలప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంఈవో కృష్ణప్రసాదు, ఎంపీటీసీ సభ్యురాలు దేవాకమ్మ, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

మెట్టూరు జన్మభూమిలో వాగ్వాదం

మెట్టూరు, గుణుపల్లి, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : మండలంలోని మెట్టూరు, గుణుపల్లిలో ఎంపీడీవో వి.తిరుమలరావు నేతృత్వంలో సర్పంచులు ఎస్.రామలక్ష్మీ, జోగి తరుణీబాయి అధ్యక్షతన బుధవారం జన్మభూమి-మాఊరు నిర్వహించారు. తొలుత ముఖ్యమంత్రి సందేశం, ప్రమాణపత్రం చదివి విన్పించారు. అనంతరం ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చేపట్టిన అన్నప్రాసనం చేసి పోష్టికాహారంపై అవగాహన కల్పించారు. మెట్టూరులో సమావేశం ముగింపులో ప్రభుత్వ సంక్షేమపథకాలు సక్రమంగా అందించకుండా మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు జేజేరావు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని స్థానిక గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షుడు వి.గణపతి, మరికొందరు గ్రామస్థులు ఆరోపించారు. దీంతో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మత్స్యకార సంక్షేమ పథకాల పంపిణీలో ఏర్పడిన సమస్యపై కొంత సమయం వైకాపా, తెదేపా నాయకులు మధ్య రభస చోటుచేసుకుంది. అంతకుముందు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఎంపీపీ వసంతరావు, మండల ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు దేవాకమ్మ, ఉప తహసీల్దార్ అప్పలస్వామి, ఆదిబలిజ సంగం అధ్యక్షుడు ఎన్.జగన్నాథం, రామన్న, మోహనరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

అమలకుడియా, బంటుకొత్తూరు (కాశీబుగ్గ), న్యూస్‌టుడే: రాష్ట్రంలో సుస్థిరపాలన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు పి.విఠల్‌రావు పేర్కొన్నారు. పలాస మండలంలోని అమలకుడియాలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, పలువురుకి చంద్రన్న బీమా పథకానికి సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సభలో సర్పంచి కృష్ణమూర్తి, తహసీల్దార్ కల్యాణచక్రవర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు టి.గంగారాం, మాజీ ఎంపీపీ డి.కృష్ణమూర్తి నాయుడు పాల్గొన్నారు.

బెల్లుపటియా సభలో వాగ్వాదం

బెల్లుపటియా (మందస), న్యూస్‌టుడే : మందస మండలంలోని బెల్లుపటియాలో బుధవారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం రసాభసగా సాగింది. గ్రామానికి చెందిన శిలగాన ఆరుద్ర ఇటీవల మృతి చెందడంతో ప్రధాన మంత్రి చంద్రన్న బీమా పథకం ద్వారా రూ.5వేలు, రూ.1.95 లక్షల విలువ బీమా బాండ్లను ఎంపీటీసీ సభ్యురాలు అగ్గున రమణమ్మ, ఆమె భర్త మాజీ సర్పంచి సూర్యారావు అందజేశారు. దీనిపై సభలో చర్చ జరిగింది. ఆరుద్ర మృతిచెందిన వెంటనే బీమా పథకం కోసం అధికారులకు ఆన్‌లైన్‌లో తెలియపరిచానని, మంజూరయ్యాక ఆరుద్ర కుటుంబసభ్యులకు అందజేసే అవకాశం తనకు ఇవ్వకుండా వైకాపాకు చెందిన ఎంపీటీసీ, మాజీ సర్పంచి ద్వారా పంపిణీ చేయడంపై తెదేపా వర్గీయుడు డి.కృష్ణారావు వెలుగు అధికారులను ప్రశ్నించారు. దీంతో మాజీ సర్పంచి మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందజేసే హక్కు ఎంపీటీసీకి ఉన్నందున అందజేశామని పేర్కొనడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి విషమిస్తుండడంతో ఎంపీడీఓ చంద్రకుమారి చొరవచూపి ఇరువర్గాలకు సర్దిచెప్పి సభను నిర్వహించారు. సర్పంచి మాధవి, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



పొత్తంగి సభలో జన్మభూమి కార్యక్రమం గురించి చెబుతున్న తహసీల్దారు శ్యామసుందరరావు

సజావుగా జన్మభూమి సభలు

పొత్తంగి, సిరిపురం, బెల్లుపటియా, హొన్నాలి (మందస), న్యూస్‌టుడే : మందస మండలంలోని నాలుగు పంచాయతీ గ్రామాల్లో రెండోరోజు జన్మభూమి సభలు బుధవారం జరిగాయి. బెల్లుపటియా మినహా పొత్తంగి, సిరిపురంలో తహసీల్దారు పి.వి.శ్యామసుందరరావు, బెల్లుపటియా, హొన్నాలిలో ఎంపీడీఓ చంద్రకుమారి ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. సభల్లో పింఛన్లు, కాలనీ ఇళ్లు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఆయాగ్రామాల సర్పంచులు బోర హిమావతి, పి.అభిమన్య, మాధవి, ఉమాశంకర్, ఎంపీటీసీ సభ్యులు ఝాన్సీరాణి, రుద్రయ్య బోర వాసు పాల్గొన్నారు. పొత్తంగి, సిరిపురం సభలకు ఎంపీపీ దాసరి జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు సవర కుమారి, తెదేపా మండల అధ్యక్షులు దాసరి తాతారావు హాజరయ్యారు. సిరిపురం సభకు జన్మభూమి కార్యక్రమ నియోజకవర్గ పరిశీలకులు ఐఎఫెస్ అధికారి కె.సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సభలో ముఖ్యమంత్రి సందేశాన్ని ల్యాప్‌ట్యాప్‌లో లైవ్ ద్వారా ప్రజలకు వినిపించడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

అలరించిన విద్యార్థుల నృత్యాలు

అక్కుపల్లి, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : మండలంలోని అక్కుపల్లిలో తహసీల్దార్ రమణయ్య నేతృత్వంలో బుధవారం సర్పంచి హైమవతి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించాయి. భక్తి గీతానికి విద్యార్థిని కోడరిచా ప్రదర్శించిన భరతనాట్యం నృత్యం అందిరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు మరుగుదొడ్ల నిర్మాణాల వల్ల ప్రయోజనాలపై లఘు నాటిక ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కృష్ణప్రసాదు, ప్రాధానోపాధ్యాయురాలు కల్యాణి తదితరులు ఉన్నారు.



వైస్ ఎంపీపీ జేజేరావు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం



బెల్లుపటియా జన్మభూమి సభలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం



పలాస మండలం అమలకుడియాలో చంద్రన్న భీమా పత్రాలు అందజేస్తున్న విఠల్‌రావు

సేవలు స్ఫూర్తిదాయకం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా సంస్థల ద్వారా చేపడుతున్న సేవలు స్ఫూర్తిదాయకమైనవని ఎమ్మెల్యే శివాజీ పేర్కొన్నారు. కాశీబుగ్గ దరి పద్మనాభపురంలోని ప్రశాంతి సాయి సేవాసంస్థచే 36 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శివాజీ మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా, నిస్వార్థంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రాణదాతలుగా నిలుస్తున్నారన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు పి.విఠల్‌రావు, పురపాలక సంఘం కౌన్సిలర్ ఎం.కృష్ణారావు, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు టి.గంగారాం, మాజీ ఎంపీపీ డి.కృష్ణమూర్తినాయుడు, ప్రశాంతి సాయి సేవాసంస్థ ప్రతినిధులు సి.జె.రావు, రాంచరణ్, కూర్మారావు, రామారావు, కేప్స్ మెమోరియల్ సంస్థ కన్వీనర్ మాధవరావు, విశాఖపట్నం జిల్లా మంగళపాలెంనకు చెందిన గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శివాజీ

జాతీయ పోటీలకు డిప్యూటీ చీఫ్‌రిఫరీగా, మేనేజరుగా సిక్కోలు క్రీడా ప్రతినిధులు



పి.అజయ్ కుమార్



చాపర వేణుగోపాల్

పలాస క్రీడలు, న్యూస్‌టుడే: ఈనెల 5 నుంచి దిల్లీలోని గురుగావ్‌లో జరగనున్న సీనియర్ బాల్‌బ్యాడ్మింటన్ నేషనల్స్‌కు వివిధ విభాగాలలో ప్రతినిధులుగా సిక్కోలు మాష్టార్లు హాజరవుతున్నారు. నేషనల్ డిప్యూటీ చీఫ్‌రిఫరీగా పొగిరి జడ్పీ ఉన్నతపాఠశాల వ్యాయామవిద్య ఉపాధ్యాయుడు పి.అజయ్‌కుమార్, ఆంధ్ర జట్టు మేనేజరుగా జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి చాపర వేణుగోపాల్ ఎంపికయ్యారు. ఈ పోటీలు ఈనెల 9వరకూ జరగనున్నాయని వెల్లడించారు. వీరు బుధవారం దిల్లీ వెళ్లారు.

ఫీట్లు కాదు పాట్లు



రాళ్లలో ట్రాక్టరు చక్రాలు కూరుకుపోవడంతో ధాన్యం బస్తాలు కిందకు దించుతున్న దృశ్యం

పితాతొలి (మందస), న్యూస్‌టుడే : మందస మండలంలోని పితాతొలి రోడ్డుపై నెలకొన్న దుస్థితి ఇది. తారు రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా రెండు నెలల క్రితం జేసీబీ సహాయంతో తారుపొర తొలగించి వెట్‌మిక్స్ వేశారు. ప్రస్తుతం రైతులు పొలాల నుంచి ట్రాక్టర్లపై ధాన్యం ఇళ్లకు చేరుస్తున్నారు. అలా బుధవారం ఓ రైతు ట్రాక్టరుతో ధాన్యం తీసుకెళ్లాడు. పొలాల కంటే రోడ్డు ఎత్తులో ఉండడంతో ట్రాక్టరు చక్రాలు రోడ్డుపై వేసిన వెట్‌మిక్స్‌లో కూరుకుపోయాయి. ట్రాక్టరు రోడ్డుపైకి రాకపోవడంతో ధాన్యం బస్తాలు కిందకు దించి ట్రాక్టరును రోడ్డుపైకి నెట్టడానికి అవస్థలు పడ్డారు. అదే సమయంలో ఓ ఆటో ఆ రోడ్డులో వెళ్తూ రోడ్డుపై అడ్డగాఉన్న ట్రాక్టర్‌ను తప్పించుకొని వెళ్తూ అదుపుతప్పింది. చోదకుడు ట్రాక్టరు వైపు చూసుకొని నడపడంతో పొలాల వైపు వెళ్తుండడంతో అక్కడ ఉన్నవారు కేకలు వేయడంతో ఆటో డ్రైవరు అప్రమత్తమై బ్రేకు నొక్కడంతో అంచులో నిలబడింది. ఆటోలో డ్రైవరు మినహా ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తృటిలో తప్పినట్లయ్యింది.

పలాస

చంద్రన్న బీమా సొమ్ము అందజేత

పలాస, న్యూస్‌టుడే : పురపాలక సంఘంలో 15వ వార్డులో చంద్రన్న బీమా నగదు అందజేశారు. బుధవారం ఉదయం 15వ వార్డుకు చెందిన జె.రామారావు మృతి చెందటంతో ఆయన భార్య భాగ్యలక్ష్మికి కౌన్సిలర్ డి.శ్రీకాంత్ రూ.5వేలు నగదు అందజేశారు. బీమామిత్ర తులసీ, సూరి, బి.మధుబాబు, సిఐటియు నాయకులు ఎన్.గణపతి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శప్రాయం



హరిపురంలో పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మహిళా ఉపాధ్యాయులు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: సావిత్రిభాయ్ పూలే సామాజిక ఉద్యమకారిణిగా, భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా స్ఫూర్తి దాయకమైన సేవలందించారని, అందుకే ఆమె ఆదర్శనీయమని పలువురు యూటీఎఫ్ మహిళా ప్రతినిధులు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుక కాశీబుగ్గ సాయికాలనీ పాఠశాలలో బుధవారం యూటీఎఫ్ మహిళా విభాగంచే నిర్వహించారు. తొలుత సావిత్రిబాయి పూలే పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా యూటీఎఫ్ ప్రతినిధులు సత్యవతి, లక్ష్మి, జయప్రద, పద్మలు మాట్లాడారు. రామతులసీ, వాసంతి, శ్రీదేవి, పార్వతి, హారిక, గున్నమ్మ, శార్వాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే పలాస మండలం బ్రాహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినులు సువర్ణకుమారి, పద్మ, వాసంతిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పాణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పలాస పట్టణం, న్యూస్‌టుడే: సావిత్రీబాయిపూలే జన్మదినాన్ని పురస్కరించుకొని పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా ఉపాధ్యాయినులు సంయుక్తరాణి పట్నాయక్, గీతారాణి పాడి, బాలామణి, శాంతి, మాలతీబాయి, సావిత్రి, రమణమ్మ, సంజుక్తాకుమారి, ఉమామహేశ్వరి, సుమలతలను సన్మానించారు. విద్యార్థులు సాంస్కృతిక అభినయాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు తమ్మినాన చిట్టిబాబు, సిబ్బంది కార్యదర్శి రోణంకి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పీజేపురం, అనంతగిరి(వజ్రపుకొత్తూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా గుర్తింపుపొందిన బహుజనుల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే అని ప్రధానోపాధ్యాయుడు డి.ధనుంజయరావు చెప్పారు. వజ్రపుకొత్తూరు మండలంలోని పీజేపురం, అనంతగిరి ప్రాధమికోనత్నత పాఠశాలలో పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పూలే జయంతి నాడు రాష్ట్రప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటుందన్నారు. సతీసహగమనం, బాల్యవివాహాలు, వితంతు పునర్వివాహాలు వంటి సామాజిక అంశాలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతగిరిలో ప్రధానోపాధ్యాయుడు అనంత పద్మనాభం నేతృత్వంలో ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు అప్పలస్వామి, ఎల్.డిల్లేశ్వరరావు, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యం

హరిపురం, పి.ఎస్.పురం (మందస), న్యూస్‌టుడే : విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యమని చాటిచెప్పిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని, ఆమె జీవితం ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ దాసరి జయలక్ష్మి అన్నారు. హరిపురంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో 'జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'ను బుధవారం నిర్వహించారు. ఎంపీపీ పాల్గొని మహిళా సమాజాభివృద్ధికి పూలే దంపతులు చేసిన సేవలు, కార్యక్రమాలను చెప్పారు. ఈసందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. యూటీఎఫ్ మహిళా అధ్యక్షురాలు కె.కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అకడమిక్ జిల్లా సభ్యులు కె.మాధవరావు, అధ్యక్ష, కార్యదర్శులు జయరాంమాలి, రమేష్, పరమేశ్వరరావు, ఎన్.తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పొత్తంగి-సిరిపురం ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు సుందరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చినడోకులపాడు, నగరంపల్లి, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : మండలంలోని చినడోకులపాడు ప్రాథమిక పాఠశాల వద్ద సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నగరంపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వీర్రాజు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈవో కృష్ణప్రసాదు, సర్పంచి లక్ష్మణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఉషారాణి, యూటీఎఫ్ శాఖ జిల్లా కార్యదర్శి చిట్టిబాబు, మండల అధ్యక్ష, కార్యదర్శి డిల్లేశ్వరరావు, జయరాం, తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరిలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



కాశీబుగ్గలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పిస్తున్న మహిళా ఉపాధ్యాయినులు

కిడ్నీ రోగులను ఆదుకుంటాం



పల్లిసారధిలో కిడ్నీ రోగులకు మందులు అందజేస్తున్న దృశ్యం

పల్లిసారధి, అక్కుపల్లి, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : మిషన్ ఉద్దానం ద్వారా గ్రామాల్లోని పేద కిడ్నీ రోగులను ఆదుకునేలా కృషి చేస్తున్నట్లు ఆసంస్థ ప్రతినిధి డా.వి.దుర్గారావు పేర్కొన్నారు. మిషన్ ఉద్దానం ఎన్ఆర్ఐ(అమెరికా) స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పల్లిసారధి, అక్కుపల్లిలో కిడ్నీ రోగులకు రూ.15 లక్షల మందులను ఉచితంగా ఇచ్చారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కిడ్నీ వ్యాధి బారినపడి చాలా కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నారన్నారు. అందుకు తగినంత సహాయం మందుల ద్వారా అందించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అలాగే కిడ్నీ వ్యాధికి గల మూలాలను అధ్యయనం చేస్తున్నట్లు ఎన్ఆర్ఐ వైద్య బృందం చెప్పారు. కిడ్నీ రోగులను ఆదుకోవడంలో ముందుకురావడం ఊరటనిస్తుందని, ఈసందర్భంగా సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు ఉప్పరపల్లి నీలవేణి, తెదేపా మండల మాజీ అధ్యక్షుడు ఉదయకుమార్, సర్పంచులు లలిత, హైమవతి, అమెరికా వైద్యులు కుమార్ కొత్తపల్లి, రవి ఆకుల, సందీప్ పాల్గొన్నారు.

భోగాపురం విమానాశ్రయం సీఈవోగా టి.ఎస్.ప్రసాద్

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: పలాస డివిజన్ ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి కార్యనిర్వాహక ఇంజినీరుగా పనిచేస్తున్న టి.ఎస్.ప్రసాద్‌ను విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ సంస్థ (లిమిటెడ్) ముఖ్య కార్యనిర్వాహక అధికారి (సీఈవో)గా డిప్యూటేషన్‌పై నియమిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి బుధవారం జీవో ఆర్‌టీ నెం. 10 జారీ చేశారు. టి.ఎస్.ప్రసాద్‌ను ఒక ఏడాది కాలానికి నియమించారు.

అలరించిన క్రీడా పోటీలు

తబాక జుకీఐు,్వాగీకొ: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పలాస మండలంలోని బొడ్డపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వాలీబాల్, క్యారమ్స్ పోటీలను బుధవారం నిర్వహించారు. ముగ్గుల పోటీలూ జరిగాయి. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఎం.రామారావు, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ ఎస్.గుణవంతరావు, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.ఆర్.రాంజీ, గ్రామ కార్యదర్శి పి.జానకి పాల్గొన్నారు.

ఎస్టీలో చేర్చే వరకు నిరసనలు

ఎం.గడూరు, (వజ్రపుకొత్తూరు) అక్కుపల్లి, న్యూస్‌టుడే : మత్స్యకారులను ఎస్టీలో చేర్చే వరకు నిరసనలు తప్పవని సాధన కమిటీ ప్రతినిధులు అన్నారు. బుధవారం మండలంలోని ఎం.గడూరులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని ర్యాలీ చేపట్టారు. ఎస్టీలో చేర్చడంతో ఆర్థికంగా బలోపేతం కాగలరని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు నరహరి, రమేశ్, పాపారావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అక్కుపల్లి, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రవాసాంధ్ర సంఘం (భిలాయి) మత్స్యకార ఐక్య వేదిక నాయకులు సాగూరు నారాయణస్వామి, మడ్డు లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు బుధవారం మండలంలోని అక్కుపల్లిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో తహసీల్దార్ రమణయ్యకు వినతి పత్రం అందించారు.

క్రీడల్లో విద్యార్థినులు మరింత రాణించాలి



పాతటెక్కలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందిస్తున్న సర్పంచి రమణమూర్తి

పాతటెక్కలి(వజ్రపుకొత్తూరు గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని, పాతటెక్కలి ఉన్నత పాఠశాల విద్యార్థినులు హేండ్‌బాల్ క్రీడలో జాతీయస్థాయిలో రాణిస్తుండడం అభినందనీయమని సర్పంచి పి.శివప్రసాద్ అన్నారు. వజ్రపుకొత్తూరు మండలంలోని పాతటెక్కలి ఉన్నత పాఠశాలలో గురువారం ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులతో పాటు దాతలు క్రీడాకారిణులకు ఇచ్చిన క్రీడా దుస్తులను ఆయనతో పాటు ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఎర్రన్నాయుడు అందించారు. స్థానిక పాఠశాలలోని మైదానం అభివృద్ధి విషయమై సర్పంచి రమణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మైదానం వృద్ధికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఎంపీడీవో చెప్పినట్లు తెలిపారు. పీడీ రమేష్, చిన్నబాబు, జన్మభూమి కమిటీ సభ్యుడు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పలాస: పురపాలక సంఘం పరిధిలో 5వ వార్డు చిన్నబడాం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. బుధవారం పాఠశాల ఆవరణలో కౌన్సిలర్ కె.అరుణకుమారి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బి.శుభాష్, ఎన్.షన్ముఖరావు, బి.కృష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో కాలిపోయిన ధాన్యం

సాబకోట (మందస): మండలం సాబకోట పంచాయతీ సవరరాజపురానికి చెందిన మాజీ ఎంపీపీ సవర కామేశు కళ్లంలో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈప్రమాదంలో 36 క్వింటాళ్ల బస్తాల ధాన్యం కాలి బూడిదయ్యాయి. మంటలెలా రేగాయో తెలియడం లేదని, నిద్రలో ఉండగా ప్రమాదం జరిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టరు అప్పలరాజు బుధవారం బాధితుడిని పరామర్శించారు.

విద్యుదాఘాతంతో ఇద్దరికి గాయాలు

బహాడపల్లి (మందస), న్యూస్‌టుడే : మందస మండలంలోని బహాడపల్లిలో బుధవారం విద్యుదాఘాతానికి గురైడమిరియాకు చెందిన తాపీమేస్త్రీలు శీర అశోక్, జి.దుర్యోధనకు గాయాలయ్యాయి. ఓ ఇంటి నిర్మాణపనులు చేపడుతున్న వీరి దాబాపై ఇనుప రాడ్లు పైకి లేపగా పైనుంచి ఉన్న విద్యుత్తు తీగలను అంటుకొని ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. బాధితులను 108లో పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

వినతులపై స్పందించాలి



మాట్లాడుతున్న వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త డా.ఎస్.అప్పలరాజు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో వస్తున్న వినతులపై యంత్రాంగం స్పందించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డా.ఎస్.అప్పలరాజు పేర్కొన్నారు. కాశీబుగ్గలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. గత జన్మభూమిలో అందిన వినతులు 75శాతం వరకు పరిష్కారం కాలేదన్నారు. పాత వినతులు పక్కనపెట్టి తాజాగా ప్రభుత్వం మరోమారు ప్రజల్ని మోసగించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధితో ఏటా వేలాది మంది మృత్యువాత పడుతున్నా ప్రభుత్వం కంటితుడుపు చర్యలు తీసుకుంటుందన్నారు. వజ్రపుకొత్తూరు మండలంలో జూనియర్ కళాశాల హామీ మరిచారన్నారు. మత్స్యకారులకు జట్టీలు ఏర్పాటుచేయాలన్నారు. వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడు డి.మధుకేశవరావు, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు డి.శ్రీకాంత్, ఎం.కుమారస్వామి పాల్గొన్నారు.

7న నిర్వాసితులకు జన్మభూమి గ్రామసభ

హిరమండలం, న్యూస్‌టుడే : సుభలయ ఆర్‌ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న వంశధార నిర్వాసితులకు ఈనెల 7న సుభలయ ఆర్‌ఆర్ పునరావాస కాలనీలోని సామాజిక భవనంలో జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.రామస్వామి తెలిపారు.

పాతపట్నం

చంద్రన్న బీమాతో ప్రయోజనం

పాతపట్నం, న్యూస్‌టుడే: చంద్రన్న బీమాతో పేద కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పైల లక్ష్మయ్య పేర్కొన్నారు. బుధవారం పాతపట్నం కోటగుడ్డికాలనీకు చెందిన కె.చిన్నమ్మికి రూ. 5 వేలు తక్షణ సహాయాన్ని అందించారు. భర్త కవిటి తౌడు ఇటీవల మరణించగా ఈ పథకం వర్తించినట్లు ఆయన తెలిపారు.

సంక్షేమమే తెదేపా లక్ష్యం..

రెండో రోజు జన్మభూమి- మా ఊరు కార్యక్రమం..



కొత్తూరు: హంసలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కొత్తూరు, న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వ పథకాల్ని అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని మండల తెదేపా అధ్యక్షులు మాతల గాంధీ, ప్రత్యేకాధికారి డైజీలు అన్నారు. మండలంలోని దిమిలి, కుద్దిగాం గ్రామాల్లో తహసీల్దార్ ఎం.సావిత్రి నేతృత్వంలో, హంస, అల్తి గ్రామాల్లో ఎంపీడీవో రాజేశ్వరరావుల ఆధ్వర్యంలో బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ముందుగా సీఎం ప్రసంగం తర్వాత ప్రతిజ్ఞ చేశారు. ఇందులో పాల్గొన్న వీరు మాట్లాడుతూ గ్రామసభలను గ్రామాభివృద్ధికి చక్కటి వేదికగా ఉపయోగించుకోవాలని కోరారు. సర్పంచులు దారపు కృష్ణారావు, నెల్లి అమృత, కొమరాపు వెంకట్రావు, జన్ని వజ్రంల ఆధ్వర్యంలో ఈ సభల్ని నిర్వహించారు. ఇందులో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తమ సమస్యలను విన్నవించారు. ఇళ్ల, పింఛన్లు, రేషన్‌కార్డులు, ఉపాధి బిల్లులు, ఇంకుడుగుంతల బిల్లులు చెల్లించాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గోవిందరావు, నీలిమ తదితరులు పాల్గొన్నారు. దిమిలిలో అర్హులకు రేషనుకార్డులివ్వాలని ప్రజలు అధికారులను నిలదీశారు. వీటన్నింటినీ పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

పాతపట్నం, న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందేలా చేసేందుకు ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని ఉత్తర కోస్తా చీఫ్ ఇంజినీరు ఎం.టి.రాజు అన్నారు. బుధవారం ప్రత్యేకాధికారి అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం ఎమ్మెల్యే కలమట మాట్లాడుతూ గ్రామస్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామస్థులు ఎత్తిపోతల పథకం కావాలని కోరడంతో ప్రభుత్వానికి నివేదిస్తానని సీఈ తెలిపారు. అనంతరం ఈ గ్రామంలో ఎమ్మెల్యే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.వేణుగోపాలరావు, అధికారులు పాల్గొన్నారు. బడ్డుమర్రి పంచాయతీలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే కలమట, సీతంపేట ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జె.సి.పేట గ్రామస్థులు మాట్లాడుతూ తాగునీరు కలుషితం కావడంవల్ల కిడ్నీల వ్యాధులు సోకుతున్నాయని, పలువురు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. దీనిపై పీవో మాట్లాడుతూ వారం రోజుల్లో తాగునీటి పథకాన్ని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సరియాపల్లి నుంచి బీముడిపేట వరకు రహదారి మంజూరు చేస్తామని, మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రజలు ముందుకు రావాలన్నారు. పలువురు ఏనేటి కొండ కులాలకు చెందిన వారు మాట్లాడుతూ విద్యార్థులకు కులధ్రువపత్రాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలో తగు చర్యలు చేపట్టడతామని పీవో తెలిపారు. బడ్డుమర్రిలో 85, పెద్దలోగిడిలో 43, సరాళిలో 8, చంగుడి పంచాయతీలో 17 వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.



హిరమండలం : గులుమూరులో నృత్యం చేస్తున్న విద్యార్థులు



పాతపట్నం : మాట్లాడుతున్న ఉత్తరకోస్తా సీఈ ఎం.టి.రాజు

హిరమండలం, న్యూస్‌టుడే : గులుమూరు గ్రామంలో బుధవారం సర్పంచి యు.రవికుమార్ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామ సభను నిర్వహించారు. ఎంపీడీవో వి.రామస్వామి, ప్రత్యేకాధికారి లక్ష్మణరావు, ఇతర శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలు వివరించారు. మండల పరిషత్తు ప్రత్యేక ఆహ్వానితులు జి.చిట్టిబాబు, మండల తెదేపా అధ్యక్షుడు జి.జగన్మోహనరావు, జడ్పీటీసీ భర్త ఎల్.లక్ష్మణరావు, జన్మభూమి కమిటీసభ్యుడు కె.అప్పలరాజులు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపాధి హామీ జాబ్ కార్డులు, రుణమాఫీ పథకం పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గులుమూరు జడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. రంగోలి పోటీల్లో పాల్గొన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలపై కళాజాత నిర్వహించారు. ఎన్టీఆర్ ఇల్లు, పింఛన్లు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు. భగీరథపురం పంచాయతీలో సర్పంచి ఎం.రామలింగేశ్వరరావు అధ్యక్షతన తహసీల్దారు ఎం.కాళీప్రసాద్ జన్మభూమి-మాఊరు గ్రామ సభ నిర్వహించారు. లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందజేశారు. పింఛన్లు, ఇల్లు మంజూరు చేయాలని గ్రామస్థులు వినతిపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాడుపల్లి(మెళియాపుట్టి), న్యూస్‌టుడే : మండలంలోని జాడుపల్లి, పెద్దపద్మాపురం, నడసంద్ర గ్రామపంచాయతీలలో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సలాన మోహనరావు, సీతారాములు, మాడుగుల రామారావు పాల్గొని మూడేళ్లుగా ప్రభుత్వం ఎదురుకొన్న ఆర్థిక ఇబ్బందులు, ఇచ్చిన హామీలు అమలు చేసిన తీరును ప్రజలకు వివరించారు. దీనబంధుపురం పంచాయతీలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో నాయకులు అనపాన రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఇప్పిలి కృష్ణారావు, లింగాల విజయమ్మ, తాలాబత్తులు సరస్వతి, సంతోషి, పోలమ్మ, జె.కన్నబాబు, కదాంబాల పైడిరాజు, కోదండరావు, లింగాల సంజీవరావు, రుగ్మాంధరరావు, ఘనశ్యామ్, గంటా డిల్లీరావు, సోమేశ్వరరావు, చలమయ్య, సలాన చిరంజీవి పాల్గొన్నారు.

ముంగెన్నపాడులో రగడ

ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: నాలుగో విడత జన్మభూమిలో పంపిణీ చేసిన కార్డులకే సరకులు పంపిణీ చేయలేదు.. మళ్లీ ఐదో విడత జన్మభూమి అంటూ ఇలాంటి కార్డులు పంపిణీ చేయడం ఎందుకని ముంగెన్నపాడు గ్రామస్థులు ప్రజాప్రతినిధులను, అధికారులను నిలదీశారు. బుధవారం ముంగెన్నపాడు గ్రామంలో సర్పంచి యారబాటి రాంబాబు అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ అర్హులకు పింఛన్లు మంజూరు చేయలేదని, గ్రామంలో సీసీ రహదారులు, కాలువలు లేక ఇక్కట్లు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని వాపోయారు. ప్రసంగాలకే తప్ప ఉపయోగపడని జన్మభూమి గ్రామసభలు ఎందుకు నిర్వహించాలని ప్రశ్నించారు. దీంతో కొద్దిసేపు గందరగోళం ఏర్పడింది. అన్నిశాఖలపై సమీక్ష జరపకుండానే గ్రామసభ ముగించేశారు. ఈ కార్యక్రమంలో జి.రాజారావు, ఒమ్మి కృష్ణవేణి, వెలమల సుగుణ, శివ్వాల కిషోర్‌బాబు, మక్కా జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఎన్‌పేట : ముంగెన్నపాడులో నిలదీస్తున్న గ్రామస్థులు

శిథిల భవనంలోనే జన్మభూమి

ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే : ఎల్‌ఎన్‌పేట మండలం ముంగెన్నపాడు ప్రాథమికోన్నత పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. బుధవారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఈ శిథిలభవనంలోనే నిర్వహించారు. 2014 ఏడాది అదనపు పాఠశాల భవనం నిర్మాణం కోసం రూ.16లక్షలు నిధులు విడుదల చేసినా, ప్రభుత్వ స్థలం ఉన్నా, గ్రామ రాజకీయాల కారణంగా భవన నిర్మాణం జరగలేదు. ఇటీవల ఎస్‌ఎస్‌ఏ బృందం వచ్చి ఆ భవనంలో తరగతులు నిర్వహించవద్దని ఆదేశాలు జారీ చేశారు. అయితే జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమాన్ని ఇక్కడే నిర్వహించినా ఈ భవన సంగతిని పట్టించుకోనేలేదు. జిల్లా అధికారులు స్పందించి నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



శిథిలభవనంలోనే నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం

సేవాతత్వం కలిగి ఉండాలి

మిరియాపల్లి(ఎల్‌ఎన్‌పేట), న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థి సేవాతత్వం కలిగి ఉండాలని ఎల్‌ఎన్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు ఆర్.భగవాన్ పేర్కొన్నారు. బుధవారం మిరియాపల్లి గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో ప్రత్యేక సేవాశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కోసం విద్యార్థులు, యువత ముందుకురావాలని కోరారు. ఎన్‌ఎస్‌ఎస్ పథకంపై పీవో శోభన్‌బాబు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు రాజారావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.యుగంధర్, అధ్యాపకులు విశ్వేశ్వరరావు, గజపతి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భాగవాన్‌దాస్

నియోజకవర్గంతో ప్రత్యేక అనుబంధం

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం నియోజకవర్గ ప్రజలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని వైకాపా నాయకురాలు నందమూరి లక్ష్మీపార్వతి పేర్కొన్నారు. ఇటీవల ఉమామహాల్ యజమాని ఎస్.జయప్రకాష్ రెడ్డి మృతి చెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించేందుకు బుధవారం ఆమె పాతపట్నం వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1996లో పోటీ చేస్తే ఎమ్మెల్యేగా ఈ ప్రజలు ఎన్నుకున్నారని, మూడున్నరేళ్ల ఇక్కడ అభివృద్ధిని చేసేందుకు అవకాశం లభించిందన్నారు. రాజకీయంగా తొలి అడుగులు నేర్చింది పాతపట్నంలోనేనన్నారు. ప్రజలకు హామీలు ఇచ్చి గెలిచిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ఎటువంటి హామీలను నెరవేర్చడంలేదన్నారు. గొలుసు దుకాణాలు మూసివేత, రైతు రుణమాఫీ, డ్వాక్రా సంఘాల రుణమాఫీ వంటికి చేయకపోవడం ప్రజలను మోసం చేయడం అవుతుందన్నారు. ప్రజలు ఆయన తీరుపై అసంతృప్తిగా ఉన్నారన్నారు. వైద్య సేవలు అరకొరగా ఉన్నాయని, రాష్ట్రంలో అవినీతి, నేరాలు పెరిగాయన్నారు. మహిళలపై దాడులను అరికట్టేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. ఈమె వెంట వై.కా.పా. మండల కన్వీనర్ డా. రేగేటి షణ్ముఖరావు, కె.అర్జునుడు, జానకమ్మతోపాటు పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నందమూరి లక్ష్మీపార్వతి

శతశాతం ఫలితాలు సాధనకు కృషి

హిరమండలం, న్యూస్‌టుడే : పదోతరగతిలో శతశాతం ఉత్తీర్ణతతోపాటు 10కి 10పాయింట్లు అధికశాతం మంది విద్యార్థులు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు ఎంఈవో కె.రాంబాబు తెలిపారు. బుధవారం గులుమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. పదికి పది పాయింట్లు సాధించిన వారికి నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. మండలంలో 6 ఉన్నత పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు పాఠశాలకు ఐదుగురు చొప్పున 30 మందికి కేజీబీవీ పాఠశాలలో సెలవుదినాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. సంక్రాంతి సెలవుల తరువాత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలతో కలిసి రాత్రి సమయాల్లో పదోతరగతి విద్యార్థుల ఇళ్లను సందర్శించి వారి అభ్యాసంపట్ల చైతన్యం చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.కృష్ణారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.



సాధిస్తామని చేయెత్తి చెబుతున్న విద్యార్థులు

పాతపట్నం



పట్టణ కమిటీ అధ్యక్షుని పుట్టిన రోజు వేడుకలు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం పంచాయతీ తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షులు పైల బాబ్జి పుట్టిన రోజు వేడుకలు బుధవారం జరిగాయి. పాతపట్నం శాసనసభ్యుని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి బాబ్జి చేతుల మీదుగా కేక్‌ను కత్తిరించారు. అనంతరం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు కేక్‌ను తినిపించారు.

సావిత్రి బాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త



అవలంగిలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచి ఎల్ లక్ష్మణరావు

హిరమండలం, న్యూస్‌టుడే : సావిత్రి బాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని ప్రధానోపాధ్యాయులు మూర్తి పేర్కొన్నారు. బుధవారం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలేసి నివాళి అర్పించారు. కోరాడ కాలనీ(సుభలయ ఆర్‌ఆర్ కాలనీ) ప్రభుత్వ ఆదర్శ ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పింద్రువాడ కాలనీ ఎంపీయూపీలో ప్రధానోపాధ్యాయులు ఎన్.అప్పారావు, ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

అవలంగి పాఠశాల సముదాయంలో: అవలంగి పాఠశాల సముదాయంలో బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. సర్పంచి ఎల్.లక్ష్మణరావు, జడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రబూషన్, ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పాఠశాల సముదాయం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల మహిళా ఉపాధ్యాయులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు కె.కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

పాతపట్నం, న్యూస్‌టుడే: సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా మండలం పెద్దసీది ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఎం.రాజ్యలక్ష్మిని రామరాజు ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు పి.రామరాజు ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్నాల విశ్వనాధం, ప్రధానోపాధ్యాయులు డి.జీవనరావు, ఇప్పిలి ధనుంజయ, ప్రధానోపాధ్యాయులు యు.ధర్మారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

కొత్తూరు, న్యూస్‌టుడే: ఉత్తమ మహిళా ఉపాధ్యాయులు సావిత్రిభాయిపూలే ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంపీడీవో పి.రాజేశ్వరరావు, ఎంఈవో కె.త్రినాథరావు, హెచ్‌ఎం ఎం.మయూరిమణిలు పేర్కొనానరు. మండలంలోని కొత్తూరు, మెట్టూరు గ్రామాల్లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలు సావిత్రిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కొత్తూరులో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మెట్టూరులో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులందరికీ సన్మానం చేసి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, దళిత సంఘ నాయకులు బి.కృష్ణారావు పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: మహిళా లోకానికే సావిత్రిభాయ్ పూలే స్ఫూర్తిగా నిలిచారని ఠాగూర్ ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పెద్దకోట వెంకటరావు పేర్కొన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని శ్రీనివాస్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల్లో 20ఏళ్లుగా ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న వాణిశ్రీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు డి.సుజాత, తవుడు తదితరులు పాల్గొన్నారు.

చాపర(మెళియాపుటి), న్యూస్‌టుడే: చాపర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో యుటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దేవేందర్రావు, జి.మణిమాల, గణపతిరావు, ఎంవీ రమణ, అంకడాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


కొత్తూరు: మెట్టూరులో మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం


ఎల్ఎన్‌పేట : శ్రీనివాస్‌నగర్‌లో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న వెంకటరావు


మెళియాపుట్టి : చాపరలో ప్రసంగిస్తున్న ఎంఈవో దేవేంద్రరావు

రూ.4 కోట్లతో గిరిజన గ్రామాలకు రహదారులు

పాతపట్నం, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాలకు మెరుగైన రహదారులను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని పాతపట్నం శాసన సభ్యుడు కలమట వెంకటరమణమూర్తి, సీతంపేట ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్‌లు పేర్కొన్నారు. బుధవారం పాతపట్నం మండలం బడ్డుమర్రి పంచాయతీ పరిధిలోని సుమారు ఎనిమిది గ్రామాలకు ప్రయోజనం కలిగే రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొన్ని దశాబ్దకాలంగా కొండలపైకి వెళ్లేందుకు రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇటువంటి వారికి ఈ రహదారులు ప్రయోజనం కలిగిస్తాయన్నారు. పెంగుడవాడ నుంచి కోణంగికి రూ.68.10 లక్షలు, కోణంగి నుంచి భీముడిపేటకు రూ.72.96 లక్షలు, భీముడిపేట నుంచి ముదుల్లపేటకు రూ.72.96 లక్షలు, మర్రిపాడు నుంచి చీపురుగుడ్డికి రూ.46.40 లక్షలు, రాజన్నపేట నుంచి బాసిగిట్టంగికి రూ.68.76 లక్షలు, సవరసొర్లంగి నుంచి బాసిగిట్టంగికి రూ.68.40 లక్షలు, మల్యాపేట నుంచి పెద్దగొట్టంగికి రూ.35.70 లక్షలను వినియోగించి రహదారులను నిర్మించనున్నట్లు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొల్ల శారద, డీసీసీబీ డైరెక్టర్ ఎం.శ్యాంసుందరరావు, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పైల లక్ష్మయ్య, ఏఎంసీ మాజీ ఛైర్మన్ కొంచాడ వీరభద్రరావు, ఎంపీటీసీ బి.నీరజాక్షి, సర్పంచి పి.వరలక్ష్మితో పాటు పలువురు తెదేపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


రాజన్నపేట రహదారికి శంకుస్థాపన

పచ్చ చొక్కాలకే పథకాలు..


బలదలో సమస్యలు తెలుసుకుంటున్న వైకాపా నియోజకవర్గ బాధ్యులు రెడ్డి శాంతి

బలద (కొత్తూరు), న్యూస్‌టుడే: పచ్చ చొక్కాల వారికే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని వైకాపా నియోజకవర్గ బాధ్యులు రెడ్డిశాంతి పేర్కొన్నారు. మండలంలోని బలద గ్రామంలో బుధవారం రచ్చబండ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఆమె గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వైకాపాని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సారిపల్లి ప్రసాదరావు, మర్లు తిరుపతిరావు, పార్టీ నాయకులు రేగేటి కన్నయ్య, కె.సంజీవరావు, దూళి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆహారంపై చిన్నచూపు వద్దు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంపై చిన్నచూపు వద్దని ఆమదాలవలస ఐసీడీఎస్ పీవో నళినీదేవి పేర్కొన్నారు. బుధవారం ముంగెన్నపాడు గ్రామంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నఅమృత హస్తం పథకం కింద కేంద్రాలో ఏర్పాటు చేసిన భోజనాలకు లబ్ధిదారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఒమ్మి కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యురాలు వెలమల సుగుణ, ఐసీడీఎస్ పర్యవేక్షరాలు అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం.. నీరు వృథా



తాగునీటిపైపులైను కోసం చెరువులో నీటిని తోడుతూ..

కొత్తూరు, న్యూస్‌టుడే : మెగా తాగునీటి పైపులైను లీకేజీని సరిచేసేందుకు చెరువులో నీటిని కొంతమేర తోడాల్సిన దుస్థితి ఏర్పడింది. మండలంలోని పారాపురం గ్రామానికి సమీపంలో బుధవారం ఈ పరిస్థితి చోటుచేసుకుంది. మెగాతాగునీటి పథకం నుంచి 20 గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నారు. కొత్తూరు నుంచి గూనబద్ర గ్రామానికి వెళ్లే రహదారిలో పారాపురం కుప్పులోడు చెరువు వద్ద పైపులైను జాయింట్ ఉంది. ఇది లీకవ్వడంతో ఇటీవల తాగునీటి పథకానికి నీరందక ఇబ్బంది ఏర్పడింది. దీనిపై అధికారులు స్పందించి సరిచేసేందుకు ఉపక్రమించారు. గత రెండు రోజులుగా చెరువులోని నీటిని ఇంజిన్లు పెట్టి బయటకు తోడుతున్నారు. పైపులైను సరిచేసి, తాగునీరు ఇచ్చేందుకు నీటిని బయటకు పంపించే దుస్థితి నెలకొంది. పథకం ఏర్పాటులో అధికారులు అనాలోచిత నిర్ణయం కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది. దీనిపై గ్రామీణ నీటిసరఫరా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

పింఛను సాధించే వరకూ పోరాటం

కొత్తూరు, న్యూస్‌టుడే : పింఛను సాధించే వరకూ పోరాటం చేస్తామని పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు స్పష్టం చేశారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ అన్ని తాలుకా కేంద్రాల్లో నిర్వహించే ధర్నా విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పింఛను సాధన (తాలుకా) కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనరుగా పి.బాలరాజు, సభ్యులుగా బోడ శ్రీను, బర్రి పురుషోత్తం, ఆర్.ఆర్.మహంతి, ధర్మారావు, కె.శాంతారాంలతోపాటు 15 మందికి సభ్యులుగా, సలహాదారులుగా డి.లక్ష్మినృసింహం, డి.ప్రకాశరావు, ఎల్.లక్ష్మణరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉన్నత విద్యావంతులు కావాలి...


చక్రపతిని సత్కరిస్తున్న డైరెక్టర్ ఎస్.మధుబాబు, ఇతరులు

పాతపట్నం, న్యూస్‌టుడే: ఉన్నత చదువులను చదువుకుని విద్యావంతులుగా తయారు కావాలని ప్రముఖ ఆర్థికవేత్త, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా. కొండాల చక్రపతి అన్నారు. బుధవారం పాతపట్నంలో మహేంద్ర డైట్ కళాశాల తొలి సంవత్సర అభ్యర్థులకు స్వాగతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చక్రపతి డైట్ తరగతులకు హాజరవుతున్న అభ్యర్థులకు డీఎస్సీ సాధనకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. అనంతరం మహేంద్ర విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా డైట్ అభ్యర్థులు పలు సినీగేయాలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి

సన్మానాలు ఎవరికి చేయాలి?

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే : సర్వం త్యాగం చేసి కట్టుబట్టలతో పునరావాస కాలనీలకు వచ్చిన నిర్వాసితులకు కాకుండా కనీస మానవత్వం లేకుండా, సమస్యలు పరిష్కరించకుండా వారిని పునరావాస కాలనీలకు తరలించిన జిల్లా కలెక్టర్‌కు, అధికారులకు సన్మానాలు చేయటం అన్యాయమని రైతు కూలీ సంఘం నాయకురాలు తాండ్ర అరుణ పేర్కొన్నారు. బుధవారం పాడలి, తులగాం పునరావాస కాలనీల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి వరకు అధికారులు గ్రామాలను తొలగించకుండా ఉంటే సంక్రాంతితోపాటు చలి తీవ్రత తగ్గి ఉండేదని నిర్వాసితులకు అగచాట్లు తప్పేవని పేర్కొన్నారు. కోరిన చోట పునరావాసం కల్పించకుండా పాత గ్రామాలను తొలగించటం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ధర్మ, పి.శ్రీనివాసరావు, బి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

మన ఆరోగ్యం మన చేతులోనే..

మెళియాపుట్టి, న్యూస్‌టుడే : మన ఆరోగ్యం మన చేతులోనే ఉందని మెళియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో ప్రత్యేక ర్యాలీ చేపట్టారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టి వినియోగించాలని సూచించారు.


మెళియాపుట్టిలో వైద్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ..

రాజాం

నేడు జన్మభూమి నిర్వహించే పంచాయతీలు ఇవే

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలంలోని వాసుదేవపట్నం, తమరాం, రామరాయపురం, మిర్తివలస పంచాయతీల్లో గురువారం జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో జి.వేణుగోపాలనాయుడు అన్నారు. ప్రజలంతా గ్రామసభలకు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

జన్మభూమిని బహిష్కరించిన తెదేపా నాయకులు



రంగరాయపురంలో అధికారులను నిలదీస్తున్న తెదేపా వర్గీయులు

సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : సమస్యలు పరిష్కరించని అధికారులు జన్మభూమి కార్యక్రమానికి ఎందుకు వచ్చారని, అధికారులకు గ్రామంలోని సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా పరిష్కరించడం లేదని, ఈ జన్మభూమి కార్యక్రమం మాకు వద్దని రంగరాయపురం గ్రామంలోని బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో అధికారులను నిలదీశారు. ముందుగా గ్రామంలో మండల ప్రత్యేకాధికారి కృష్ణారావు, ఎంపీడీవో వేణుగోపాలనాయుడు అధ్యక్షతన నిర్వహించిన రెండో రోజు జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు చేదు అనుభవం ఎదురైంది. సర్పంచి ఇనుమల కృష్ణవేణమ్మ, ఉప సర్పంచి ఇనుమల సీతాపతి అధికారులను నిలదీశారు. గ్రామంలోని వీధి దీపాలు పూర్తిగా వెలగడం లేదని వాటికి మరమ్మతు చేపట్టాలని ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంపై అధికారులపై తెదేపా వర్గీయులు మండిపడ్డారు. గత నాలుగు నెలలుగా అంధకారంలో ఉంటున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన ఫిర్యాదులకు ఇంతవరకు పరిష్కరించకుండా ఇప్పుడు ఏ ముఖంతో గ్రామంలోకి వచ్చారని తెదేపా వర్గీయులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ప్రత్యేకాధికారి కృష్ణారావు, ఎంపీడీవో వేణుగోపాలనాయుడు నచ్చజెప్పినా తెదేపా వర్గీయులు సభను బహిష్కరించారు.



వెనుతిరుగుతున్న గ్రామస్థులు

మాకొద్దు ఈ సభలు

వంగర, న్యూస్‌టుడే : మండలంలో నిర్వహిస్తున్న 'జన్మభూమి మాఊరు' కార్యక్రమానికి ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బుధవారం పటువర్ధనం గ్రామస్థులు 'జన్మభూమి మాఊరు'ను వ్యతిరేకించారు. గతంలో నిర్వహించిన సభల్లో ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించలేదని అందుకు ఈ సభను బహిష్కరిస్తామని ప్రజలు పట్టుబట్టారు. సర్పంచి నల్ల కృష్ణ, ఎంపీటీసీ తెంటు కుమారి జోక్యం చేసుకొని మాట్లాడడంతో అంతా శాంతించారు. శ్రీహరిపురంలో సర్పంచి గుడివాడ రామారావుదొర పాల్గొన్నారు. రుషింగిలో సర్పంచి యలకల దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఎంపీపీ అమ్మడమ్మ అధ్వర్యంలో ఎంపీడీవో గోవిందరాజులు జన్మభూమి నిర్వహించారు. సీపీఎస్ విధానం రద్దుకై ఏపీసీపీఎస్ఈఏ వంగర శాఖ బృందం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. తలగాంలో సర్పంచి పైల భవాని అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.



పటువర్ధనం : జన్మభూమిలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు

సమస్యలన్నీ పరిష్కరించేందుకు వచ్చాం



లబ్ధిదారుకు ప్రభుత్వ సంక్షేమ పథకం లబ్ధి పత్రాలు అందిస్తున్న ఎమ్పీడీవో బలివాడ వెంకటేశ్వరరావు

రాజాం, న్యూస్‌టుడే: ప్రజల వద్దకే అధికార యంత్రాంగం వచ్చిందంటే సమస్యలన్నీ పరిష్కారానికేనని ఎమ్పీడీవో బలివాడ వెంకటేశ్వరరావు అన్నారు. రాజాం మండలం పెనుబాక, అంతకాపల్లి, బొద్దాం, ఎంజేవలస గ్రామాల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. అంతకాపల్లి, ఎంజేవలసల్లో జరిగిన సభల్లో ఎమ్పీడీవో బలివాడ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ప్రతీ అర్జీ పరిష్కరించామన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇతరత్రా పథకాలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇందులో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు మంజూరుచేయండి

రేగిడి, న్యూస్‌టుడే: అర్హులైన వారికి పథకాలు మంజూరు చేయాలని పలు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి మాఊరులో కొందరు విజ్ఞప్తి చేశారు. తప్పకుండా న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. బుధవారం ఆడవరం, లక్ష్మీపురం, సంకిలి, అప్పాపురం పంచాయతీల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురు దరఖాస్తు చేసుకున్నారు.

గరికిపాడులో..

గరికిపాడు, (సంతకవిటి), న్యూస్‌టుడే : జన్మభూమి మాఊరు గ్రామసభలు దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సంతకవిటి మండల ప్రత్యేకాధికారి జి.కృష్ణారావు, తహశీల్దార్ గార సురేష్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం గరికిపాడు పంచాయతీ కార్యాలయం ఆవరణలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. గ్రామంలో సిమెంటు రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను, ఉపాకారవేతనాలు పంపిణీ చేశారు.

గరికిపాడులో సీమంతాలు

సంతకవిటి, న్యూస్‌టుడే : సంతకవిటి మండలం గరికిపాడు గ్రామంలోని గర్భిణిలకు బుధవారం అధికారులు సీమంతాలు నిర్వహించారు. పోషకాహారంపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ప్రత్యేకాధికారి కృష్ణారావు కార్యకర్తలను ఆదేశించారు.

రేషన్‌కార్డుల పంపిణీ

సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వేణుగోపాలనాయుడు అన్నారు. బుధవారం మండల పరిధి బొద్దూరు గ్రామంలోని జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు గ్రామంలో ఎన్టీఆర్ జలసిరి ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్నకానుకలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చెలికాని సరస్వతమ్మ, ఎమ్పీటీసీ సభ్యులు వల్లూరి బాబూరావు పాల్గొన్నారు.

◆ సిరిపురం గ్రామంలో తహసీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకాధికారి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మొయ్యి అరుణకుమారి, ఎమ్పీటీసీ సభ్యులు తిరుపతిరావు, సత్యనారాయణ పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సిరిపురంలో రేషన్‌కార్డులను అందజేస్తున్న తహసీల్దార్ సురేష్ తదితరులు

7న 5కె రన్

రాజాం, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా రాజాం పట్టణంలో ఈనెల 7వ తేదీన ఆదివారం 5కె రన్ నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాసకుమార్ పేర్కొన్నారు. మండలం కంచరాంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక జీఎమ్మార్ ఇంజినీరింగ్ కళాశాల నుంచి తృప్తి రిసార్ట్స్ వరకు 5కే రన్ కొనసాగుతుందని చెప్పారు. వందలాది మంది ఇందులో పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. 14-50 ఏళ్ల వారు ఇందులో పాల్గొనాలని కోరారు. అందరికీ టీషర్టులు సమకూర్చాలని నిర్వాహకులు భావిస్తున్నారు. విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తారు. ఇందులో సెట్‌శ్రీ సీఈవో ప్రసాదరావు, తహసీల్దార్ వై.శ్రీనివాసరావు, ఎమ్పీడీవో బలివాడ వెంకటేశ్వరరావు, నగరపంచాయతీ కమిషనర్ జి.సురేష్, ప్రత్యేకాధికారి వెంకటరమణ, మురళీమాష్టారు, కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పి.చైతన్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాసకుమార్

తోటపల్లి నీరు రబీకి విడుదల చేయండి

ఏపీ రైతు సంఘం డిమాండ్

రాజాం, న్యూస్‌టుడే: తోటపల్లి జలాశయం నుంచి రబీలో ఆరుతడి పంటలకు నీటిని విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రకటించారని, ఇప్పుడు మరమ్మతుల పేరుతో నీటిని నిలిపేశారని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక తోటపల్లి కార్యాలయం వద్ద రైతులు తోటపల్లి నీటిని విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేశారు. నీటిని తక్షణం విడుదల చేయాలని అధికారులను బుధవారం కోరారు. ఈసందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ మొక్కజొన్న , ఇతర పంటలు సాగునీరు అందక ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఇందులో నాయకులు రెడ్డి అప్పలనాయుడు, పాలవలస రామినాయుడు, బి.సూర్యనారాయణ, కె.అసిరినాయుడు, కె.సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



సమావేశంలో మాట్లాడుతున్న పిల్లా ఈశ్వరరావు

కంచరాం (రాజాం), న్యూస్‌టుడే: రాజాం మండలం కంచరాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల సముదాయం పరిధిలోని పాఠశాలల విద్యార్థులు బృందాలుగా ఈపోటీల్లో పాల్గొన్నారు. 3,4,5 తరగతుల విద్యార్థులను జూనియర్ విభాగంగాను, 6,7,8 తరగతుల విద్యార్థులు సీనియర్ విభాగంగానూ పోటీల్లో పాల్గొన్నారు. సీనియర్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్-దోసరి, జెడ్పీహెచ్ఎస్ కంచరాం విద్యార్థులు మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. జూనియర్స్ విభాగంలో కంచరాం ఎంపీపీఎస్ ప్రథమ స్థానంలో నిలవగా, రామినాయుడువలస ఎంపీపీఎస్ ద్వితీయ స్థానంలో నిలిచింది. విద్యార్థులకు పాఠశాల సముదాయం ఛైర్మన్ ఎం.సాయిఈశ్వరి, పాఠశాల సముదాయం సహాయ కార్యదర్శి పిల్లా తిరుపతిరావు చేతలు మీదగా బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు ఈపోటీలు దోహదపడతాయని వారు చెప్పారు. ఇందులో ఉపాధ్యాయులంతా పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్నాయుడు పరామర్శ



ప్రతిభాభారతిని పరామర్శిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

సంతకవిటి, న్యూస్‌టుడే : సంతకవిటి మండలం కావలి గ్రామంలో మాజీ స్పీకర్ ప్రతిభాభారతి కుటుంబాన్ని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జడ్పీ అధ్యక్షురాలు చౌదరి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ సుధారాణి బుధవారం పరామర్శించారు. ప్రతిభాభారతి మనవడు విఖ్యాత్ మృతి చెందిన విషయం తెలుసుకున్న వీరు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రమాదం ఎలా జరిగిందో తల్లి గ్రీష్మప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. వీరితో మండల నాయకులు అప్పలనాయుడు, కేసరి సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

రేగిడి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వండానపేటలో రూబిన్‌పాల్ స్వచ్ఛంద సంస్థ బుధవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసింది. సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి జగన్మోహనరావు 25 మంది పేదలకు వీటిని అందించారు.

రాజాం

కొనసాగుతున్న దీక్ష

వాల్తేరు, (సంతకవిటి), న్యూస్‌టుడే: నాగావళి నదిపై బలసల రేవు వద్ద సంతకవిటి - ఆమదావలస మండలాల మధ్య వంతెన నిర్మించాలని వంతెన పోరాటకమిటీ వాల్తేరులో చేపట్టిన రిలేనిరాహార దీక్ష 319వ రోజుకు చేరుకుంది. బుధవారం వంతెన పోరాటకమిటీ కన్వీనర్ డి.నారాయణస్వామి ఆధ్వర్యంలో దీక్ష కొనసాగించారు. ప్రభుత్వం వంతెన నిర్మాణానికి ముందుకు వచ్చేవరకూ పోరాటం కొనసాగిస్తామని కన్వీనర్ తెలిపారు.

గ్రావెల్ పనుల్లో అక్రమాలు

రేగిడి, న్యూస్‌టుడే : పుర్లి వద్ద కరకట్టలపై వేస్తున్న గ్రావెల్ రహదారి పనుల్లో నాణ్యత లేదని వెంటనే పనులు నిలిపేయాలని రైతు సంఘ నాయకులు అప్పలనాయుడు, రామినాయుడుతో పాటు పుర్లికి చెందిన పలువురు రైతులు డిమాండ్ చేశారు. పనులు పరిశీలించిన వీరు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు దీనిపై తక్షణం స్పందించాలని కోరారు. పుర్లి వద్ద ఇంకా పూర్తిచేయకుండా మిగిలిన పనులను తక్షణంపూర్తిచేయలని డిమాండ్ చేశారు.

రాజాంలో సినిమాలు

సీతారామా: హలో
సీతారామా(మినీ): ఒక్క క్షణం
అప్సర: ఎం.సి.ఎ

-న్యూస్‌టుడే, రాజాం

సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివి


శివ్వాంలో ఉపాధ్యాయురాలుని సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

రేగిడి, న్యూస్‌టుడే : సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివని తహసీల్దార్ ఎన్.సరళ, ఎంఈవో ప్రసాదరావు అన్నారు బుధవారం ఆమె జయంతి సందర్భంగా మండల యూటీఎఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆమదాలవలస కాలనీ పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. బాలికా విద్యను అంతా ప్రోత్సహించాలని , మహిళలు ఉన్నతంగా ఎదిగేలా వారికి చేయూతనివ్వాలని తహసీల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష , కార్యదర్శులు వై.కిశోర్, రామారావు , నాయకులు గార రాంబాబు, వైకుంఠరావు , జ్యోతి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు యు.పద్మ, జి.శ్రీలక్ష్మి, డి.గౌరీశ్వరి, పి.భారతిలను ఘనంగా సత్కరించారు

వంగర, న్యూస్‌టుడే : మండల పరిధి మడ్డువలస, శివ్వాం పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఇందులో ప్రధానోపాధ్యాయుడు కె.రమణ , తదితరులు పాల్గొన్నారు.

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యు.రవిశంకర్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. పాఠశాలలో పనిచేస్తున్న పి.లక్ష్మి, శ్యామల, శ్రీదేవి, మీనాకుమారి, లక్ష్మి, అనురాధలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

బొద్దాం (రాజాం), న్యూస్‌టుడే: రాజాం మండలం బొద్దాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళి అర్పించారు.

అంతకాపల్లి (రాజాం), న్యూస్‌టుడే: రాజాం మండలం అంతకాపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను పూలతో విద్యార్థులు సత్కరించారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందులో విజయశ్రీ, అనసూయ, జ్యోతికుమారి, అరుణకుమారి, వెంకటరమణ, అప్పారావు, బలరామ్మూర్తి, మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

రాజాం, న్యూస్‌టుడే: సావిత్రీబాయి పూలే ప్రముఖ సంఘసంస్కర్త.. ఈమెను ప్రతీ ఉపాధ్యాయురాలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాజాం మండలం కంచరాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. వడ్డి ఉషారాణి అధ్యక్షతన ఇవి కొనసాగాయి. ఈసందర్భంగా హెచ్ఎం సాయిఈశ్వరిని మహిళా ఉపాధ్యాయులు రమాదేవి, మంజుల, కల్యాణమ్మ, సుజాత, రూపవతిలు ఘనంగా సన్మానించారు. ఇందులో జె.నీలయ్య, మూడడ్ల శ్రీనివాసరావు, మారెళ్ల కృష్ణమూర్తి, పి.సురేష్‌కుమార్, బెవర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

◆ డోలపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో హెచ్ఎం స్వర్ణమణి, ఉపాధ్యాయుడు పాలవలస సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాజాం, న్యూస్‌టుడే: సావిత్రీబాయిపూలేను ప్రతీ మహిళా ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు రావాడ సులోచన, వడ్డి ఉషారాణిలను ఈసందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇందులో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జరజాన నీలయ్య, బిల్లాన రామకృష్ణ, ప్రతినిధులు డి.రామప్పడు, బొత్స జానకిరావు, త్రినాథులు, సుదర్శనరావు, పాపారావు, పాండ్రంకి శ్రీనివాసరావు, విజయకుమారి, మండల విద్యాశాఖాధికారులు పున్నయ్య, దుర్గారావు, ప్రసాదరావు, శాంతికుమారి, తదితరులు పాల్గొన్నారు.


మడ్డువలసలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం


సంతకవిటి పాఠశాలలో ఉపాధ్యాయులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు రవిశంకర్, ఉపాధ్యాయులు


రాజాంలో ఉపాధ్యాయులకు పూలు అందించి సత్కరిస్తున్న విద్యార్థులు


రాజాంలో చిత్రపటానికి పూల మాల వేస్తున్న ఉపాధ్యాయులు


రాజాంలో మహిళా ఉపాధ్యాయిలను సన్మానిస్తున్న సంఘం నాయకులు

విద్యార్థుల ప్రదర్శన

రాజాం, న్యూస్‌టుడే: రాజాం మండలం అంతకాపల్లి యూపీ పాఠశాల విద్యార్థులు జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా జన్మభూమి లోగోలా ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

బియ్యం మిల్లు ప్రారంభం

తలగాం (వంగర), న్యూస్‌టుడే : మండలం తలగాం గ్రామంలో బియ్యం మిల్లును మాజీ ఎంపీ , వైకాపా నాయకులు పాలవలస రాజశేఖరం, ఎమ్మెల్యే కంబాల జోగులు ప్రారంభించారు. ఇందులో జిల్లా రైస్ మిల్లు సంఘ అధ్యక్షులు రమేష్, గౌరవ అధ్యక్షులు జనార్దనదొర , రాజాం, వంగర జడ్పీటీసీలు టంకాల పాపినాయుడు, బొత్స వాసుదేవరావునాయుడు, ఎంపీపీ యలకల అమ్మడమ్మ, వైకాపా నాయకులు విక్రమ్, సురేష్‌ముఖర్జీ, సుదర్శనరావు, మురళీకృష్ణ, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.


మిల్లును ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ రాజశేఖరం

చంద్రన్న కానుకలు అందజేత


చంద్రన్న కానుకలు అందజేస్తున్న దృశ్యం

రేగిడి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వావిలవలసలో బుధవారం చంద్రన్న సంక్రాంతి సరకులు పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. వీటిని స్థానిక ఎంపీటీసీ రామినాయుడుతో కలిసి తెదేపా మండలశాఖ అధ్యక్షుడు వినయ్‌కుమార్ అందజేశారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదలు సంతోషంగా పండగ చేసుకోవాలనే ఆలోచనతో సరకులు పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యదర్శి మహేశ్వరరావు ఇతర నాయకులు పాల్గొన్నారు

ప్రత్యేక అవసరాల పిల్లల కోసం మరింత శ్రమిస్తా

రేగిడి, న్యూస్‌టుడే : మండల పరిధిలో ఐఈఆర్టీగా పని చేస్తూ ఇటీవల సహిత విద్యలో సావిత్రీభాయిపూలే అవార్డుకు ఎంపికైన ఉప్పు మహేశ్వరికి బుధవారం విశాఖలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంతో మంత్రి గంటా చేతుల మీదుగా సత్కరించి అవార్డును అందజేసినట్టు మహేశ్వరి తెలిపారు. అవార్డు కింద రూ.10వేల నగదు. ఒక ట్యాబు, ప్రశంసాపత్రం, బంగారు పథకం అందజేసినట్టు చెప్పారు. ఈ స్ఫూర్తితో మరింత శ్రమించి ప్రత్యేకావసరాల పిల్లలకు సహిత విద్య అందించి వారికి తోడ్పాటు ఇస్తానని ఆమె అన్నారు.


సత్కరిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

విద్యార్థులకు పోటీలు

గడిముడిదాం (రాజాం), న్యూస్‌టుడే: రాజాం మండలం గడిముడిదాం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఖోఖో, మ్యూజికల్ ఛైర్, లెమన్-స్పూన్, వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు హెచ్ఎం ముదిలి సత్యంనాయుడు, ఇతర ఉపాధ్యాయుల చేతులమీదుగా బహుమతి ప్రదానం చేశారు.


విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న హెచ్ఎం సత్యంనాయుడు, తదితరులు

పాడి పశువులకు బీమా చేయించండి

సంతకవిటి, న్యూస్‌టుడే : పాడి పశువులకు తప్పనిసరిగా బీమా చేసుకోవాలని పొందూరు హెరిటేజ్ మేనేజర్ జి.వేణుగోపాలరావు రైతులకు తెలిపారు. బుధవారం ముకుందాపురం గ్రామంలోని రైతులకు పశువుల దానా, పాత్రలు అందించారు. బీమాతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు.

శ్రీకాకుళం

తెరపై సినిమాలు

● కిన్నెర సినీమాక్స్: 2 కంట్రీస్, ● కీర్తన: జుమాంజీ (వెల్‌కమ్ టు జంగిల్), ● ఎస్వీసీ (రామలక్ష్మణ): ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్), ● సన్‌మ్యాక్స్ (చంద్రమహల్): ఒక్క క్షణం, ● మారుతి: ప్రాజెక్ట్ (జెడ్), ● సూర్యమహల్: ఆక్సిజన్, ● రామకృష్ణ: జవాన్, ● సరస్వతి: హలో

-న్యూస్‌టుడే, అరసవల్లి

ఎమ్మెల్యే పరామర్శ

వమరవల్లి (గార), న్యూస్‌టుడే: వమరవల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మరదల నారాయణరావు (65) కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గుండ లక్ష్మిదేవి బుధవారం పరామర్శించారు. నారాయణరావు మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు మండల ప్రత్యేకాహ్వానితుడు గుండ భాస్కరరావు, మాజీ సర్పంచి లోపింటి రాధాకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పుల్లటి నాగేశ్వరరావు, ఉపసర్పంచి కల్లి యర్రన్నరెడ్డి, అరవల పెదబాబు తదితరులు ఉన్నారు.



శ్రీకాకుళం నగరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే లక్ష్మీదేవి అన్నారు. శ్రీకాకులం నగరంలోని 3, 7, 44, 10, 11, 12 డివిజన్లలో బుధవారం 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మాతాశిశు మరణాల నివారణకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. నగర ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలన్నారు. నగరంలో పారిశుద్ధ్య పనులకు పలు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పుణ్యపువీధిలో జరిగిన సదస్సులో పాల్గొన్న 'జన్మభూమి- మా ఊరు' ప్రత్యేక అధికారి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాలకు చెందిన గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. వైద్యఆరోగ్య, ఆయుష్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాల్లో ప్రజలకు వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. డివిజన్లలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ జి.వెంకటేశ్వరరావు, సహాయ కమిషనర్ ఎం.జీవరత్నం, నగరపాలక సంస్థ డీఈఈ శ్రీనివాసరాజు, ఏఈ నరసింహమూర్తి, ప్రజారోగ్య డీఈఈ కె.దక్షిణామూర్తి, ఏఈ కె.నవనిక, తెదేపా నగర అధ్యక్షుడు ఎం.వెంకటేష్, నగర జన్మభూమి కమిటీ నాయకులు నాగరాజు, బరాటం గుప్తా, భీమశంకరరావు, ఎస్.వి.రమణమాదిగ, తిరుమలరావు, నాగభూషణం, శిల్లా శ్రీనివాసరావు, ఆయా డివిజన్ల జన్మభూమి కమిటీ సభ్యులు కె.సుశీల, కె.రవి, ఎ.వెంకటరావు, జి.ఆనందరావు, బి.తవిటియ్య, హేమంతకుమార్, ఆర్.సంతోష్, పి.మధు, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైకత శిల్పం

జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో శ్రీకాకుళం నగరంలోని తుమ్మావీధిలో నిర్వహించిన 'జన్మభూమి - మా ఊరు' వార్డు సభ ప్రాంగణంలో కళాకారులు బుధవారం ఏర్పాటు చేసిన సైకత శిల్పం అకట్టుకుంది. ప్రభుత్వం నియమించిన కళాకారులు జిల్లాలో వేసిన ఈ శిల్పంలో 'జన్మభూమి- మా ఊరు'లో షెడ్యూలు ప్రకారం బుధవారం నాటి అంశమైన ఆరోగ్యం - ఆనందం అనే అంశం ప్రతిబింబించేలా ఈ సైకత శిల్పం రూపొందించారు. జాతీయ ఆరోగ్య లోగో, జన్మభూమి, తెదేపా లోగోలతో పాటు గ్రామీణ వాతావరణం ప్రతిబింబించేలా ఏర్పాటు చేశారు. ఈ సైకత శిల్పాన్ని కమిషనర్ జి.వెంకటేశ్వరరావు సందర్శించారు.



నగరంలోని తుమ్మావీధిలో జన్మభూమి సభ వద్ద ఏర్పాటు చేసిన సైకత శిల్పం

వమరవల్లి (గార), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలకు సమానంగా అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే గుండ లక్ష్మిదేవి అన్నారు. గార మండలం వమరవల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో కాంతారావు ఆధ్వర్యంలో సర్పంచి లోపింటి భవాని అధ్యక్షతన బుధవారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇటీవల పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో చేసిన అభివృద్ధిని ఆమె వివరించారు. ప్రసూతి కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఉపయోగించుకోవాలని.. రూ. వేలు ఖర్చు చేసి ప్రైవేటు ఆసుపత్రుల బాట పట్టాల్సిన అవసరం లేదని ఆమె సూచించారు. శ్రీకాకుళం డీఎస్పీ భీమారావు మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు వాహనదారులకు అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు గుండ భాస్కరరావు, మాజీ సర్పంచి లోపింటి రాధాకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీకాంతం, మాజీ ఎంపీపీ పుల్లటి నాగేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు సుగ్గు నాగరాజు, ఉపసర్పంచి కల్లి యర్రన్నరెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు అరవల పెదబాబు, ఐసీడీఎస్ పీవో హైమావతి, ఆర్ఐ శ్రీనివాసరావు, ఎస్సై చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమమే లక్ష్యం

బూరవల్లి (గార), న్యూస్‌టుడే: మహిళల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని మండల పరిషత్తు ప్రత్యేకాహ్వానితుడు గుండ భాస్కరరావు అన్నారు. గార మండలం బలరాంపురంలో తహసీల్దార్ ఎ.సింహాచలం, బూరవల్లిలోని సర్పంచి మళ్ళ ఆగ్నేయల అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళా సాధికారిత సాధించినప్పుడే ఇల్లు, గ్రామం, తద్వారా దేశం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రతపై వైద్యాధికారి డా. జగదీష్ గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాంతారావు, ఐసీడీఎస్ పీవో హైమావతి, అంపోలు నీటి సంఘం అధ్యక్షుడు మళ్ళ అభాయినాయుడు, ఆర్ఐ శ్రీనివాసరావు, జలవనరుల శాఖ ఏఈ శ్రీకాంత్, విద్యుత్తు శాఖ సబ్ ఇంజినీరు గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సీహెచ్‌వో శ్రీనివాసరావు, గార పీహెచ్‌సీ వైద్యాధికారి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



బూరవల్లిలో మాట్లాడుతున్న మండల పరిషత్తు ప్రత్యేకాహ్వానితుడు గుండ భాస్కరరావు

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వాకలవలస, లంకాం, చాపురం, తండ్యాంవలస (కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షుడు గొండు జగన్నాథరావు పేర్కొన్నారు. అర్హులందరికీ పథకాలు అందించాలన్న ఉద్దేశంతో జన్మభూమి కార్యక్రమంలో వినతులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. బుధవారం శ్రీకాకుళం గ్రామీణ మండలంలోని తండ్యాంవలస, వాకలవలస, చాపురం, లంకాం పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, పిల్లలను అక్కడే చదివించాలన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమాల్లో ఉప ఎంపీపీ గొండు అసిరప్పడు, తహసీల్దార్ పి.మురళీకృష్ణ, ఎంపీడీవో బి.శైలజ, సర్పంచులు కె.అర్జునరావు, పి.శ్రీదేవి, లత, ఎంపీటీసీ సభ్యుడు గొండు శంకరరావు, మాజీ సర్పంచి జామి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



చాపురం సభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి విక్రాంత్ పాటిల్



వమరవల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలంటూ రిలే నిరాహార దీక్ష



నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేపడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ చేపట్టాలంటూ బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు డి.తిరుమలరావు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు గత ఎన్నికల్లో చంద్రబాబునాయుడు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీని విస్మరించారని అన్నారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కె.శంకరరావు మాదిగ, బి.ప్రసాద్, డి.సూర్యనారాయణ, ఎస్.శిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'హామీలు ఎందుకు అమలు చేయడం లేదు'

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చేవిషయంలో అధికార పార్టీకి చెందిన నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడంలేదని వైకాపా నేత, మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. మత్స్యకారుల రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఆయన బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై సీఎం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. 24 రోజులుగా మత్స్యకారులు దీక్షలు చేపడుతున్నా స్పందించకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సాధన సమితి ప్రతినిధులు దూడ సుధాకర్, చింతపల్లి సూర్యనారాయణ, మోస ఫల్గుణ రాజు, ఎం.లక్ష్మడు, ఎం.నర్సింహమూర్తి, ఎం.పోలీసు, జి.మూర్తి, కె.సింహాచలం, కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

11 మండలాల్లో తరగతుల బహిష్కరణ

కలెక్టరేట్, గార, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని 11 మండలాల్లో బుధవారం పాఠశాలల బంద్ పాటించారు. తీరప్రాంత మండలాల్లోని మత్స్యకార గ్రామాల్లోని విద్యార్థులు ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేసినట్లు సాధన సమితి ప్రతినిధులు తెలిపారు. శ్రీకాకుళం గ్రామీణ మండలంలో కుందువానిపేట, పెద్దగనగళ్లవానిపేటలో విద్యార్థులు తరగతులకు హాజరుకాలేదు. గార మండలంలో పోర్టు కళింగపట్నం పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను బంద్ చేయించారు.

వన్‌స్టాప్ సెంటర్‌కు న్యాయవాదిని నియమించండి

గుజరాతీపేట (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) వన్‌స్టాప్ సెంటర్‌లో తక్షణమే న్యాయవాదిని నియమించాలని మహిళా శిశు సంక్షేమ అధికారిని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి ఆదేశించారు. బుధవారం వన్‌స్టాప్ సెంటర్‌ని తనిఖీ చేసిన ఆమె ఇప్పటికీ న్యాయవాదిని నియమించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గృహ హింస కేసులకు సంబంధించి వన్‌స్టాప్ సెంటర్‌కు న్యాయసహాయం కావాల్సిన వారు తమను సంప్రదిస్తే న్యాయ సేవాధికార సంస్థ నుంచి సాయం అందిస్తామన్నారు.



రిమ్స్ వన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకుంటున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి

శ్రీకాకుళం

5 నుంచి రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల మైదానంలో డీఎస్ఏ, జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 7 వరకు మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో బి.శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. బుధవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు స్మారకం పేరిట ఈ పోటీలు జరుగుతాయన్నారు. 35 నుంచి 90 సంవత్సరాల వయసు గల పురుషులు, మహిళా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. సమావేశంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చల్లా శ్రీనివాస్, ఎం.డి.ఖాసింఖాన్, నిర్వహణ కమిటీ సభ్యులు చల్లా జగదీష్, బి.నారాయణరావు, భాస్కరరావు, పి.అప్పారావు, ఎల్.పి.రావు, వే ఫౌండేషన్ సీఈవో గంటా స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏపీవోగా సత్యమూర్తి

గార, న్యూస్‌టుడే: గార మండల మహాత్మా గాంధీ ఉపాధి హామీ ఏపీవోగా జె.సత్యమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో శ్రీకాకుళం ద్వామా పథకం శిక్షణ ఏపీవోగా పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇంతవరకు ఏపీవోగా పనిచేసిన నారాయణరావు వీరఘట్టం మండలం ఏపీవోగా బదిలీ అయ్యారు. నూతన ఏపీవోకు జేఈ నారన్నాయుడు, సాంకేతిక సహాయకులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి


సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఏపీ బీసీ సంక్షేమ సంఘం, శర్వాణి విద్యాలయ యాజమాన్యం

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మొట్టమొదటి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం శ్రీకాకుళం గ్రామీణ మండలం పెద్దపాడులోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్తమ ఉపాధ్యాయునులుగా ఎంపిక చేసిన బి.భవాని, యశోద, గౌతమిలను సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వై.యశోదలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● నగరంలోని శర్వాణి విద్యాలయంలో సంస్థ అధినేత అంధవరపు సూరిబాబు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ సనాతన భారతీయ సంస్కృతిలో మహిళలకు విశిష్టస్థానం, గౌరవం ఉందన్నారు. అటువంటి వారిలో సావిత్రీబాయి ఆణిముత్యమన్నారు. ఆడవారు గడపదాటకూడదన్న రోజుల్లో భర్త వద్ద విద్య నేర్చుకుని ఉపాధ్యాయురాలిగా పాఠాలను బోధించారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసిన కె.లక్ష్మీరాజ్యాన్ని సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.చంద్రపతిరావు, ప్రతినిధులు బి.దేవభూషణరావు, ఎం.నారాయణరావు, ఎ.హరిబాబు, కె.వేణు, బి.మన్మధరావు, జె.చంద్రశేఖర్, కె.రమేష్‌లు పాల్గొన్నారు.


ఏపీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న ప్రిన్సిపల్ యశోద లక్ష్మి

ఉత్తమ ఉపాధ్యాయినులకు పురస్కారాలు



సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా ఎంపికై విశాఖపట్నంలోని ఏయూ కాన్వకేషన్ హాలులో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న శ్రీకాకుళం నగరంలోని ఎ.వి.ఎన్. నగరపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పెంకి ఇందిరామణి, సింగుపురం కస్తూర్బా గాంధీ విద్యాలయం వ్యాయామోపాధ్యాయురాలు బి.సన్యాసమ్మ —న్యూస్‌టుడే, కలెక్టరేట్ (శ్రీకాకుళం)


వృథా.. ఎవరికీ పట్టని వ్యథ



శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలోని రిజర్వాయరుకు సంబంధించిన పైపులైను వాల్వు లీకై తాగునీరు వృథాగా పోతోంది. గత కొద్ది రోజులుగా కార్యాలయం ఆవరణలో ఇలా వృథాగా పోతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు.

—న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన


కళింగపట్నంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఎస్ డీటీ

కళింగపట్నం (గార), న్యూస్‌టుడే: కళింగపట్నం పంచాయతీ పరిధిలోని తుపాను రక్షిత భవనంలో వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీఎస్ డీటీ ప్రసాదరావు బుధవారం పరిశీలించారు. కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 163 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు గుర్తించారు. కొనుగోలు కేంద్రాలకు చేరకుండా ధాన్యం నేరుగా మిల్లర్లకు చేరవేస్తున్నట్లు వచ్చిన సమాచారంపై కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. సమీప గ్రామాల్లోని రైతులకు కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై అవగాహన కల్పించాలని స్వయంశక్తి సంఘం సభ్యులకు ఆయన సూచించారు. పరిశీలనలో సర్పంచి పొట్నూరు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నగర శివారు కాలనీల్లో కుళాయిలకు అనుమతి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: నగరానికి అనుకుని ఉన్న పంచాయతీల పరిధిలో గల నగర శివారు కాలనీలకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిగత కుళాయిలు వేసేందుకు ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. నగరశివారు కాలనీలైన విశాఖ ఏ, బీ కాలనీల్లో గతంలో నగరపాలకసంస్థ రెండు రిజర్వాయర్లు నిర్మించింది. వీటి ద్వారా చాపురం, కిల్లిపాలెం, పాత్రునివలస, పెద్దపాడు పంచాయతీల పరిధిలో నగరానికి ఆనుకుని ఉన్న కాలనీల్లో గతంలో సుమారు 1500 కుళాయిలు వేశారు. ఈ పంచాయతీలకు సంబంధించి నీటి పన్నుల వసూలు, ఇతర సాంకేతిక ఇబ్బందుల వల్ల నాలుగేళ్లుగా కొత్తగా వ్యక్తిగత కుళాయిలు వేయటాన్ని నిలిపివేశారు. కుళాయిల కోసం స్థానికులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. కాలనీల్లో గతంలో వేసిన కుళాయిలకు ఆయా పంచాయతీ కార్యదర్శుల ద్వారా నగరపాలక సంస్థ నీటి పన్నును వసూలు చేస్తోంది. ఈ ప్రాంతాలకు కుళాయిల ద్వారా తాగునీటి సరఫరాకు అవసరమైన రిజర్వాయర్లతో పాటు పూర్తిస్థాయిలో పైపులైన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ విషయాన్ని ఎమ్మెల్యే లక్ష్మీదేవి ద్వారా ప్రభుత్వ దృష్టికి నగరపాలక సంస్థ అధికారులు తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వం ఈ కాలనీల్లో జనరల్ కేటగిరీలో అదనంగా 5 వేల కుళాయిలు ఇచ్చేందుకు అనుమతి మంజూరు చేసింది. ప్రభుత్వం కొత్తగా కుళాయిలు వేసేందుకు అనుమతి ఇచ్చినందున ఈ కాలనీల్లో కుళాయిలు అవసరమైన వారు నగరపాలక సంస్థకు దరఖాస్తు చేసుకుని నిర్దేశించిన ఫీజులు చెల్లించి కుళాయిలు వేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ జి.వెంకటేశ్వరరావు తెలిపారు.

ఎట్టకేలకు నీటి శుద్ధికి క్లోరిన్ వినియోగం



శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సరఫరా చేసే తాగునీటి శుద్ధి కోసం కొద్ది నెలలుగా అధికారులు క్లోరినేషన్ విస్మరించిన విషయమై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై నగరపాలక సంస్థ కమిషనర్ జి.వెంకటేశ్వరరావు స్పందించారు. క్లోరినేషన్ పనుల కోసం ఇటీవల టెండర్లు పిలవటంతో ఈ పనులు దక్కించుకున్న గుత్తేదారు క్లోరిన్‌ను రెండు రోజుల క్రితం సరఫరా చేశారు. నీటి శుద్ధి కోసం క్లోరిన్‌ను ఉపయోగిస్తుండటంతో సమస్య పరిష్కారమైనట్లయింది.

'బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చే యోచనను విరమించుకోవాలి'

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: మైదాన ప్రాంతాలకు చెందిన బోయ, వాల్మీక కులాల వారిని రాజ్యాంగ విరుద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు బి.తేజేశ్వరరావు, ఎస్.పెంటయ్య, ఎ.మన్మధరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కులాలను ఎస్టీలో చేర్చేందుకు ప్రభుత్వం ఏకపక్షంగా తీర్మానించి ఆదివాసీల్లో అభద్రత భావాన్ని కలుగజేసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని.. లేకుంటే భవిష్యత్తులో ఆదివాసీ ఐకాస ఆధ్వర్యంలో ఉద్యమం మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

'ఎన్ఎంయూపై పక్షపాత వైఖరి'



నిరాహార దీక్ష చేస్తున్న ఎన్ఎంయూ నాయకులు

అరసవల్లి, న్యూస్‌టుడే: ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎన్ఎంయూ పట్ల పక్షపాతవైఖరి అవలంబిస్తున్నారని ఆ సంఘం రీజియన్ కార్యదర్శి బి.ఎన్.రాములు అన్నారు. బుధవారం నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఎన్ఎంయూ నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజియన్‌లో అనేక డిపోల్లో క్లాజ్-3 గుర్తింపు సంఘంగా ప్రాతినిధ్యం వహిస్తున్నా అణిచివేత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విజయనగరం, పాలకొండ, టెక్కలి, శ్రీకాకుళం డిపోలలో గ్యారేజీ సూపర్‌వైజర్లు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నారన్నారు.

నగరంలో ఓడీఎఫ్ కన్సల్టెన్సీ ప్రతినిధి పర్యటన


ఇల్లీసుపురంలో నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎ.ఎ.హుస్సేన్

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరాన్ని శతశాతం ఆరు బయట మలవిసర్జన రహిత (ఓడీఎఫ్) నగరంగా నవీకరించే చర్యల్లో భాగంగా కేంద్ర స్వచ్ఛ భారత్ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధి ఎ.ఎ.హుస్సేన్ నగరంలో బుధవారం పర్యటించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, సామూహిక మరుగుదొడ్లను పరిశీలించారు. పలు పాఠశాలలను సందర్శించి అక్కడ మరుగుదొడ్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఫొటోలు తీసి అక్కడి నుంచే ఆన్‌లైన్‌లో స్వచ్ఛ భారత్ కార్పొరేషన్ కార్యాలయానికి అనుసంధానం చేశారు. స్వచ్ఛభారత్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి ఆన్‌లైన్‌లో ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా నగరంలో క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం నగరం గతంలో ఓడీఎఫ్‌గా ఎంపికైనందున ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టి వాస్తవ నివేదికను స్వచ్ఛ భారత్ కార్పొరేషన్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఇక్కడి పరిస్థితులను బట్టి ఓడీఎఫ్ ధ్రువీకరణను నవీకరించాలా లేదా అనే అంశాన్ని నిర్ధారిస్తారన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఓడీఎఫ్ గుర్తింపునకు సర్వే

పోర్టుకళింగపట్నం (గార), న్యూస్‌టుడే: మండలంలోని పోర్టుకళింగపట్నం (కె.మత్స్యలేశం) పంచాయతీని ఓడీఎఫ్ పంచాయతీగా గుర్తించేందుకు తహసీల్దార్ ఎ.సింహాచలం తన బృందంతో బుధవారం సర్వే నిర్వహించారు. గ్రామంలో ఉన్న 720 ఇళ్లకు గాను 670 ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండగా 50 ఇళ్లలో లేవు. వీరిలో నూతనంగా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణ పనులు 70 శాతం మేర పూర్తయినట్లు బృందం సభ్యులు గుర్తించారు. మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తయిన తరువాత ఓడీఎఫ్ గ్రామంగా గుర్తింపు వస్తుందని తహసీల్దార్ తెలిపారు. పరిశీలనలో సర్పంచి మైలపల్లి లక్ష్మి జనార్దన్, ఆర్ఐ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వీఆర్వో సుశీల తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ సీతన్నపేటకు చెందిన కాకి గవరయ్య ఫిర్యాదు మేరకు పిల్లల ఫల్గుణరావుతో పాటు మరో ఇరువురిపై కేసు నమోదు నమోదు చేసినట్లు ఏఎస్సై మెట్ట చంద్రరావు తెలిపారు. పాత కక్ష్యల నేపథ్యంలో జరిగిన తగాదాల్లో కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఈ మేరకు విచారణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

టెక్కలి

ఘనంగా దీపోత్సవం

నరసన్నపేట, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్థానిక గీతా మందిరంలో దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గీతామందిర నిర్వాహకులు పీసపాటి సూరిబాబు ఆచార్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేత్రపర్వంగా సాగిన ఈ దీపోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, తదితరులు

అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు

జన్మభూమి సభలో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు

రావివలస (టెక్కలి), న్యూస్‌టుడే: కడుపులో బిడ్డ పడినప్పటి నుంచి వ్యక్తి మరణించేవరకు అన్ని స్థాయిల్లోను అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం రావివలస గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రం విడిపోయినప్పటి పరిస్థితుల్లో ఉద్యోగులకు జీతాలు కూడా ఇచ్చుకోలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉండేదని ప్రస్తుతం తన పరిపాలనా దక్షతతో అన్ని వర్గాల వారికి ఆనందకరమైన జీవితం సాగించేందుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. జనవరి నుంచి తెలుపు రేషన్ కార్డుదారులకు అర కిలో పంచదార ఇస్తామని, వ్యవసాయ అవసరాల కోసం కిరోసిన్ వినియోగించే వారికి కిరోసిన్ సరఫరా చేస్తామని చెప్పారు. మూడు నెలల్లో వంశధార ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఏడాది పొడవునా 24 గంటలూ నీరందిస్తామని అన్నారు. వంశధార, నాగావళి నదులను అనుసంధానం చేస్తామని ఆఫ్‌షోర్ త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి, సంతబొమ్మాళి జడ్పీటీసీ సభ్యులు కర్ణిక సుప్రియ, లమ్మత లక్ష్మీ, టెక్కలి ఎంపీపీ మట్ట సుందరమ్మ, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు హనుమంతు రామకృష్ణ, మండల తెదేపా అధ్యక్షుడు బగాది శేషగిరిరావు, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు ఎల్ఎల్ నాయుడు, ఆచార్యరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు చాపర గణపతిరావు, ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, పరిశీలకులు శివరాంప్రసాద్, సర్పంచులు బడే జగదీశ్, బెహరా కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యులు నర్తు కృష్ణారావు, మామిడి రాము, తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో బుధవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు సజావుగా సాగాయి. జగన్నాథపురంలో సర్పంచి పుక్కల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీడీవో ఎం.ప్రభావతి అన్నారు. ఆర్.హెచ్.పురంలో సంక్రాంతి కానుకలు, పింఛన్లు, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించారు. మేఘవరం, మరువాడల్లో జరిగిన గ్రామసభలో ఉపాధిహామీ, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు వంటి వాటి బిల్లులను సకాలంలో చెల్లించాలని మండల ఉపాధిహామీ ఈసీ గట్టి రామును గ్రామస్థులు నిలదీశారు. తక్షణమే స్పందించిన మండల తహసీల్దార్ బిల్లులు చెల్లించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.కృష్ణవేణి, మండల ఉపాధ్యక్షుడు ఎస్.భీమారావు, సర్పంచులు, పి.చంద్రకళ, నీలవేణి, మండల రెవెన్యూ, వెలుగు, తదితర అధికారులు పాల్గొన్నారు.

మేఘవరం,(సంతబొమ్మాళి), న్యూస్‌టుడే: మండలంలోని మేఘవరంలో బుధవారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న మండల తహసీల్దార్ బి.రామారావు, ఎంపీపీలకు కాంట్రిబ్యూటరీ పింఛను పథకం(సీపీఎస్) రద్దు కోరుతూ వినతిపత్రం అపస్ మండల శాఖ ఉపాధ్యాయులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అపస్ సంఘ ప్రతినిధులు బి.రాజు, అనురాధ, రవి, దుర్గరావు, నారయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జన్మభూమి-మాఊరు

రెండో రోజైన బుధవారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం బుధవారం ప్రశాంతంగా జరిగింది. దిమిలాడలో సర్పంచి ఆశి సావిత్రమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో తహసీల్దారు ఎస్వీ నాగేశ్వరరావు ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు పినకాన అజయ కుమార్, వంశధార ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మళ్ల బాలకృష్ణ, నాయకులు కొన్ని ప్రసాదరావు, పోలాకి చంద్రశేఖరరావు, తమిరె చిన్నికృష్ణ, శ్రీనివాసరావు, వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు. * లఖిదాసుపురంలో సర్పంచి మాదిన లోకనాధం అధ్యక్షతన జరిగిన గ్రామసభలో తెదేపా నాయకులు అజయకుమార్, మళ్ల బాలకృష్ణ, కొన్ని ప్రసాదరావు, పోలాకి చంద్రశేఖరరావులు పలువురికి చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ● బడగాంలో సర్పంచి సవర కలవయ్య అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎంపీడీవో పి.రాంబాబు సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సైలాడ ఎంపీటీసీ సభ్యుడు సబ్బి జానకిరామయ్య, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ● దేవుపురంలో సర్పంచి శిష్టు గున్నయ్య అధ్యక్షతన జరిగిన గ్రామసభలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పలువురు తెదేపా నాయకులు అందించారు. గ్రామసభకు ఎంపీపీ యర్ర విశ్వశాంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొన్ని ప్రసాదరావు, తమిరె ఫల్గుణరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే తెదేపా సర్కారు ధ్యేయం

కురుడు (కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే తెదేపా ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెలమల విజయలక్ష్మి అన్నారు. కురుడులో బుధవారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు నాళ్ల చిన్ని, భాస్కరరావు, నరిసింగరావు, ఉప సర్పంచి నాగభూషణరావు, తహసీల్దార్ వాన శివబ్రహ్మానంద్, ఏవో శ్రీనివాసరావు, ఏఈ కనకేశ్వరరావు, డా. పాగోటి సునీత, డా.బాలచందర్, ఎంపీటీసీ సభ్యులు వెలమల కామేశ్వరరావు, వీఆర్వో సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అలానే ఎంపీపీ స్వగ్రామం తిలారులో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ప్రతి కుటుంబానికి కనీసం ఓ సంక్షేమ పథకం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ఎంపీపీ తర్ర రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కె.శ్రీదేవి, ఎంపీడీవో రేణుక, ఏపీఎం హరిప్రసాద్, ఏఈలు ఎం.చంద్రశేఖర్, తిరుపతిరావు, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న మంత్రి

మేఘవరం,(సంతబొమ్మాళి),న్యూస్‌టుడే: మండలంలోని మేఘవరం సర్పంచి పి.చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్నభూమి-మా ఊరు కార్యక్రమం రసాభాసగా సాగింది. మేఘవరం పంచాయతీలో 310 వ్యక్తిగత మరుగుదొడ్లకు కేవలం 27 మంది లబ్ధిదారులకు బిల్లులు చెల్లించారని, వంద మంది రేషన్‌కార్డులకు దరఖాస్తు చేస్తే అయిదు రేషన్‌కార్డులు మంజూరు చేశారని మత్స్యకార నాయకులు గుంటు రామారావు, వి.సోమేశ్వరరావు, శంకర్‌రెడ్డి, తదితరులు అధికారులను నిలదీశారు. తక్షణమే స్పందించిన తహసీల్దార్ అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కె.విష్ణుమూర్తి, ఆర్.ఐ.లు చంద్రమౌళి, వెలుగు ఏపీఎం గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చండి

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: ఇచ్చిన హామీ ప్రకారం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర మత్స్యకార సంఘ అధ్యక్షుడు సూరడ. జోగారావు బుధవారం మేఘవరం గ్రామంలో జరిగిన జన్నభూమి-మా ఊరు కార్యక్రమంలో తహసీల్దార్ బి.రామరావుకు వినతపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుమార్ స్వామి, ఎ.రాజులు పాల్గొన్నారు.



కురుడు జన్మభూమి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వెలమల విజయలక్ష్మి



అధికారులకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు



లఖిదాసుపురంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



మేఘవరంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

ఆర్ఎం తీరుపై ఎన్ఎంయూ నిరసన దీక్ష

టెక్కలి, న్యూస్‌టుడే: ఆర్టీసీ రీజనల్ మేనేజర్ తీరును నిరసిస్తూ నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు బుధవారం రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఆర్టీసీ డిపో ఎదుట రెండు రోజుల పాటు శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొమ్మిది డిపోల పరిధిలో ధర్నాలు, గేట్ సమావేశాలు నిర్వహించి సమస్యలు నివేదించినప్పటికీ ఆయన స్పందించలేదని ఆరోపించారు. కార్మికుల సమస్యలపై ఆయన స్పందించకుంటే ఈ నెల 9న కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ ప్రతినిధులు దశరధుడు, ధనుంజయరావు, గురునాధరావు, రమణ, లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.



నిరసన దీక్షలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులు

నేడు మంత్రి పర్యటన

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం నందిగాం మండలంలోని నర్సిపురంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి క్యాంపు కార్యాలయం తెలియజేసింది. తదుపరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ఇచ్ఛాపురంలో పాల్గొంటారని తెలిపారు.

నందిగాం, న్యూస్‌టుడే: నందిగాం మండలంలోని నర్సిపురంలో గురువారం రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యటించనున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు పినకాన అజయకుమార్, వంశధార ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మళ్ల బాలకృష్ణ తెలిపారు. నర్సిపురంలో జరిగే జన్మభూమి-మా ఊరు గ్రామసభలో పాల్గొంటారని అధికారులు, నాయకులు పాల్గొనాలని వారు కోరారు.

విద్యార్థినులు సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలి

నందిగాం, న్యూస్‌టుడే: విద్యార్థినులు సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు కె.బాలకృష్ణ అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు ఏడు రోజుల పాటు నిర్వహించే సేవా కార్యక్రమ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సేవా కార్యక్రమాలను క్రమశిక్షణతో చేపట్టాలని ఆయన సూచించారు. సర్పంచి నడుపూరు శ్యామల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.లక్ష్మమ్మ, నందిగాం-2 ఎంపీటీసీ సభ్యుడు నడుపూరు శ్రీరామమూర్తి, ఎన్ఎస్ఎస్ పీవో జి.విజయలక్ష్మి, పలువురు విద్యార్థినులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు బాలకృష్ణ

టెక్కలి

మీటరు రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి


నిరసన తెలుపుతున్న కార్మికులు

టెక్కలి, న్యూస్‌టుడే: మీటర్ రీడర్స్‌ను విద్యుత్తు ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. బుధవారం విద్యుత్తు శాఖ డివిజనల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులందరిని ఉద్యోగులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనమివ్వాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణిస్తే రూ.20 లక్షలు పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జీరు ప్రేమ్‌భూషన్ రెడ్డి, ప్రసాద్, సీతారావ, కుమారస్వామి, బగీరధి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివి


సీతాపురం ఉన్నత పాఠశాలలో నివాళలర్పిస్తున్న ఉపాధ్యాయులు

టెక్కలి, న్యూస్‌టుడే: మహిళాభ్యున్నతికి సావిత్రిబాయి పూలే పాటుపడ్డారని, ఆమె సేవలు మరువలేనివని సీతాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్తారు వేణీకుమారి అన్నారు. బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సావిత్రిబాయ పూలే జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. పాత నౌపడలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దళిత ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా రామారావు పాల్గొని ఆమె జీవిత ఆశయాలను వివరించారు. టెక్కలి మదర్‌థెరీసా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని డైరెక్టర్ దువ్వాడ చంద్రమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. పెద్దసాన ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కోట చారుమతి, ఉపాధ్యాయుడు స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సత్కారం

నీలంపేట (కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని నీలంపేట ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్వీ ప్రతాప్ పాల్గొన్నారు. పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయులు హాజీరాబాను బేగం, హేమలతాసాహు, లక్ష్మి, సుభాషిణిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: మండలంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను పాత నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళల అభ్యుదయం కోసం సకల హక్కుల పోరాటం చేసి చివరకు తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టిన వీర వనిత పోరాట స్ఫూర్తిని ప్రతి మహిళ అలవరిచుకోవలాని ప్రధానోపాధ్యాయులు వై.వర్ధిని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయుకులు కుప్పిలి.కామేశ్వరరావు, మండల ప్రాథమిక ప్రదానోపాధ్యాయులు ఎ.రామరావు, విజయలక్ష్మి, పద్మ, నాగమణి, సౌధ, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జిపల్లి (నందిగాం), న్యూస్‌టుడే: బెజ్జిపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బాలక శంకరరావు ఆమె జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. బడుగు, బలహీన వర్గాలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు భక్తవిజయం, సర్పంచి తమిరె బాలనాగమ్మ, పలువురు విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


మదర్ థెరిసా పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


పాతనౌపడలో పాఠశాలలో...


నీలంపేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సత్కరించిన దృశ్యం


సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


మాట్లాడుతున్న ప్రదానోపాధ్యాయులు వర్ధిని


పెద్దసానలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

విద్యాలయాల అభివృద్ధికి తోడ్పడాలి

నరసన్నపేట, న్యూస్‌టుడే: విద్యాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని మండల విద్యాశాఖాధికారి యు.శాంతరావు పిలుపునిచ్చారు. స్థానిక తమ్మయ్యపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులకు పట్ట తాగూరు, కింజరాపు రుద్రశేఖర్లు అందజేసిన ప్లేట్లను ఆయన చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు జానకి, పుణ్యవతి పాల్గొన్నారు.

నియోజకవర్గానికి 3,840 గృహాలు మంజూరు

పోలాకి, న్యూస్‌టుడే: నరసన్నపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు 3,840 ఎన్టీఆర్ గృహాలు మంజూరైనట్లు గృహ నిర్మాణశాఖ డీఈ కె.అప్పారావు తెలిపారు. బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016-17 సంవత్సరానికి సంబంధించి 1,359, 2017-18కి 1,100, 2018-19 సంవత్సరానికి గానూ మరో 1,100 మంజూరు అయ్యాయన్నారు. పీఎంఆర్‌వై పథకంలో 2016-17కు 281 వచ్చాయన్నారు. 2014 జూన్ తరువాత నిర్మించుకున్నట్లు పోలాకి, నరసన్నపేట, జలుమూరు, సారవకోట మండలాల నుంచి 1400 దరఖాస్తులు అందాయన్నారు. వీటిని మండల అధికార్ల బృందంతో పరిశీలన చేయాల్సి ఉందన్నారు. అప్పట్లో చాలా మందికి శాఖా పరంగా నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినా తదుపరి ఎన్నిక ప్రకటన వెలువడ్డంతో ఆటంకం ఏర్పడిందన్నారు. అధికారికి అనుమతి పత్రాలు ఉన్నవారికి న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటి వరకు ఎన్‌టీఆర్ గృహాలలో వేయ వరకు పూర్తి అయ్యాయని వీటికి ఉపాధి పథకం నిధులు అందాల్సి ఉందన్నారు.

ఉపాధి మార్గాల వైపు దృష్టి సారించాలి

నరసన్నపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉపాధి మార్గాల వైపు దృష్టి సారించాలని ఎంఎల్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మోహన్‌దాసునాయుడు సూచించారు. క్రిస్టల్ మేనేజ్‌మెంట్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఎంఎల్ఆర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధి మార్గాలను ఎంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాలభూపాలనాయుడు, జగదీశ్వరరావు, పి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ తవ్వకాలు

సర్వత్రా ఇబ్బందులు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి రహదారి విస్తరణలో తిరిగి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. రహదారి పనులు అంతా సరిచేశారనుకున్న నేపథ్యంలో మళ్లీ కాలువల ముందు తవ్వకాలు జరుగుతున్నాయి. రహదారి విస్తరణ, కాలువల తవ్వకాల నిర్మాణాలు జరిగినప్పుడు అంతా సుమారు నెల రోజులు ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు మళ్లీ కొత్తపేటలో కాలువల ముందు తవ్వకం జరుగుతోంది. రానున్న పెద్ద పండుగ ముందు మరెన్ని రోజులు ఇబ్బందులు ఎదుర్కోవాలోనని అంతా ఆందోళన చెందుతున్నారు. అసలే కాస్తో, కూస్తో ఉన్న వ్యాపారాలు అందుకు విరుద్ధంగా భారీ అద్దెలు చెల్లిస్తున్న వ్యాపారులు తవ్వకాలు వ్యాపారాలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని అభిప్రాయపడుతున్నారు. కోటబొమ్మాళి నుంచి ఓఎఫ్‌సి కేబుల్‌కు పనులకు తవ్వకాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఏది ఏమైనా ఒకే రోడ్డుపై జరుగుతున్న పనులపై అనేక పర్యాయాలు తవ్వేస్తుండటం విమర్శలకు తావిస్తోంది. ఇదిలా ఉండగా తవ్వకాలు జరిగిన దృష్ట్యా ప్రతి నిత్యం ట్రాఫిక్ పెద్ద ఎత్తున నిలిచిపోతోంది.


ట్రాఫిక్ ఇలా..

జన్మభూమిలో ఆటల సందడి

నరసన్నపేట, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం బొరిగివలస, చినబొరిగివలస, రావులవలస తదితర గ్రామాల్లో పలు క్రీడా పోటీలను నిర్వహించారు. బొరిగివలసలో వీఆర్వో జె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. రావులవలస గ్రామంలో కుర్చీల ఆటలు సందడిగా సాగాయి. ప్రధానోపాధ్యాయుడు దుంగ రామారావు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.

మోసమే నీనైజం

తిలక్‌పై నిప్పులు చెరిగిన తెదేపా నేతలు

టెక్కలి, న్యూస్‌టుడే: మోసం చేయడమే తిలక్ నైజమని, దగాకోరుతనమే వారి ఉనికి అని, అవినీతే వారి పార్టీ పుట్టుకని వైకాపా నేత పేరాడ తిలక్‌పై తెదేపా నేతలు నిప్పులు చెరిగారు. బుధవారం టెక్కలి తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోటీ గురించి మాట్లాడుతున్న తిలక్ రానున్న ఎన్నికల్లో ఆయనకు టిక్కెటు వస్తుందోలేదో ముందు చూసుకోలన్నారు. అభివృద్ధి గురించి తెలుసుకోవాలంటే నియోజకవర్గంలో పర్యటించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మట్ట సుందరమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు కర్ణిక సుప్రియ, మండల తెదేపా అధ్యక్షులు బగాది శేషగిరిరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు హనుమంతు రామకృష్ణ, చాపర గణపతిరావు, మట్ట పురుషోత్తం, బెహరా కాళి, కర్ణిక రవిగాంధీ, పోలాకి షణ్ముఖరావు, దల్లి రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నేతలు